# భూ సేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి) :**



గౌరవెల్లి ప్రాజెక్టు కి సంబందించిన భూ సేకరణ మీద సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గౌరవెల్లి ప్రాజెక్టు కి సంబంధించి మేజర్ 2L కెనాల్ భూ సేకరణ లో భాగం గా భీమ్ దేవరపల్లి మండలం వంగర గ్రామం లో ఉన్న (TGIIC)

తెలంగాణ ప్రభుత్వ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ కి చెందిన భూమిని ప్రాజెక్ట్ కోసం సేకరణ ప్రక్రియ ని త్వరగా జరగాలని కలెక్టర్ తెలిపారు , లాగే ప్రాజెక్టు కి సంబందించిన మిగతా పెండింగ్ పనులని కూడా త్వరితీగతిన పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశం లో ఆర్డివో, భూ సేకరణ అధికారి వెంకటేష్, భీమ్ దేవరపల్లి మండల తహసీల్దార్ రాజేష్, భూ సేకరణ సెక్షన్ సూపరింటెండెంట్ జగత్ సింగ్, TGIIC జోనల్ మేనేజర్ స్వామి, ఇరిగేషన్ ఈ ఈ రాములు, డి ఈ చైతన్య, నంద తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం



**చిట్యాల: సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల అంబేద్కర్ యువజన, రజక సంఘ నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ నాటి భూస్వామ్య దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి పేదలు, కూలీలు మహిళల హక్కుల కోసం పోరాడిన స్ఫూర్తిదాయకమైన నాయకురాలని అన్నారు. అణచివేతకు భయపడకుండా తన హక్కుల కోసం పోరాడిన ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, భూమి, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం సాగిన ప్రజా పోరాటానికి ప్రతీక అని అన్నారు. నేటి సమాజంలో కూడా పేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకంగా యువత విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రాథమిక హక్కుల కోసం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామాజిక వివక్ష, దోపిడీ, అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం అని ప్రజా హక్కుల కోసం ఐక్యంగా పోరాడతాం అని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి పుల్ల మల్లయ్య, వి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్, రజక సంఘం మండల అధ్యక్షుడు ఉప్పుల కిరణ్, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# 48 డివిజన్ వినాయక చవితి వేడుకల్లో రికార్డు ధర పలికిన గణపతి లడ్డూ

**వరుసగా 5వ సారి దక్కించుకున్న జాటోత్ గణపతి-మానస దంపతులు!**

**కాలనీ కమిటీ అధ్యక్షులు శామ్యూల్ కార్యదర్శి రాంపల్లి రాంప్రసాద్**

**కాజీపేట్ సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):-**



స్థానిక భీమ్ నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవ రాత్రి వేడుకలు అత్యంత వైభవంగా ముగిసాయి. ఈ సందర్భంగా కాలనీ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక స్వామి లడ్డూ వేలం పాట భక్తుల కోలాహలం మరియు ఉత్సాహం మధ్య కోలాహలంగా సాగింది. ఈ పోటాపోటీగా సాగిన వేలం పాటలో జాటోత్ గణపతి మానస దంపతులు రూ. 28,016/ లకు లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. విశేష మేమిటంటే, గత ఐదు సంవత్సరాలుగా ప్రతి ఏటా వేలం పాటలో పాల్గొంటూ, వరుసగా 5వ సారి కూడా లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న జాటోత్ గణపతిమానస దంపతులు తమ ప్రత్యేక భక్తిప్రపత్తులను చాటుకున్నారు.అనంతరం జరిగిన లడ్డూను దక్కించుకున్న గణపతిమానస దంపతులను కాలనీ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు ఘనంగా కృతజ్ఞతలు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామివారి ఆశీస్సులు ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షులు పి. శామ్యూల్, కార్యదర్శి రాంపల్లి రామచందర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, లాలాజి రెడ్డి, ట్రెజరర్ రమేష్, అలాగే కమిటీ ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, మరియు కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భాషా నాయక్ కుటుంబానికి ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ



**వర్ధన్నపేట, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ భుక్యా శ్రీలత తండ్రి భుక్యా భాషా నాయక్ ఇటీవల మృతి చెందడంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.వర్ధన్నపేట తండుంతండాలోని భాషా నాయక్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే నాగరాజు.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి భాషా నాయక్ అందించిన సేవలను ఎమ్మెల్యే నాగరాజు స్మరించుకున్నారు. ఆయన మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.భాషా నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ప్యాక్స్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి, టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, మండల అధ్యక్షుడు వెంకన్న గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణతో పాటు కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సదస్సుకు భారీగా తరలిరావాలి

**అమరవీరుల స్తూపం వద్ద పోస్టర్ల ఆవిష్కరణ**

**రాయపర్తి, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు, హక్కుల సాధన కోసం ఉద్యమకారులంతా ఐక్యంగా ముందుకు సాగాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాయపర్తి మండల అధ్యక్షుడు ఎనగందుల శ్యాంసుందర్ పిలుపునిచ్చారు.శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఆయన ఆధ్వర్యంలో 'చలో యాదగిరిగుట్ట' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 11 గంటలకు యాదగిరిగుట్టలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సుకు తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమకారుల ఐక్యతను చాటుతూ, తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుదగాని వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు హపావత్ పంతులు, మండల ప్రధాన కార్యదర్శి రావు రాజిరెడ్డి, నాయకులు మునావత్ బీకూ నాయక్,

మునావత్ లక్ష్మణ్ నాయక్, మునావత్ సేవిలాల్ నాయక్, పాశం శ్రీనివాస్ రెడ్డి, బోడపట్ల నారాయణ, గిద్దె వెంకన్న పాల్గొన్నారు.

# సమయపాలన పాటించకుంటే చర్యలు

**డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజా రెడ్డి**

**ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో ఓపీ సేవలు విస్తృతం చేయాలి...**

**వర్ధన్నపేట సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



విధుల్లో సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లను ఆదేశించారు.శనివారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో రాయపర్తి (వర్ధన్నపేట) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో పనిచేస్తున్న సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో ఓపీ సేవలను మరింత విస్తృతం చేసి, ఓపీ శాతాన్ని పెంచాలని సూచించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన అన్ని సూచికల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ఓపీ సేవలు, గర్భిణీ సేవలు, ఇమ్యూనైజేషన్, 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అర్హులైన బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విధుల్లో సమయపాలన పాటించని సిబ్బంది, నిర్దేశించిన పనితీరు లక్ష్యాలను సాధించని వారి పనితీరును మెరుగుపరచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు.సంబంధిత వైద్యాధికారులు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు తమ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.సమీక్ష సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఆర్. రాజమౌళి, రాయపర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అరుణ్ చంద్ర, ఎంఎల్‌హెచ్‌పీలు, సీహెచ్ఓలు, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలి

**టి .ఆర్ .పి. జిల్లా అధ్యక్షుడు రవి పటేల్.**

**భూపాలపల్లి సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలుజయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ ఒక వ్యక్తి కాదు.. ఒక పోరాట స్ఫూర్తి. అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక. మహిళా శక్తికి నిదర్శనం. భూమి, హక్కులు, ఆత్మ గౌరవం కోసం ఆమె నాటి ఆధిపత్య భూస్వామ్య వ్యవస్థను ధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు. ఆమె పోరాటం తెలంగాణ చరిత్రలో సామాజిక న్యాయం కోసం జరిగిన ముఖ్యమైన పోరాటాల్లో ఒకటని పేర్కొన్నారు. సమాజంలో కులం, వర్గం పేరుతో ఆధిపత్యం చెలాయించే వ్యవస్థలకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులు కావాలని రవి పటేల్ పిలుపునిచ్చారు. తరతరాలుగా అవకాశాలకు దూరంగా ఉంచబడిన బహుజనులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సముచిత వాటా దక్కాల్సిన అవసరం ఉందన్నారు. "చాకలి ఐలమ్మను గౌరవించడం అంటే ఆమె విగ్రహానికి పూలమాల వేయడం మాత్రమే కాదు. ఆమె పోరాడిన ఆత్మగౌరవం, భూమి హక్కు, సామాజిక సమానత్వం కోసం నేటి తరంలో చైతన్యం తీసుకురావడమే నిజమైన నివాళి" అని రవి పటేల్ అన్నారు. తెలంగాణలో ఏ వర్గానికీ వ్యతిరేకంగా వ్యక్తిగత ద్వేషం తమ పార్టీకి లేదని, అయితే ఆధిపత్య రాజకీయాలు, కుల అసమానతలు, పేదల హక్కులను హరించే విధానాలను మాత్రం ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. రాజకీయ అధికారం కొద్దిమంది వర్గాల చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా, జనాభాలో మెజారిటీగా ఉన్న బహుజన వర్గాలకు కూడా నిర్ణయాధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో "ఆత్మగౌరవం - సమానత్వం - సామాజిక న్యాయం - రాజ్యాధికారం" అనే లక్ష్యాలతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు సాగుతుందని రవి పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, నాయకులు, యువజన నాయకులు, ఇనుగాల ప్రణయ్ రాజ్ జినుకల శ్రీను అనంతుల సంపత్ రోడ్డ శ్రీను అశోక్ వెంకటస్వామి రమేష్ కిరణ్ రజక ఆనంద్ శ్రీనివాస్ రజక సుర తిరుపతి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అందజేసిన ఎస్ఐ పోచంపల్లి సతీష్

**చిట్యాల:సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



చిట్యాల మండలం అందుగుతండాకు చెందిన ఆలీమ్ అనే వ్యక్తి ఇటీవల తన వివో మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీనిపై బాధితుడు చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేశారు. ఈ క్రమంలో చిట్యాల పోలీస్ స్టేషన్ సీఈఐఆర్ పోర్టల్ కానిస్టేబుల్ లాల్ సింగ్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దర్యాప్తు చేసి, పోగొట్టుకున్న వివో ఫోన్ ఆచూకీని కనిపెట్టి రికవరీ చేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ను శనివారం చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడైన ఆలీమ్‌కు స్వయంగా అందజేశారు. పోయిన తన విలువైన ఫోన్‌ను తక్కువ సమయంలోనే గుర్తించి అప్పగించినందుకు బాధితుడు ఆలీమ్ ఎస్సై పోచంపల్లి సతీష్ కు సీఈఐఆర్ కానిస్టేబుల్ లాల్ సింగ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పోచంపల్లి సతీష్ మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకుంటే కంగారు పడకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని లేదా కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ ఈక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు

# చలో యాదగిరిగుట్ట పోస్టర్ ఆవిష్కరణ

**మహాదేవపూర్,సెప్టెంబర్ 26(వుదయం ప్రతినిధి):**



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం ఆత్మ గౌరవమే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27 న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న వార్షికోత్సవ సభకు సంబంధించిన చలో యాదగిరిగుట్ట పోస్టరును శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారుల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమము, ఆత్మగౌరవము కోసం ఫోరం నిరంతరము పోరాడుతుందన్నారు రాష్ట్ర ఫోరం అధ్యక్షుడు, డాక్టర్. చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే వార్షికోత్సవ సభలో గత తొమ్మిదేళ్లా ఉద్యమ ప్రస్తావాన్ని సమీక్షించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. మహాదేవపూర్ మండలంలోని అన్ని గ్రామాల ఉద్యమకారులు అందరూ హాజరై చలో యాదగిరిగుట్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధికారప్రతినిధి డాక్టర్ అయ్యుభోద్దీన్, సీనియర్ ఉద్యమకారులు కడార్ల రాజబాబు,కారెంగుల బాపూరావు, కలికోట ధనుంజయ్,కోలా అశోక్ కుమార్ ,మహాముదఖాన్, కన్నె బోయిన ఐలయ్య,షేంషీర్ ఖాన్ తదితర ఉద్యమకారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఏబీ తండాలో మైనేని రాము లక్ష్మి పౌల్ట్రీ ఫామ్‌లో భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత

**– రూ.56 వేల విలువైన 16 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం**

**టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ. మధుసూధన్**

**పర్వతగిరి, సెప్టెంబర్ 26 ( వుదయం ప్రతినిధి ):**



పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేసి డంపింగ్ చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, పర్వతగిరి పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏబీ తండాలో ఉన్న మైనేని రాము లక్ష్మి పౌల్ట్రీ ఫామ్‌లో శనివారం తనిఖీలు చేపట్టగా భారీగా పీడీఎస్ బియ్యం పట్టుబడింది.

టాస్క్‌ఫోర్స్ అధికారుల వివరాల ప్రకారం.. పౌల్ట్రీ ఫామ్‌లో తనిఖీలు నిర్వహించగా మొత్తం 16 క్వింటాళ్ల (1,600 కిలోల) పీడీఎస్ బియ్యం గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.56,000గా అధికారులు అంచనా వేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యం వివరాలు50 కిలోల చొప్పున 14 బ్యాగులు - 700 కిలోలు (7 క్వింటాళ్లు) - విలువ రూ.24,500

50 కిలోల చొప్పున 4 సంచుల విరిగిన బియ్యం - 200 కిలోలు (2 క్వింటాళ్లు) - విలువ రూ.7,000

క్వింటాల్ చొప్పున 7 సంచులు - 700 కిలోలు (7 క్వింటాళ్లు) - విలువ రూ.24,500 మొత్తం: 1,600 కిలోలు (16 క్వింటాళ్లు) - విలువ రూ.56,000. ఈ సందర్భంగా పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం లేదా డంపింగ్ చేయడంపై పోలీసులు దృష్టి సారించారు. ఈ వ్యవహారానికి సంబంధించి మైనేని రాము, వయస్సు 43 సంవత్సరాలు, తండ్రి సుబ్బారావు, వృత్తి వ్యాపారం, ఏబీ తండా, పర్వతగిరిగా పోలీసులు గుర్తించారు. దాడి అనంతరం స్వాధీనం చేసుకున్న మొత్తం బియ్యాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పర్వతగిరి పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. పీడీఎస్ బియ్యం

అక్రమ రవాణా, నిల్వ, డంపింగ్‌పై నిరంతరం నిఘా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ. మధుసూధన్, ఇన్‌స్పెక్టర్ జి. సుబ్బారెడ్డి, ఎస్ఐ బి. ఉప్పలయ్యతో పాటు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, పర్వతగిరి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

## చైర్మన్ పాలకుర్తి సారంగపాణి

**వర్ధన్నపేట సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 5వ వార్డు నిలగిరి స్వామీ తండాలో ఇంటింటికీ ఆరు మొక్కల చొప్పున మొక్కలను మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పంపిణీ చేసిన మొక్కలను కేవలం నాటడంతో సరిపెట్టకుండా, వాటిని సంరక్షించి క్రమం తప్పకుండా నీరు అందించి వృక్షాలుగా ఎదిగేలా చూడాలని ప్రజలను కోరారు."ప్రతి ఇంటికి మొక్క.. పచ్చని వర్ధన్నపేట" అనే లక్ష్యంతో చేపడుతున్న వన మహోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పచ్చదనం పెంపుతోనే ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి-రాజేందర్, మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాస వేడుకలు

**మహాదేవపూర్: సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



మహాదేవపూర్ మండలం నాగపెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ ఆలం శారద ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార పదార్థాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను నిర్వహించి, వివిధ రకాల ఆహర పదార్థాల్లో లభించే పోషక విలువలను వివరించారు.చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు ఆలం మాధవి, గర్భిణీలు, చిన్నారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిలో ఆకుమచ్చ తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలి ఏవో వినయ్ కుమార్

**నర్సింహులపేట సెప్టెంబర్ 26 (ఉదయం ప్రతినిధి)**



పత్తిలో ఆకు మచ్చ తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలి ఏవో వినయ్ కుమార్. శనివారం మండలంలోని అక్కిరాల మరియు జయపురం రెవిన్యూ గ్రామాల్లోని పత్తి పంటలను పరిశీలించడం జరిగింది. వర్షాలు, గాలిలో అధిక తేమ కారణంగా పత్తిలో ఆల్టర్నేరియా, సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగుళ్లు ఆశించే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్ తెలిపారు. ఆకులపై గోధుమ, ఎరుపు లేదా నల్లటి గుండ్రని మచ్చలు ఏర్పడి, తీవ్రత పెరిగితే ఆకులు పసుపు రంగులోకి మారి రాలిపోతాయని పేర్కొన్నారు. తెగులు ప్రారంభ దశలో కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే కార్బండిజిమ్ 1 గ్రాములు లీటరు లేదా కార్బండిజిమ్ మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు చొప్పున పిచికారీ చేయాలని సూచించారు.

అవసరమైతే 7 నుండి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కె. కళ్యాణి, రైతులు గండి మల్లయ్య, గూగులోతు భాస్కర్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మహాదేవపూర్: సెప్టెంబర్ 26(వుదయం ప్రతినిధి)**



మహాదేవపూర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద శనివారం మహాదేవపూర్ మండల రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజాబాపు,కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు కట్కం అశోక్, నాయకులు బుర్ర శివరాజు, చల్లూరి సదానందం, కోట సమ్మయ్య, మంచినీళ్ల దుర్గయ్య, కన్నెబోయిన ఐలయ్య, రజక సంఘ నాయకులు చేన్నురి రాజు, చెన్నూరు లక్ష్మయ్య, సమ్మయ్య, పూసల రాజేశం, నస్పూర్ మహేష్ వేములవాడ సారయ్య, చెన్నూరి దేవేందర్, గుండ్లపల్లి రాంబాబు, విలాసాగరం రాము, శ్రీరాముల దేవేందర్, శ్రీరాముల దుర్గయ్య, పెనుగొండ రాజు, దొడ్డిపట్ల శ్రీను, గుండ్లపెల్లి రమేష్, పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు నైనపాక విద్యార్థి ఎంపిక

**చిట్యాల: సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



మహారాష్ట్రలో ఈ నెల 27 నుండి 30 వరకు జరుగుతున్న సబ్ జూనియర్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైనపాక గ్రామానికి చెందిన దొంతుల సనత్ ఎంపికయ్యాడు.స్థానిక స్పోర్ట్స్ ఫిజికల్ డైరెక్టర్ బండి ప్రసాద్ దగ్గర రెండు ఏండ్ల నుండి సాఫ్ట్ బాల్ లో శిక్షణ పొందుతున్న సనత్ ఇప్పటికే 4 సార్లు వివిధ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాడు. ఈ నెలలో మంచిర్యాల జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు నాకౌట్ దశకు చేరడంలో కీలక భూమిక పోషించి, అద్భుతంగా బ్యాటింగ్ లో రాణించిన దొంతుల సనత్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనబోయే తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎం. సుధాకర్ మాట్లాడుతూ మారుమూల గ్రామం నుండి రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ చూపి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనందుకు పాఠశాలకు మరియు నైనపాక గ్రామానికి ఎంతో గర్వకారణమని తెలుపుతూ, రాష్ట్ర జట్టుకు ఎంపికైన సనత్ తోపాటు ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ ను అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీత, పల్లవి, ప్రవీణ్ కుమార్, రఘు, నాగరాజు, శ్రీనివాస్, కోటేశ్వరరావు, రఘునాథ్, ఓదెలు, సీఆర్పీ తిరుపతి మరియు గ్రామస్తులు తదితరులు జాతీయ స్థాయి క్రీడాకారున్ని అభినందించారు.

# సతీష్ రెడ్డికి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శ

**ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష!**

**పర్వతగిరి , సెప్టెంబర్ 26 ( వుదయం ప్రతినిధి ):**



బీఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ వై. సతీష్ రెడ్డి ఇటీవల సర్జరీ చేయించుకుని హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయనను శనివారం పరామర్శించారని ప్రకటనలో తెలిపారు. ఆస్పత్రికి వెళ్లిన ఎర్రబెల్లి దయాకర్ రావు వైద్యులను కలిసి సతీష్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సతీష్ రెడ్డిని కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. సతీష్ రెడ్డికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ఎర్రబెల్లి దయాకర్ రావు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.

# లాన్ టెన్నిస్‌లో రాణించాలి

**వరంగల్ పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నం వెంకటేశ్వర్లు**

**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి) :**



విద్యార్థులు లాన్ టెన్నిస్‌లో ప్రతిభను పెంపొందించుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని వరంగల్ పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు, లాన్ టెన్నిస్ పోటీల కన్వీనర్ మన్నం వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పాఠశాలల అండర్14, అండర్17 బాలబాలికల లాన్ టెన్నిస్ సెలెక్షన్స్ హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంతో పాటు నిరంతరం సాధన చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు పీఈటీలు కృషి చేయాలని అన్నారు.సెలెక్షన్స్‌లో పాఠశాలల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వరంగల్ పాఠశాలల క్రీడల కార్యదర్శి పుల్ల అనిల్ కుమార్, పీడీలు జన్ను బాబు, వెంకటేశం, పాషా, సమ్మయ్య, సలార్, పాక శ్రీనివాస్, రఘువీర్, కరిత, హేమలత, స్వరూప, మల్లయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## నిలిచిపోయిన నంది పురస్కారాలను త్వరలోనే అందజేస్తాం: భరత్ భూషణ్

**అమరావతి, సెప్టెంబర్ 26 (వుదయం)** ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టెలివిజన్, నాటకరంగ నంది పురస్కారాల పునరుద్ధరణ దిశగా ఏపీ ఎఫ్‌డీసీ చర్యలు వేగవంతం చేసింది. ఇటీవల నంది పురస్కారాలపై వెలువడిన ప్రకటన నేపథ్యంలో ఏపీ ఎఫ్‌డీసీ ఛైర్మన్ భరత్ భూషణ్, సంస్థ సభ్యులు బుర్ర సాయి మాధవ్, మీర్, టీవీ మరియు ఓటీటీ సౌత్ అధ్యక్షుడు ప్రసాద్ రావు, టీవీ ఫెడరేషన్ అధ్యక్షుడు నాని, తెలుగు చిత్ర నిర్మాతల మండలి కార్యదర్శి తుమ్మల ప్రసన్న కుమార్, అలాగే టెలివిజన్ రంగానికి చెందిన ఇరవై నాలుగు విభాగాల ప్రతినిధులతో విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ భూషణ్ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా ఆగిపోయిన నంది పురస్కారాలను త్వరలోనే ప్రధానం చేస్తామని స్పష్టం చేశారు. తిరుపతి వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నవంబర్ చివరి వారంలో కానీ, డిసెంబర్ మొదటి వారంలో కానీ ఒకే రోజు ఈ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎన్ .టి. ఆర్. కమిటీలో అట్లూరి అశ్విన్ పాత్ర అనిర్వచనీయం : టి .డి .జనార్ధన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం)** నందమూరి తారక రామారావు (ఎన్‌టీఆర్) భావజాలాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయడంలో



ఎన్‌టీఆర్ సాహిత్య కమిటీ ఉపాధ్యక్షుడు అట్లూరి అశ్విన్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారని కమిటీ ఛైర్మన్ టీడీ జనార్ధన్ కొనియాడారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన అట్లూరి అశ్విన్ జన్మదిన వేడుకలలో కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొని ఆయన చేత కేక్ కట్ చేయించి, ఆత్మీయంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ... ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాల వేళ అమెరికాలో ఉన్న అశ్విన్‌ను ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేశామని, విదేశాల్లోని అభిమానులను సమన్వయం చేస్తూ సమావేశాలు నిర్వహించడంలో ఆయన కృషి అనన్యసామాన్యమని పేర్కొన్నారు. కమిటీ సలహాదారు, ఎన్‌టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ... తమ విదేశీ పర్యటనలు విజయవంతం కావడంలో, ఎన్‌టీఆర్ ఆలోచనలను నేటి తరానికి అందించడంలోనూ, తెలుగుదేశం పార్టీకి బాసటగా నిలవడంలోనూ అశ్విన్ పాత్ర కీలకమని ప్రశంసించారు. మరొక ఉపాధ్యక్షుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... అశ్విన్ నిబద్ధత కలిగిన అభిమాని అని, ఆయన పుట్టినరోజును కమిటీ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# పరిహారం చెల్లించారు... వారసుల హక్కుల సంగతేంటి...?

**భూమి పేరున వ్యక్తికే డబ్బులు... మిగతా వారసుల పరిస్థితి ఏంటి..?**

**ఈరోజు పరిహారం... రేపు కుటుంబాల మధ్య వివాదమా...?**

**నారాయణపేట సెప్టెంబర్ 26(వుదయం ప్రతినిధి)**



నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం చేపడుతున్న భూ సేకరణలో పరిహారం చెల్లింపుల విధానంపై ఇప్పుడు కీలక ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. భూమి రికార్డుల్లో ఎవరి పేరు ఉందో.. వారి ఖాతాలో పరిహారం జమ చేసి అధికారులు తమ బాధ్యత ముగించుకుంటే.. అదే భూమిపై హక్కులు కలిగిన ఇతర వారసుల పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.వారసత్వ భూమిని విరసత్ చేయాలంటే కుటుంబ సభ్యుల వివరాలు, వారసత్వ హక్కులను అధికారులు పరిశీలిస్తున్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ వంటి పత్రాలను అడుగుతున్నారు. మరి భూ సేకరణ పరిహారం చెల్లించే సమయంలో కూడా ఇదే స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారా అనేది అనుమానం కలుగ తప్పదు.. అంతకాకుండా భూమిపై హక్కు ఉన్న వారసులందరికీ సమాచారం అందిస్తున్నారా? వారి అభ్యంతరాలు, హక్కులు, వాటాలపై స్పష్టత తీసుకున్న తర్వాతే పరిహారం చెల్లిస్తున్నారా? అనేది ఇప్పుడు అసలు ప్రశ్న.

**ఒక్కరి ఖాతాలో మొత్తం డబ్బు.. మిగతా వారసుల హక్కు ఏమవుతుంది?**

ఒక కుటుంబానికి చెందిన భూమి.. ప్రస్తుతం రికార్డుల్లో ఒకరి పేరుపై ఉండొచ్చు. కానీ ఆ వ్యక్తికి ఇతర వారసులు ఉండే అవకాశం ఉంది. అలాంటి సందర్భంలో మొత్తం పరిహారం ఒకరి బ్యాంకు ఖాతాలో జమ అయితే.. మిగతా వారసులకు వారి వాటా చేరుతుందనే హామీ ఏమిటి? భూమి యజమాని తన ఖాతాలోకి వచ్చిన పరిహారాన్ని కుటుంబంలోని మిగతా హక్కుదారులకు ఇస్తారా? ఇవ్వకపోతే వారు తమ హక్కు కోసం ఎవరిని ఆశ్రయించాలి? భూ సేకరణ ప్రక్రియలోనే ఈ అంశాన్ని అధికారులు పరిష్కరించాల్సిన అవసరం లేదా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**వారసులకు సమాచారం ఇచ్చారా?**

ఇక్కడ మరో కీలక అంశం.. భూ సేకరణలో ఉన్న భూమికి సంబంధించిన వారసులందరికీ అధికారులు సమాచారం ఇచ్చారా లేదా అన్నది. కుటుంబంలో ఒకరికి మాత్రమే భూ సేకరణ విషయం తెలిసి.. మిగతా కుటుంబ సభ్యులకు తెలియకపోతే పరిస్థితి ఎలా ఉంటుంది? ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగాలు, ఉపాధి కోసం ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారసులు ఉండొచ్చు. కొందరికి తమ కుటుంబ భూమి భూ సేకరణలోకి వెళ్లిందనే విషయం కూడా తెలియకపోవచ్చు. అలాంటి సమయంలో ఒకరి ఖాతాలో పరిహారం జమ చేసి ప్రక్రియను పూర్తి చేస్తే.. తమకు సమాచారం ఇవ్వలేదని మిగతా వారసులు ప్రశ్నించే అవకాశం ఉంటుంది.

**ఈరోజు పరిహారం.. రేపు కుటుంబ కలహాలు?**

ఇదే ఇప్పుడు అసలు ఆందోళన. ఈరోజు ప్రభుత్వం భూమికి పరిహారం చెల్లించి.. అధికారులు ప్రక్రియను పూర్తి చేశారని అనుకుందాం. రేపు అదే కుటుంబంలోని వారసులు తమ వాటా కోసం గొడవపడితే పరిస్థితి ఏంటి? మాకు సమాచారం లేదు.. మా సమ్మతి తీసుకోలేదు.. మా వాటా ఇవ్వలేదు అంటూ వారసులు ముందుకు వస్తే.. అది కుటుంబ వివాదంగా మాత్రమే మిగలదు. రెవెన్యూ కార్యాలయాలు, న్యాయస్థానాల వరకు వెళ్లే అవకాశం ఉంటుంది. అప్పుడు పరిహారం చెల్లించిన విధానం పైనా ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది.

**వారసత్వ భూమికి ఒక పద్ధతి.. పరిహారం చెల్లింపులో మరో పద్ధతా?**

ప్రజల్లో ఇప్పుడు వినిపిస్తున్న ప్రధాన సందేహం ఇదే. వారసత్వ భూమిని విరసత్ చేయడానికి కుటుంబ సభ్యుల వివరాలు, వారసత్వ సంబంధాలు పరిశీలిస్తే.. భూ సేకరణ పరిహారం చెల్లించే సమయంలో కూడా సంబంధిత వారసుల హక్కులను అధికారులు ఎందుకు స్పష్టంగా నిర్ధారించకూడదు? భూమి రికార్డుల్లో పేరు ఉన్న వ్యక్తిని మాత్రమే గుర్తించడం సరిపోతుందా? లేక భూమిపై వాస్తవ హక్కుదారులు, వారసులు ఎవరు అన్నది కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందా?

**నో అబ్జెక్షన్.. సమ్మతి.. సమాచార ప్రక్రియపై స్పష్టత కావాలి**

భూ సేకరణ పరిహారం విషయంలో సంబంధిత వారసులకు ముందుగానే సమాచారం ఇచ్చారా? ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నాయా అని పరిశీలించారా? అవసరమైన సందర్భాల్లో నో అబ్జెక్షన్ లేదా ఇతర చట్టపరమైన పత్రాలు తీసుకున్నారా? కుటుంబ సభ్యుల మధ్య హక్కులపై వివాదం ఉంటే పరిహారం ఎవరికి, ఏ విధంగా చెల్లిస్తున్నారు? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది కేవలం ఒక ప్రభుత్వ శాఖకు సంబంధించిన ఫైల్ కాదు.బిఒక కుటుంబం భవిష్యత్తుకు సంబంధించిన ఆస్తి విషయం. భూమి పోతుంది.. ప్రభుత్వం పరిహారం ఇస్తుంది.. కానీ ఆ పరిహారం కుటుంబంలోని అసలు హక్కుదారులకు సక్రమంగా చేరకపోతే.. అభివృద్ధి కోసం భూమి ఇచ్చిన కుటుంబానికే కొత్త సమస్యలు మిగిలే ప్రమాదం ఉంది.

**అధికారులు ఇప్పుడే జాగ్రత్త పడాల్సిన అంశం ఇదే....**

భూ సేకరణలో ప్రతి భూమికి సంబంధించిన వారసుల వివరాలు పారదర్శకంగా పరిశీలించాలి. సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలి. హక్కుల విషయంలో వివాదం ఉంటే దాన్ని పరిష్కరించిన తర్వాతే పరిహారం చెల్లించే విధానంపై స్పష్టత ఇవ్వాలి. లేకపోతే.. ఈరోజు ఒకరి ఖాతాలో పడిన పరిహారం..రేపు అదే కుటుంబంలో చిచ్చుకు కారణమైతే..ఆ బాధ్యత ఎవరిది?నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సేకరణలో అధికారులు ఈ అంశంపై ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

## యాదవ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# గణేష్ లడ్డూ వేలం ఘనంగారూ.77 వేలలకు తొలి లడ్డూ

**మునిపల్లి (వుదయం):**



మునిపల్లి మండలం లోని పెద్దలోడి గ్రామంలో పోచమ్మ దేవాలయం సమీపంలో యాదవ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాట భక్తుల మధ్య ఉత్సాహభరితంగా సాగింది.

వేలం పాటలో మొదటి లడ్డూను సి హెచ్. శ్రీకాంత్ రూ. 77,000లకు కైవసం చేసుకోగా, రెండవ లడ్డూను హెచ్. జగదీశ్వర్ రూ. 36,000లకు, మూడవ లడ్డూను హెచ్. నర్సింహులు రూ. 30,000లకు దక్కించుకున్నారు. లడ్డూ వేలం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటాపోటీగా బిడ్డింగ్ నిర్వహించారు.

విజేతలను యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, మహా హారతి నిర్వహించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలు యువతలో భక్తి, సేవాభావం, ఐక్యతను పెంపొందించే వేదికలని పేర్కొన్నారు. ఉత్సవాల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు బి. శివ యాదవ్, సి. ప్రశాంత్ యాదవ్, ఎ. మల్లేష్ యాదవ్, హెచ్. నవీన్, నరేందర్, విఠల్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, రమేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్, వీరేశం, నరేష్, హరి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే భక్తులు, యువకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈ నెల 29న వనపర్తికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ రాక

**వనపర్తి సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



ఈ నెల 29న వనపర్తి జిల్లాకు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ రాక

వనపర్తి జిల్లాలో ఈ నెల 29 న జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 29వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సంబంధిత సమాచారంతో హాజరు కావాలని ఆదేశించారు.జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుల పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలు, నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

## ఈ నెల 28న వనపర్తికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వనపర్తి సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



సెప్టెంబర్ 28న వనపర్తి జిల్లాకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్నట్లు మంత్రిత్వ శాఖ నుండి శనివారం అధికారిక షెడ్యూల్ విడుదల చేశారు.

వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం 10.30 గంటల నుండి ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంబంధించిన ఉన్నతాధికారులతో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలకు సంబంధించిన అంశాల పై సమీక్ష నిర్వహించనున్నారు.అంతకు ముందు ఉదయం 9.30 గంటలకు పెద్దమందడి మండలం వెల్టూర్ దగ్గర తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం వనపర్తి మండలం చిట్యాల గ్రామ పరిధిలో మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం భవనానికి శంకుస్థాపన చేయనున్నారు.

# వెనుకబడిన విద్యార్థులను ప్రతి ఉపాధ్యాయుడు దత్తత తీసుకోవాలి

**పాఠశాలల వారీగా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలి - జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 26 (వుదయం బ్యూరో):**



చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రతి ఉపాధ్యాయుడు విధిగా దత్తత తీసుకుని విద్యా సామర్థ్యాలను పెంపొందించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిల పెంపునకు పాఠశాలల వారీగా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ఆదేశించారు.

**విద్యార్థులను నిరుత్సాహపరచకుండా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.**

నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా సామర్థ్యాల పెంపుపై డీఈఓ రమేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు పాఠశాల స్థాయి నుంచి పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో సీ గ్రేడ్‌లో ఉన్న విద్యార్థులను గుర్తించి వారి పూర్తి వివరాలతో కూడిన జాబితాను సిద్ధం చేయాలని, సీ గ్రేడ్ విద్యార్థులను ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయుడు విధిగా దత్తత తీసుకుని ప్రత్యేక బోధన అందించాలని, వారి ప్రగతిని క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు.వెనుకబడిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిరుత్సాహపరచకూడదని, ప్రతి విద్యార్థి తన సామర్థ్యానికి అనుగుణంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సాహకర వాతావరణాన్ని కల్పించాలని స్పష్టం చేశారు.మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి, బోధన తీరును, విద్యార్థుల అభ్యసన స్థాయిని స్వయంగా అంచనా వేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్, సెక్టోరియల్ అధికారులు నూరుద్దీన్, వెంకటేశ్వర్లు శెట్టి, మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ సీజ్

**డ్రైవర్‌పై కేసు నమోదు**

*** వీర్‌శెట్టిపల్లి వాగు నుంచి అక్రమ రవాణా**

*** స్వాధీనం చేసుకున్న బషీరాబాద్ పోలీసులు**

**ఎస్సై విటల్ వెల్లడి**

**తాండూర్ సెప్టెంబర్ 26 వుదయం ప్రతినిధి**

ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు బషీరాబాద్ ఎస్సై విట్టల్ తెలిపారుఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం వీర్‌శెట్టిపల్లి వాగు నుంచి గొట్టిగా ఖుర్ద్ గ్రామానికి ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. పక్కా సమాచారంతో గొట్టిగా ఖుర్దు గేటు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించి ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్‌ను (TG34 A 3032) స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని స్టేషన్‌కు తరలించి, తాండూరు మండలం గోనూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ నర్సింహులు (తండ్రి: మొగులప్ప)పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక, ఇతర ప్రాకృతిక వనరులను రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# దేవాలయ నిర్మాణానికి పదివేల విరాళం అందజేత

**మాజీ ఎంపిటిసి చిట్టి కాడు రామ్ నాయక్**

**వెల్దండ సెప్టెంబర్ 26 (వు దయం)**

మండల పరిధిలోని బండోనిపల్లి శ్రీ దేనా దాదాబాబు నాయక్ మహారాజ్ దేవాలయ అభివృద్ధికి అల్లం తోట బావి గ్రామపంచాయతీ జోద్య. నాయక్.తండా నివాసి పోతేపల్లి మాజీ ఎంపీటీసీ. చిట్టి కాదూరం నాయక్ 10,000. రూపాయలు ఆలయ కమిటీ కి.సభ్యులకు శంకర్ రఘు దేశీయ నాయక్ లకు విరాళం అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు



# గద్వాల' పురపన్నుల్లో భారీ గోల్‌మాల్!

**ఖాతాలోకి కొద్దిగా.. జేబుల్లోకి పెద్దగా?**

**కలెక్టరేట్ వేదికగా నిధుల లూటీ గుట్టు రట్టు చేసిన బిఆర్ఎస్**

**సమగ్ర విచారణకు బిఆర్ఎస్ కౌన్సిలర్ల బహురంగ సవాల్!**

**గద్వాల సెప్టెంబర్ 26 (వుదయం బ్యూరో)**



గద్వాల పురపాలక సంఘంలో పన్నుల వసూళ్ల దందా పరాకాష్ఠకు చేరింది. ప్రజల ముక్కుపిండి వసూలు చేసిన ప్రజాధనం మున్సిపల్ ఖజానాకు చేరుతుందో లేక స్వాహా పర్వానికి బలవుతోందో తెలియక పట్టణ ప్రజలు దిగ్భ్రాంతికి గురవుతు న్నారు. రశీదులు ఒకలా.. లెక్కలు మరొకలా చూపుతూ మున్సిపల్ నిధులకు భారీగా గండి కొట్టారనే వార్తలు ఇప్పుడు గద్వాలలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ పన్నుల లూటీపై ప్రతిపక్ష బిఆర్ఎస్ కౌన్సిలర్లు సమరశంఖం పూరించారు. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ పెద్ద కోతపై సమగ్ర విచారణ జరిపి దోషుల గుట్టు రట్టు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌ను కలిసి ఘాటు ఫిర్యాదు చేశారు.

పన్నుల' ఊబిలో అక్రమాల దెబ్బ! ప్రజల నుంచి రూపాయి రూపాయి దండుకున్న పాలకవర్గం, అధికారులు ఆ సొమ్ముకు సరైన సమాధానం చెప్పలేక నీళ్లు నములు తున్నారని కౌన్సిలర్లు మండిపడ్డారు.ప్రజల నుంచి అసలు వసూలు చేసిన పన్నుల మొత్తమెంత? అధికారికంగా మున్సిపల్ ఖాతాకు జమ చేసిన లెక్క ఎంత? మధ్యలోనే పక్కదారి పట్టిన ఆ కోట్లాది రూపాయల నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? వసూలు రశీదులు, బ్యాంక్ డిపాజిట్లు, రికార్డులన్నింటినీ క్షుణ్ణంగా రీఆడిట్ చేస్తేనే ఈ పన్నుల ఊబిలోని అసలు తిమింగలాలు బయట పడతాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పురపాలక సంఘంలో పారదర్శకతను పాతిపెట్టి, అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారని ధ్వజమెత్తారు.

దోషులను వదిలేదే లేదు.. బజార్లకు ఈడుస్తాం! నిబంధనలను తుంగలో తొక్కి ప్రజాధనాన్ని మేసేసిన ఎంతటి అధికారులైనా, సిబ్బందియైనా సరే వదిలిపెట్టేది లేదని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ ఆదాయానికి గండికొట్టిన ఈ 'పన్నుల దందా'పై జిల్లా యంత్రాంగం ఏ రకంగా స్పందిస్తుందో, ఎవరి జాతకాలు బయట పడతాయో వేచి చూడాల్సిందే! కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన వారిలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు సంటన్న, చిన్న రాముడు, జగదీశ్, మోహన్ యాదవ్, నర్సింహ, గువ్వల గోపాల్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు చిత్తారి కిరణ్, కమ్మరి రాము తదితరులు ఉన్నారు.

## వెట్టిచాకిరీపై తిరుగుబాటు జెండా ఎగరేసిన వీరనారి ఐలమ్మ జయంతి

**మాగనూర్ సెప్టెంబర్ 26 (వుదయం న్యూస్)**

మాగనూరు మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో 131వ జయంతి సందర్భంగా బీజేపీ మండల ప్రధానకార్యదర్శి అశోక్ గౌడ్ మాట్లాడుతు.

ఈరోజు మనం ధైర్యానికి, ఆత్మగౌరవానికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతిని జరుపుకుంటున్నాం

చాకలి ఐలమ్మ గారు సామాన్య కుటుంబంలో జన్మించినప్పటికీ, అన్యాయాన్ని ఎదిరించడంలో అసామాన్యమైన ధైర్యాన్ని ప్రదర్శించారు. భూస్వామ్య దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చూపిన పోరాట స్ఫూర్తి తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమం లో రజక సంఘం నాయకులు మరియు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్. వివిధ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది



## 40 ఏళ్ల సంప్రదాయ ఉత్సవాల్లో లక్కీ డ్రా లడ్డూ ప్రసాదం గెలుచుకున్న హకీమ్ విహాస్

**నాగర్ కర్నూల్ రూరల్, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయం సమీపంలో హనుమాన్ బృందం ఆధ్వర్యంలో 40 ఏళ్లుగా గణనాథుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.11 రోజుల పాటు ఘనంగా నిర్వహించిన గణేష్ ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వాహకులు లక్కీ డ్రాను ఏర్పాటు చేశారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా తిలకించిన ఈ డ్రాలో 14వ వార్డుకు చెందిన హకీమ్ విహాస్ లడ్డూను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా హనుమాన్ బృందం అధ్యక్షుడు రవి మాట్లాడుతూ హకీమ్ విహాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం లడ్డూను అందజేసి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



## సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**కాలినడకన, ఆటోలో తిరుగుతూ ఊరేగింపులను పర్యవేక్షించిన జగ్గారెడ్డి**

**సాయంత్రం 4 గంటలకు మొదలుకుని తెల్లవారుజామున 6 గంటల వరకు స్వయంగా నిమజ్జన వేడుకలను పర్యవేక్షించిన జగ్గారెడ్డి**

**సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల పక్షాన రూ 21 లక్షలకు చైతన్య యువజన సంఘం లడ్డూ ను వేలం లో దక్కించుకున్న జగ్గారెడ్డి**

**సంగారెడ్డి వుదయం**

సంగారెడ్డి పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వినాయక విగ్రహాల ఊరేగింపులను జగ్గారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ఊరేగింపు మార్గాల్లో కాలినడకన, ఆటోలో తిరుగుతూ పరిస్థితులను పరిశీలించిన జగ్గారెడ్డి.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా తనదైన శైలిలో చర్యలు చేపట్టారు. పోలీసు, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించారు.

నిమజ్జనోత్సవాల్లో జగ్గారెడ్డి తన భార్య నిర్మల, కుమార్తె జయ చైతన్య రెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డితో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. భక్తులతో మమేకమవుతూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.శుక్రవారం రాత్రి నుంచి ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమాలను శనివారం తెల్లవారుజామున 6 గంటల వరకు కింది బజార్ చెరువు వద్ద జగ్గారెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వినాయక విగ్రహాలు వరుసగా నిమజ్జనం అయ్యేలా అధికారులు, నిర్వాహకులతో సమన్వయం చేశారు.



**రూ.21 లక్షలకు లడ్డూ వేలం**

సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల పక్షాన చైతన్య యువజన సంఘం నిర్వహించిన లడ్డూ వేలంలో జగ్గారెడ్డి పాల్గొని రూ.21 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. నియోజకవర్గ ప్రజల తరఫున ఈ లడ్డూను వేలంలో పొందినట్లు ఆయన తెలిపారు.

నిమజ్జన వేడుకల్లో ప్రముఖ గాయకుడు జంగి రెడ్డి ఆలపించిన భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, బ్యాండ్ ట్రూప్స్ ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని ప్రధాన వీధుల్లో భక్తుల సందడి నెలకొనగా, ఉత్సవ వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి.



# దొరల దౌర్జన్యానికి ఎదురు నిలిచిన ధీరవనిత ఐలమ్మ!

- వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా సమరభేరి.. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం తిరుగుబాటు
- అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం.. ఐలమ్మ స్ఫూర్తి నేటికీ సజీవం

ధరూర్ సెప్టెంబర్ 26 (వుదయం బ్యూరో)

దోపిడీని ప్రశ్నించిన ధైర్యం.. అణచివేతను ఎదిరించిన తెగువ.. వెట్టి చాకిరీకి వ్యతిరే కంగా ఎగరేసిన తిరుగుబాటు జెండా.. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం సాగించిన వీరోచిత పోరాటం.. ఇవన్నీ కలగలిసిన పేరు చాకలి ఐలమ్మ. తెలంగాణ ప్రజా పోరాట చరిత్రలో తనదైన ముద్ర వేసిన వీరవనిత ఐలమ్మ జయంతిని ధరూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు. ఐలమ్మ జయంతి సందర్భంగా ధరూర్‌లోని ఆమె విగ్రహానికి టీపీసీసీ బీసీ సెల్ వనపర్తి నియోజకవర్గ పరిశీలకుడు డి.ఆర్. శ్రీధర్, గద్వాల జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ రజక సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాటి దొరల పెత్తనాన్ని, భూస్వామ్య దోపిడీని, వెట్టి చాకిరీని ధిక్కరిస్తూ ఐలమ్మ సాగించిన పోరాటం అణగారిన ప్రజలలో ఆత్మ గౌరవ స్ఫూర్తిని రగిలించిందన్నారు. అన్యాయానికి తలవంచకుండా.. ఆధిపత్యానికి వెరవకుండా.. హక్కుల కోసం పోరాడిన ధీరత్వమే ఐలమ్మకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిందని పేర్కొన్నారు. అణచివేతకు ఎదురు నిలిచిన ఆత్మగౌరవ స్వరం చాకలి ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని.. అణగారిన వర్గాల హక్కులు, గౌరవం, ఆత్మాభిమానానికి ప్రతీకగా నిలిచిన పోరాటమని నాయకులు అన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చూపిన తెగువ తెలంగాణ చరిత్రలో స్ఫూర్తిదాయక అధ్యాయంగా నిలిచిందన్నారు. అధికారం ముందు తలవంచని ధైర్యం.. అన్యాయం ముందు వెనుకడుగు వేయని నిబద్ధత.. హక్కుల కోసం ఎంతటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా పోరాడే పట్టుదల ఐలమ్మ జీవితంలో కనిపిస్తాయని పేర్కొన్నారు. తరాలకు అందించాల్సిన పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ జీవితం కేవలం చరిత్ర పుటల్లో నిలిచిపోయే ఘట్టం కాదని, సామాజిక సమానత్వం కోసం పనిచేసే ప్రతి తరానికి స్ఫూర్తినిచ్చే చరిత్ర అని అన్నారు. యువత ఐలమ్మ పోరాట చరిత్రను తెలుసుకుని, ఆమె ఆత్మగౌరవ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఐలమ్మకు ఘన నివాళి ఈకార్యక్రమంలో టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధరూర్ రవి, రజక సంఘం నాయకులు మాజీ సర్పంచ్ సవారన్న, చాకలి మల్లీ, కారం రవి, వాహిద్, సంజన్న, రంగేష్, లాజర్, తిప్పన్న, నర్సింహులు తదితరులు పాల్గొని ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలి

- పురాతన కట్టడాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- పర్యాటక రంగంతో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- గద్వాలలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

గద్వాల సెప్టెంబర్ 26 (వుదయం బ్యూరో)




జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాల విశిష్టతను విద్యార్థులు తెలుసుకుని, వాటి ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఐఏఎస్ సూచించారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గద్వాలలోని ప్రభుత్వ మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావుతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇంకా పూర్తిస్థాయిలో వెలుగులోకి రాని పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపడుతోందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల్లో పర్యాటక ప్రదేశాలపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని నిజాం కొండ, బీచుపల్లి, అలంపూర్ ఆలయాలు తదితర పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గద్వాల చేనేత చీరల ప్రత్యేకత,ప్రాధాన్యతపై విస్తృత ప్రచారం కల్పిస్తూ చేనేత పార్క్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో టూరిస్ట్ గైడ్‌ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని పలు ప్రాచీన కట్టడాలను ఇప్పటికే పురావస్తు శాఖ గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

**పర్యాటక అభివృద్ధితో స్థానికంగా ఉపాధి అవకాశాలు**

జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధి ఒక ప్రాంత అభివృద్ధికే పరిమితం కాకుండా స్థానిక యువతకు ఉపాధి, వ్యాపారులకు అవకాశాలు, ప్రభుత్వానికి ఆదాయం కల్పించే కీలక రంగమని అన్నారు. పర్యాటకుల సంఖ్య పెరిగే కొద్దీ హోటళ్లు, రవాణా, టూరిస్ట్ గైడ్ సేవలు, స్థానిక ఉత్పత్తులు, హస్తకళలు తదితర రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలు పర్యాటక రంగాన్ని ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. అలంపూర్ జోగులాంబ ఆలయం, బీచుపల్లి, నదీ పరివాహక ప్రాంతాలు తదితర ప్రాంతాలను మరింతగా ప్రోత్సహించడం ద్వారా జోగులాంబ గద్వాల జిల్లాకు ప్రత్యేక పర్యాటక గుర్తింపు తీసుకురావచ్చని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో భద్రత, పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

**పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత**

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, రహదారులు, వసతి, పారిశుధ్య సౌకర్యాలను మెరుగుపరిస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. పర్యాటక అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి, వ్యాపారులకు ఆదాయ అవకాశాలు పెరగడంతో పాటు జిల్లా ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాసంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే గద్వాల మెడికల్ కళాశాలలో వివిధ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి టి. రామలింగేశ్వర గౌడ్, కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాష, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

- సమాజంలో అంగన్వాడీ టీచర్ల బాధ్యత కీలకం
- అంగన్వాడీ కేంద్రాల ఆధునికీకరణకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. రామచంద్రారెడ్డి

అయిజ సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)

సమాజంలో చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషణతో పాటు మహిళలు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందించడంలో అంగన్వాడీ టీచర్ల బాధ్యత ఎంతో కీలకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. రామచంద్రారెడ్డి అన్నారు. "మోదీజీ @25 - సంవత్సరాల సేవా సంకల్ప్ అభియాన్"లో భాగంగా అయిజ మున్సిపాలిటీలో అధ్యక్షులు తెలుగు నర్సింహ ఆధ్వర్యంలో "అంగన్ కే ఉత్సవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి, అంగన్వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు వివిధ సేవలను అందిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పోషకాహారం, అంగన్వాడీ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

14 లక్షలకు పైగా అంగన్వాడీ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలను ఆధునిక వసతులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల అభ్యసనకు ఉపయోగపడే స్మార్ట్ లెర్నింగ్, ఆడియో, ఎల్ఈడీ స్క్రీన్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారని వివరించారు.

అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, సురక్షిత తాగునీటి సౌకర్యం, ఆర్ఓ ప్లాంట్లు, ఆధునిక మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకుని చిన్నారుల సమగ్ర అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రదీప్ స్వామి, నాయకులు లక్ష్మణ్ గౌడ్, భీమన్న, రజక నర్సింహ, గడిగె రఘు, అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కులపై అవగాహనతో పాటు ఉచిత న్యాయ సహాయం

- ప్రపంచ చెవిటి దినోత్సవం సందర్భంగా వైద్య శిబిరం..
- ప్రత్యేక లోక్ అదాలత్‌లో 21 కేసుల పరిష్కారం

గద్వాల సెప్టెంబర్ 26 (వుదయం కరస్పాండెంట్)




ప్రపంచ చెవిటి దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల సమన్వయంతో చెవిటి, మూగ వ్యక్తుల సంక్షేమం కోసం ప్రత్యేక వైద్య శిబిరం, న్యాయ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. గద్వాల్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్‌లో నిర్వహించిన వైద్య శిబిరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి జి. నిష్క పాత్రుడు పాల్గొని దివ్యాంగుల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.వైద్య శిబిరంలో వైద్యాధికారి డా. ప్రియాంక, సూపర్‌వైజర్ హనుమంతు, ఏఎన్ఎంలు లక్ష్మి, సువర్ణ తదితర వైద్య సిబ్బంది పాల్గొని అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగన్న, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రత్యేక లోక్ అదాలత్‌లో 21 కేసుల పరిష్కారం**

ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో బ్యాంకులకు సంబంధించిన ప్రీలిటిగేషన్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించారు. మొత్తం 21 కేసులు పరిష్కారం కాగా, రూ.16,37,000 విలువైన సెటిల్‌మెంట్ జరిగింది.

**రైతులకు చట్టాలు, న్యాయ సేవలపై అవగాహన**

అనంతరం గద్వాల మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతుల ప్రయోజనార్థం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు సంబంధించిన చట్టాలు, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, రైతుల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయ సేవలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు, లక్ష్మణ స్వామి పాల్గొని రైతులకు సంబంధించిన చట్టాలు, న్యాయ సేవలపై వివరించారు. కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బి. సునీత, సర్పంచ్ సుజాతతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం, న్యాయ అవగాహనతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తెలిపారు.

# దుబ్బాక పట్టణంలో ఘనంగా చిట్యాల (చాకలి) ఐలమ్మ జయంతి వేడుకలు



- పోరాట స్ఫూర్తి వీర వనిత చాకలి ఐలమ్మ
- చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసిన దుబ్బాక రజక సంఘం సభ్యులు

దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 26, వుదయం:

నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చాకలి ఐలమ్మ, బహుజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని దుబ్బాక రజక సంఘం అధ్యక్షులు కంచర్ల స్వామి, ఉపాధ్యక్షుడు కారంకంటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కంచర్ల శివకుమార్, క్యాషియర్లు కంచర్ల ప్రవీణ్, రాజు పేర్కొన్నారు. దుబ్బాక పట్టణంలోని దుబ్బాక రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకల్లో పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయ న్నారు.తెలంగాణ మట్టిలోనే పోరాటతత్వముందని చెప్పడానికి ఐలమ్మ జీవితమే నిదర్శనముగా నిలిచిందన్నారు. హక్కులకోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి తో తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం సాగించిందన్నారు.ఈ

ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కంచర్ల స్వామి, ఉపాధ్యక్షులు కారంకంటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కంచర్ల శివకుమార్, క్యాషియర్ కంచర్ల ప్రవీణ్,కారంకటి రాజు,కంచర్ల నాగరాజు,రజక సంఘం సభ్యులు కారంకంటి పవన్, కంచర్ల నర్సింలు ,కంచర్ల మల్లేశం,కంచర్ల సత్యం,కారంకంటి ఆంజనేయులు, ఉల్లెంగుల బాలకృష్ణ,కారంకటి కనకయ్య,కారంకంటి శ్రీనివాస్,కారంకంటి కృష్ణ,కంచర్ల ఆదర్శ్,కారంకంటి హరి,కంచర్ల సురేష్, కంచర్ల శ్రీను,దొడ్ల శివ రాజం , ఉల్లెంగుల శ్రీనివాస్, కంచర్ల శంకర్, కారంకంటి రాము,కారంకంటి లక్ష్మణ్, కంచర్ల శివప్రసాద్ పలువురు జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు.

# పేటలో రామ్ తల్లూరి జన్మదిన వేడుకలు



నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 26(వుదయం ప్రతినిధి)

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి జన్మదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు కోస్గి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పూజ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక గొడుగుగేరి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మక్తల్ ఇన్చార్జి డాక్టర్ మణికంత గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ కి అత్యంత నమ్మకస్తులు అయినటువంటి రామ్ తాళ్లూరి జన్మదిన వేడుకలు ఇలా జరుపుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని వారు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. అంతేకాక జనసేన పార్టీ విస్తరణకై ఆ భగవంతుడు వారికి మరింత శక్తిని ప్రసాదించాలని వేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నాయకులు గుడిసె నరసింహా,కొడంగల్ నాయకులు అరుణ్,అశోక్, రాజేష్ గౌడ్,మద్దూర్ రాజారెడ్డి,రామకృష్ణ,మోనేష్,ఆంజనేయులు, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు క్రీడలు ఎంతో అవసరం జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్

నాగర్ కర్నూల్, సెప్టెంబరు 26 (వుదయం బ్యూరో):

విధి నిర్వహణ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి, శారీరక, మానసిక దృఢత్వానికి పోలీసులకు క్రీడలు ఎంతో అవసరమని జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో సెప్టెంబరు 28 నుండి 30 వరకు క్లస్టర్‌సి విభాగంలో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్ క్రీడా పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ శాఖ తరఫున ఎంపికైన పోలీస్ సిబ్బందికి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి జిల్లా పోలీస్ శాఖకు విజయాన్ని, మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, ఎంపికైన క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద

గద్వాల, సెప్టెంబర్ 26 (వుదయం కరస్పాండెంట్)



వయోవృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, సంతోషకరమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సాధికారత సంక్షేమ శాఖ జిల్లా అధికారి డి. సునంద అన్నారు.అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గద్వాల పట్టణంలోని రెండవ రైల్వే గేట్ సమీపంలోని ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అక్టోబర్ 1న నిర్వహించనున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమాల గురించి వారికి వివరించారు.

అనంతరం డే కేర్ సెంటర్‌లోని వసతులు, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. సెంటర్‌లోని ఖాళీ స్థలంలో మరిన్ని పండ్ల మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని నిర్వాహకులు, సిబ్బందికి సూచించారు. మరింత మంది వయోవృద్ధులు డే కేర్ సెంటర్‌కు వచ్చేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని, వారికి అవసరమైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వయోవృద్ధుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాఖ సిబ్బంది, డే కేర్ సెంటర్ నిర్వాహకులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

- భూమి, భుక్తి, విముక్తి కోసం సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శం

అయిజ, సెప్టెంబర్ 26 (వు దయం ప్రతినిధి)

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అయిజ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, బీఆర్ఎస్ పార్టీ అయిజ పట్టణ అధ్యక్షుడు మాస్టర్ మధుకుమార్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాటపటిమ చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ఐలమ్మ ఒక ఆదర్శ మహా యోధురాలని పేర్కొన్నారు. నాటి రజాకారులు, దొరల అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం ఆదర్శంగా నిలుస్తుందని, ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రజాక్, డాక్టర్ కృష్ణ, మద్దిలేటి, కోఆప్షన్ సభ్యులు నాగన్న గౌడ్, మౌలా, ప్రజా సంఘాల నాయకులు అంజనేయులు, 7వ వార్డు ఇన్‌చార్జి అశ్వ పెద్దయ్య, చాకలి ఆంజనేయులు, చాకలి అంజి స్నేహ, చాకలి మధు, పూసల వెంకటేష్, అంజిబాబు, సలీం, వాల్మీకి నాగరాజు, రజక నరేష్, మాదన్న, మైబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మహంకాళి అమ్మవారి పూజలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

- అక్బర్ పేట భూంపల్లి సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)

అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి మొదటి వార్షికోత్సవ వేడుకలను రెడ్డి సంఘం కమిటీ సభ్యులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మిరుదొడ్డి ఏఎంసీ చైర్మన్ సంయుక్త శ్రీధర్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు,రెడ్డి సంఘం ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు .ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు రాజ మనోహర్ శర్మ ఆయనకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సకల సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ తల్లిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండా శంకర్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలూరు కమలాకర్, కార్యదర్శి సురేందర్ రెడ్డి, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కూతురు కుమారస్వామి, డైరెక్టర్ లు బాల గౌడ్, స్వామి, నాయకులు మధు, వెంకటేశం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పట్టుదల ఉంటే విజయం మీ సొంతం అవుతుంది

- ఎస్సై యుగంధర్ రెడ్డి

వెల్దండ సెప్టెంబర్ 26 (వు దయం)

పట్టుదల ఉంటే విజయం మీ సొంతం అవుతుందని వెల్దండ ఎస్సై యుగేందర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్ఐ పాల్గొని మాట్లాడారు విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని మనిషి వ్యక్తిత్వమే విలువలను పెంపొందిస్తుందని చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, మత్తుకు దూరంగా ఉండాలని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు ఇంటర్ స్థాయిలోనే ఉద్యోగ అవకాశాలను వెతకాలని నిరుద్యోగులుగా కాలయాపన చేస్తూ డ్రగ్స్ కు బానిసలు కావద్దని, స్మార్ట్ ఫోన్లు వాడరాదని గురువులను గౌరవించాలని సూచించారు అనంతరం ఉత్తమ మార్కుల సంపాదించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోపాల్, లెక్చరర్లు శివప్రసాద్, అటెండర్ సున్నపు వెంకటయ్య తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు






# మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సేవలు అభినందనీయం

వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 26.....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి ఎల్లయ్య తల్లి మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత కష్టార్జితంలో కొంత వెచ్చించి బాధిత కుటుంబ సభ్యులకు తన వంతు సహకారంగా 5000 రూపాయలు పిలుట్ల గ్రామ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్ దాసరి కుమార్ ద్వారా అందజేశారు. అనంతరం ఆలయ మాజీ చైర్మన్ మాట్లాడుతూ బాధితుల స్థితిగతులను గమనించి వెంటనే స్పందించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తకు బాధితుల తరఫున మా యొక్క కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దప్పు వెంకటేష్. దాసరి భూమయ్య. ముంద్రాతి భాస్కర్. ముంద్రాతి సాయిలు. నర్సింలు. దప్పు నర్సింలు. లద్దు కుమార్. మన గారి యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా ముగిసిన హజరత్ సయ్యద్ ఖవాలి ఉత్సవాలు



**నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 26(వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని హజరత్ సయ్యద్ తకి బాబా 4వ రోజు ఖవాలి ఉత్సవాలు అంగరంగ వైభవంగా శనివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు ,సాయిబులు,మత పెద్దలతో పాటు కుల మతం బేధం లేకుండా అన్ని కులాలు వాళ్ళు పాల్గొన్నారు. ఈ ఉర్సు కార్యక్రమానికి విజయవంతం చేసిన ప్రజలకు పోలీస్ శాఖకు, రాజకీయ నాయకులకు, మున్సిపాలిటీ సిబ్బంది,వైద్యాధికారులకు దర్గా కమిటీ హాజీ మొహమ్మద్ నవాజ్ మూసా పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్ షా,సుభాని ,మోసిన్ ,మాజీ కో ఆప్షన్ తాజుద్దీన్,తహెర్ పాషా, చాంద్ నయూమ్, మూస ,గురుమిట్కల్ షకీల్ ఖాన్,జిలాన్ హాజారీ ,దిల్దార్ అహ్మద్ , సలీం,రంగరేష్ ,మహమ్మద్ ఖాన్ ,సర్మోసోఫి, నవాజ్ ,ఇట్ కాల్ నిజాముద్దీన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యువ టూరిజం క్లబ్ జిల్లా స్థాయి పోటీల్లో
# నంగునూరు జెడ్పీహెచ్ఎస్‌కు ద్వితీయ బహుమతి

**నంగునూరు సెప్టెంబర్ 26 వుదయం**



పాఠశాల విద్యాశాఖ, పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల సిద్దిపేటలో నిర్వహించిన యువ టూరిజం క్లబ్ జిల్లా స్థాయి పోటీల్లో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రంగనాయక సాగర్ వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు జిల్లా ద్వితీయ బహుమతి, ప్రశంసా పత్రంతో పాటు రూ.12,000 నగదు బహుమతిని అందజేశారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ హైమావతి, టూరిజం శాఖ జిల్లా అధికారి విజయ్ భార్గవతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన నంగునూరు జెడ్పీహెచ్ఎస్ యువ టూరిజం క్లబ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వర్గాలు వెల్లడించాయి. విద్యార్థులు పర్యాటక ప్రదేశాలు, తెలంగాణ సంస్కృతి, చారిత్రక వారసత్వం, స్థానిక పర్యాటక ప్రాధాన్యత వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తమ ప్రతిభను పోటీల్లో ప్రదర్శించారు.ఈ యువ టూరిజం క్లబ్‌కు పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎర్రన్నగారి రాంగోపాల్ రెడ్డి గైడ్ టీచర్‌గా, కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తూ విద్యార్థులను పోటీలకు సిద్ధం చేశారు.విద్యార్థులకు అభినందనలు పాఠశాలకు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి లభించడం పట్ల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా పాఠశాల తరఫున విద్య,క్రీడలు,సాంస్కృతిక,సృజనాత్మక, పర్యాటక తదితర రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. యువ టూరిజం క్లబ్ ద్వారా విద్యార్థులకు తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక విశేషాలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో సాధించిన విజయంతో ఉత్సాహంగా ఉన్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థిని ఎంపిక

**నంగునూరు, సెప్టెంబర్ 26 వుదయం**



సిద్దిపేట జిల్లా గట్ల మల్యాల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని బానోతు దీపిక జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.ఈ నెల 18, 19, 20 తేదీల్లో నిజామాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో బానోతు దీపిక ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన ఆమెకు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది.ఈ నెల 27, 28, 29 తేదీల్లో మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో బానోతు దీపిక పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రమేష్ తెలిపారు.విద్యార్థిని జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల అప్‌కమిటీ చైర్మన్ తిరుమల, గ్రామ సర్పంచ్ ఇంగ నరేష్, ఉపసర్పంచ్ తిప్పని శ్రీను, హాస్టల్ వార్డెన్, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి దీపికను అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా విద్యార్థిని బానోతు దీపికకు సాఫ్ట్‌బాల్‌లో శిక్షణనిస్తూ ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజకుమార్‌ను పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని క్రీడారంగంలో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదగడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీపిక జాతీయ స్థాయిలో నూ అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గట్ల మల్యాల గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 26(వుదయం ప్రతినిధి)**

మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పద్మావతి కాలనీ లో ఘనంగా నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన వీరోచిత పోరాటాలు, త్యాగాలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్,గ్రంధాలయ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి,మార్కెట్ కమిటి చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి ,పలు డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు,స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీడియేషన్ ఫర్ నేషన్ స్పెషల్ డ్రైవ్ లో కేసులను పరిష్కరించుకోండి

**ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు**

**నారాయణపేట సెప్టెంబర్ 26(వుదయం ప్రతినిధి)**




తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మీడియేషన్ ఫర్ నేషన్ స్పెషల్ డ్రైవ్ 90 రోజుల మధ్యవర్తిత్వ ప్రచారం 01102026 నుండి 31122026 వరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నారాయణపేట పరిధి లోని కోర్టులలో నిర్వహిస్తున్నామని ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు తెలిపారు. నారాయణపేట జిల్లా న్యాయస్థాన కోర్టు లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, దామోదర్ గౌడ్ బార్ ప్రెసిడెంట్ ఇతర న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంను ఉద్దేశించి న్యాయమూర్తి మాట్లాడారు. కోర్టుకు సంబంధించిన 6 మంది సీనియర్ న్యాయవాదులు మీడియేషన్ కార్యక్రమం పై శిక్షణ పొందారని, అట్టి శిక్షణ పొందిన మీడియేటర్ల సమక్షంలో ఇరుపక్షాలు హాజరై వారి వారి వాదనలు వినిపించుకొనే అవకాశం ఉంటుందని, మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించుకొంటె ఇట్టి కేసులకు చట్టబద్ధత ఉంటుందని తక్కువ సమయంలో కేసులను పరిష్కరించుకొనే అవకాశం ఇరుపక్షాలకు ఉంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. రాజి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, వివాహ సంబంధ కేసులు, పిల్లల సంరక్షణ కేసులు, మోటారు ఆక్సిడెంట్ క్లెయిమ్ కేసులు , లేబర్ , వినియోగదారుల ఫోరమ్ కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. సమావేశానికి హాజరైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మాట్లాడుతూ ఇట్టి 90 రోజుల మధ్యవర్తిత్వ కార్యక్రమంలో కేసుల పరిష్కారానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మదన్, కుర్మన్న గౌడ్, భీం రెడ్డి, కృష్ణయ్య గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# పరిగి పట్టణంలో వీరవణిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**పూడూర్ మండలం సెప్టెంబర్ 27, (వూదయం )**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం లో వీరవణిత చాకలి ఐలమ్మ 131.వ జయంతినీ పురస్కరించుకొని పూలమాలవేసి ఘనంగా నివాళిలు అర్పించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో సామాజిక న్యాయం భూమి కోసం ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం ధైర్యంగా పోరాడిన వీరవణితగా చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు నిబద్ధత పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.సామాజిక అసమానతలు దోపిడీ అన్యాయాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం ప్రజాస్వామ్య విలువలను సమానత్వ భావనను మరింత బలోపేతం చేసేలా ఉందని అన్నారు. I కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్ కుమార్, రజక సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శనేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా తిలతైల అభిషేక పూజలు

**బిజినేపల్లి, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**

నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామంలో గల శ్రీ శనేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైల అభిషేక పూజలు వేద మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.భాద్రపద మాసం శుక్ల పక్ష పౌర్ణమి శనివారం, ఉత్తరాభాద్ర, పూర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ సార్థ సప్త జ్యేష్ఠమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిలతైల అభిషేకాలు నిర్వహించారు. అలాగే గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన, నందీశ్వర స్వామివారికి ప్రత్యేక అర్చన పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిస్తే సంతృప్తి చెంది విశేష ఫలితాన్ని భక్తులకు అందిస్తారని, ప్రతి ఒక్కరు జన్మరీత్యా, గోచారరీత్యా శని గ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు.

**అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.**



ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి. సుగుణమ్మ, కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీరశేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతికుమార్, ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి



**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాయపోల్ మండల అధ్యక్షుడు వడ్లకొండ బిక్షపతి డిమాండ్**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 26(వుదయం)**

వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాయపోల్ మండల అధ్యక్షుడు వడ్లకొండ బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని శనివారం రాయపోల్ మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి సమితి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వడ్లకొండ బిక్షపతి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. దొరల దౌర్జన్యాలను, వెట్టిచాకిరీని ఎదిరించి అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు.తెలంగాణలో తొలి భూ పోరాటాలకు నాంది పలికిన వీరమాతగా ఐలమ్మకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆమె పోరాటం నాటి తరాలకు మాత్రమే కాకుండా నేటి తరాలకు కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడంతో పాటు రజకుల హక్కులు, సామాజిక న్యాయం, సముచిత రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా గుర్తించి తగిన గౌరవం కల్పించాలని, ఆమె చరిత్రను భావితరాలకు తెలియజేసేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సమితి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చింతకింది కరుణాకర్, మండల నాయకులు స్వామి, నర్సింలు, నవీన్, గూని నందు, ఎండీ ఇసాక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

**మొబిలైజేషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాకు గుర్తింపు**

**వైద్యాధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల, సెప్టెంబర్ 26 (వుదయం కరస్పాండెంట్)**



ఎయిడ్స్ వ్యాధి నివారణ, నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లాలో మొబిలైజేషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొబిలైజేషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో జిల్లా సురక్షిత స్థాయికి చేరుకున్న సందర్భంగా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, దిశ నాగర్‌కర్నూల్ క్లస్టర్ వైద్యాధికారులను కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఐఈసీ (ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్) కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రజలందరికీ హెచ్ఐవీపై అవగాహన కల్పించేందుకు విస్తృతంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. హెచ్ఐవీపై అనుమానం ఉన్న వారు సమీపంలోని ఐసీటీసీ (ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్), పీహెచ్‌సీలలో పరీక్షలు చేయించుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు క్రమం తప్పకుండా సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. తద్వారా హెచ్ఐవీ ఉన్నట్లు నిర్ధారణ అయితే తల్లి నుంచి బిడ్డకు వ్యాధి సంక్రమించకుండా ముందస్తు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారికి ఏఆర్టీ (యాంటీ రెట్రో వైరల్ థెరపీ) చికిత్స అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అలాగే 295 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సంధ్య కిరణ్మయి, ప్రోగ్రాం అధికారి రాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల పురపాలక సంఘంలో 'పెద్దల' దోపిడీ దందా!

**ఖజానాకు భారీ కన్నం.. ప్రజాధనం స్వాహా!**

**₹35 లక్షల మేత?.. కమిటీల పేరుతో కప్పిపుచ్చే యత్నం!**

**బిల్లుల వసూలుదారు 'రామ్‌ప్రసాద్' బలిపశువు.. వెనుక ఉన్న 'తిమింగలాలు' ఎవరు?**

**₹11 లక్షలకే మసిపూసి మారేడుకాయ చేసే కుట్ర!**

**'గోవా పర్యటన' వెనుక ఏముంది?.. దారిమళ్లిన సొమ్ముతోనే విలాసాలా?**

**గద్వాల సెప్టెంబర్ 26 (వుదయం బ్యూరో)**




ప్రజల రక్తం పిండి వసూలు చేసిన పన్నుల సొమ్ము పక్కదారి పట్టింది! గద్వాల పురపాలక సంఘం వేదికగా లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని నల్లతిమింగిలాలు నమిలేశాయి!! దుకాణాల అద్దెల నుంచి పన్నుల వసూళ్ల వరకు ప్రతీ చోటా దోపిడీ పర్వం సాగింది. ఎంత నమిలారు? ఎంత మింగారు? అనే లెక్కల్లో ఇప్పుడు 'నాటకాలు' నడుస్తున్నాయి. ఒకవైపు ఏకంగా ₹35 లక్షలు దారిమళ్లాయని కథనాలు వస్తుంటే.. కొందరు ఉన్నతాధి కారులు మాత్రం దీన్ని ₹11 లక్షల వద్దే ఆపేందుకు రాజీ బేరాలు నడుపుతున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి! ఒక 'చిరుద్యోగి'తో కథ ముగిస్తారా? ఈ మొత్తం అక్రమాలకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే బిల్లుల వసూలుదారు రామ్‌ప్రసాద్‌ను ఏకైక సూత్రధారిగా చిత్రీకరిస్తూ నాటకానికి తెరదీశారు. కానీ, సామాన్య ప్రజలకు సైతం వస్తున్న అసలు అనుమానం ఒక్కటే —— ఒక్క తాత్కాలిక ఉద్యోగి ఒంటరిగా అంత పెద్ద మొత్తం మింగేస్తుంటే పురపాలక సామ్రాజ్యాన్ని ఏలుతున్న అధికారులు నిద్రపోతున్నారా? రోజూ వసూలైన నగదును బ్యాంకులో వేస్తున్నారా లేదా అని చూసే నాథుడే లేడా? రశీదు పుస్తకాల లెక్కలు సరి చూడాల్సిన రెవెన్యూ అధికారి కళ్ళు మూసుకున్నారా? నెలవారీ ఖాతాలు, లెక్కల తనిఖీలపై సంతకాలు పెట్టే కమిషనర్ గారి పర్యవేక్షణ ఏమైంది? బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారుల ప్రమేయం లేకుండా, వారితో కుమ్మక్కు కాకుండా నెలల తరబడి ఇంతటి లూటీ సాధ్యమా? గోవా' మజా వెనుక రహస్యమేంటి? కొద్ది నెలల క్రితం పురపాలక సంఘ బిల్లుల వసూలుదారుల బృందం విలాసవంతమైన 'గోవా పర్యటన'కు వెళ్లిన ఉదంతం వెనుక ఇప్పుడు కొత్త కోణాలు వెలుగు చూస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగా ల్లో ఉన్న సిబ్బందికి ఈ పర్యటనకు అనుమతులు ఇచ్చింది ఎవరు? గోవాలో విలాసాలకు అయ్యే ఖర్చుల కోసం సొమ్ము ఎక్కడి నుంచి వచ్చింది? పన్నుల రూపంలో గద్వాల ప్రజల నుంచి దండుకున్న సొమ్ముతోనే ఈ 'గోవా మజాలు' చేశారా?

ఈ ప్రశ్నలకు పురపాలక పాలకవర్గం, ఉన్నతాధికారులు సూటిగా సమాధానం చెప్పాల్సిందే! ప్రత్యేక లెక్కల తనిఖీ' చేస్తే.. తిమింగలాలు బయటపడతాయి! దుకాణాల అద్దె వసూళ్లపై పక్కాగా 'ప్రత్యేక లెక్కల తనిఖీ' పెడితే అసలు దొంగలెవరో క్షణాల్లో తేలిపోతుంది. దుకాణాల వారీగా ఏ నెల ఎంత వసూలైంది? వసూలైన మొత్తానికి ఇచ్చిన రశీదులేంటి? పురపాలక ఖాతాల్లో పడిన జమాలెంత? గత ఏడాది కాలంగా పాత రశీదు పుస్తకాలు, బ్యాంకు వివరాలు సరిపోల్చారా? ఈ లెక్కలు బయటపెడితే, చిరుద్యోగిని బలిపశువును చేసి వెనుకండి నడిపించిన పెద్దల జాతకాలు బట్టబయలవుతాయి. దేనికి ఎంత గండి?.. సందేహాల తీవ్రత: ప్రధాన అంశం ప్రస్తుతం నడుస్తున్న ప్రచారం వెలుగులోకి రావలసిన అసలు నిజం

**స్వాహా అయిన మొత్తం ₹11 లక్షలు మాత్రమే అని కాకి లెక్కలు ₹35 లక్షలకు పైగా కొల్లగొట్టారన్న ఆరోపణలు**

**నిందితులు ఎవరు? ఒక్క బిల్లుల వసూలుదారు (తాత్కాలిక ఉద్యోగి) వెనుక ఉండి నడిపించిన ఉన్నతాధికారులు & పెద్దలు చర్యలు ఎలా ఉన్నాయి?**

సాకులు వెతుకుతూ కంటితుడుపు చర్యలు

ఉన్నత స్థాయి నిఘా విభాగ విచారణ తప్పనిసరి సహించేది లేదు.. రికవరీ చేసి, జైలుకు పంపాల్సిందే! ప్రజల సొమ్ము ఏ ఒక్కరి సొంత ఆస్తి కాదు! ఒక చిన్న ఉద్యోగిపై నెపం నెట్టేసి, అసలు 'పెద్ద తిమింగలాలను' కాపాడే ప్రయత్నం చేస్తే పుర ప్రజలు ఊరుకోరు. తక్షణమే నిఘా విభాగంతో (విజిలెన్స్) సమగ్ర విచారణ జరిపించాలి. దారిమళ్లిన ప్రతి రూపాయిని వడ్డీతో సహా బాధ్యుల నుంచి గుంజడమే కాకుండా, ప్రజాధనాన్ని కొల్లగొట్టిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టాలి!

# సిద్ధిపేట జిల్లాలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

**సిద్ధిపేట, సెప్టెంబర్ 26 (వుదయం బ్యూరో)**

సిద్ధిపేట జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రంగనాయక సాగర్ వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా పర్యాటక నోడల్ అధికారి విజయ్ భార్గవ్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఆర్డీవో సదానందం, సర్పంచ్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి యువ పర్యాటక క్లబ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మూడు పాఠశాలలు, మూడు కళాశాలల క్లబ్‌లకు ముఖ్య అతిథులు నమూనా నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, అనంతరం రంగనాయక సాగర్ వంతెనపై వారసత్వ నడక నిర్వహించారు. పర్యావరణ పర్యాటకంలో భాగంగా మార్పడగ ఆక్సిజన్ పార్కును సందర్శించిన 150 మంది విద్యార్థులకు అడవుల సంరక్షణ, జీవవైవిధ్యంపై అవగాహన కల్పించడంతో పాటు జిల్లా సంక్షేమ అధికారిణి శారద పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. చివరగా తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా కొమురవెల్లి మల్లన్న స్వామి దేవస్థానాన్ని సందర్శించిన విద్యార్థులకు ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్ రెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్ ఉచిత దర్శనం, భోజనం, ప్రసాద వితరణ ఏర్పాట్లు చేయగా, స్థానిక కళాకారులు ఒగ్గు కథలు, పెద్దపట్నం వంటి సంప్రదాయ కళారూపాలతో స్వామివారి విశిష్టతను వివరించారు.



# నల్లమల ఒడిలో ప్రకృతి పరవశం






నల్లమల టైగర్ రిజర్వ్ పార్క్



ఫరహాబాద్ వ్యూ పాయింట్

**పర్యాటకులను ఆహ్వానిస్తున్న నాగర్ కర్నూల్ అందాలు**

**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 26 (వుదయం బ్యూరో):**

ప్రపంచ పర్యాటక దినోత్సవం (సెప్టెంబరు 27) సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక కథనం.ఒకవైపు దట్టమైన అడవులు.. మరోవైపు కొండల సోయగాలు.. మధ్యలో జాలువారే జలపాతాలు.. పచ్చని చెట్ల మధ్య నుంచి వినిపించే పక్షుల కిలకిలరావాలు.. కృష్ణమ్మ ఒడిలో సేదతీరే జలాశయాలు.. పురాతన ఆలయాల ఆధ్యాత్మికత.. ఇవన్నీ ఒకే చోట కనిపించే అరుదైన ప్రాంతం నాగర్ కర్నూల్ జిల్లా.

**1. నల్లమల - ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామం:**

నాగర్ కర్నూల్ జిల్లాలో విస్తరించిన నల్లమల అటవీ ప్రాంతం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లో భాగం. మన్ననూర్ ప్రాంతం దట్టమైన అడవులు, కొండలు, లోయలతో అరుదైన వన్యప్రాణులు, పక్షి జాతులు, వృక్ష సంపదతో జీవవైవిధ్యానికి నిలయంగా ఉంది.

**2. ఫరహాబాద్ వ్యూ పాయింట్:**

నల్లమల కొండల మధ్య ఉన్న ఫరహాబాద్ నుంచి చూస్తే పచ్చని నల్లమల అడవి ఓ చిత్రపటంలా కనిపిస్తుంది. ప్రశాంత వాతావరణం, చల్లని గాలులు సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తాయి.

**3. మల్లెలతీర్థం జలపాతం:**

పచ్చని అడవుల మధ్య రాతి గుట్టలపై నుంచి జాలువారే నీటి ధారలతో మల్లెలతీర్థం జలపాతం పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచుతుంది. జలపాతానికి వెళ్లే దారిలో నల్లమల ప్రకృతి దృశ్యాలు ప్రయాణానికే ప్రత్యేక అనుభూతిని జోడిస్తాయి.

**4. ఉమామహేశ్వరం - ప్రకృతి మధ్య ఆధ్యాత్మికత:**

దట్టమైన చెట్ల మధ్య కొలువైన ఉమామహేశ్వర క్షేత్రం ప్రకృతి, ఆధ్యాత్మికతల కలయిక. ఏడాది పొడవునా చల్లదనాన్ని కలిగించే ఈ క్షేత్రంలో రాళ్ల మధ్య నుంచి నిరంతరం ప్రవహించే నీటి ధారలు ప్రత్యేక ఆకర్షణ.

5. సోమశిల కృష్ణమ్మ ఒడిలో విహారం: శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో ఉన్న సోమశిల పచ్చని కొండలు, విస్తారమైన జలరాశి మధ్య ప్రశాంతమైన కేంద్రం. బోటు ప్రయాణం చేస్తూ జల దృశ్యాలను ఆస్వాదించడం మధురానుభూతి.

**పర్యాటక అభివృద్ధికి అవకాశం:**

తెలంగాణ పర్యాటక విధానం 2025 30లో 'నల్లమల సర్క్యూట్' కింద అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, ఫరహాబాద్, సలేశ్వరం, మల్లెలతీర్థం, మన్ననూర్, ఉమామహేశ్వరం తదితర ప్రాంతాలను ప్రస్తావించింది. పర్యాటకులు అటవీశాఖ నిబంధనలు, ప్లాస్టిక్ నియంత్రణ, వన్యప్రాణుల సంరక్షణ పాటిస్తూ ప్రకృతి సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉంది.



మల్లెల తీర్థం జలపాతం

# బాబా దర్శనం.. భక్తి, ముక్తి దాయకం

**ప్రముఖ సంఘ సేవకులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.....**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 26....**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధి లోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రంలో కొలువుదీరిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కి శిరిడి సాయిబాబా కు నేడు భద్రపరమాంసం పౌర్ణమి పుర స్కరించుకొని దేవతామూర్తులకు శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ గురు పీఠం చారిటబు ల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ ట్రస్ట్ సభ్యుల సమక్షంలో దేవతామూర్తుల కు అభిషేకం అర్చన సాయిబాబాకు మధ్యాహ్న హారతి తో పాటు అశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు శివకుమార్ గౌడ్ బాబా గురించి ఇలా వివరిస్తూ శ్రీ సాయిని దర్శించినంతనే ఎందరో శుభాలు పొందేవారు. రోగుల ఆరోగ్యా లు కుదుట పడేవి. బాబా చేతి స్పర్శతో వ్యాధులు పటాపంచలయ్యేవి. ఆ కంటి చూపు సోకితే చాలు వైక ల్యాలు ఎగిరి పోయేవి. బాబా వాక్కులు విన్నంతనే దు ర్గుణాలు మనసును విడిచిపెట్టి పారిపో యేవి. భక్తితో కోరినంతనే కోరికలు నెర వేరేవి. బాబా హస్తవాసితో అంధులకు చూపు, కుంటి వాళ్లకు నడక వచ్చేవి. బాబా కీర్తి నలుదిశలా వ్యాపించింది. షిరిడీ పవిత్ర పుణ్యక్షేత్రమైంది.

**ఆ మహిమలను వర్ణించతరం కాదు. బాబా మంచి వైద్యునిగా కూడా పేరొందారు. బాబా ఇచ్చే ఔషధాలు అమృతతుల్యం.**

బాబా 'దేవుడే సర్వాధికారి' అని నిత్యం స్మరిస్తూ ఎక్కువ సమయం ధుని వద్ద కూర్చుంటూ ఆత్మానుసంధానంలో మునిగి ఉండేవారు. ఒక్కోసారి స్నా నానికి కూడా లేచేవారు కాదు. తనకు దక్షిణ రూపంలో వచ్చిన మొత్తాన్ని తిరిగి భక్తులకే పంచిపెట్టేవారు. భక్తులు తమ అదృష్టాన్ని బట్టి యాభై, ఇరవై, పదిహేను రూపాయల చొప్పున బాబా నుంచి కానుకగా పొందేవారు. షిరిడీలో ని సమస్త దేవాలయాలు బాబా కృషితో ప్రాచుర్యంలోకి వచ్చాయి. గ్రామం లోని శని, గణపతి, పార్వతి, శంకర, గ్రామ దేవత, మారుతీ, ఖండోబా ఆలయా లకు బాబా స్వయంగా మరమ్మతులు చేయించారు.

శ్రీ సాయి గొప్పతనాన్ని, విశిష్టతను వర్ణించ సాధ్యం కాదు. ఎవరు మన స్ఫూర్తిగా బాబా పాదాలపై పడి భక్తితో కొలుస్తారో వారు ధన్యులవుతారు అని వివరించారు. భక్తులు చక్కగా విని బాబా గురించి చెప్పినంత సేపు ఆ శిరిడీ సాయిబాబా అనే మన కన్నుల ముందు తిరిగినట్లుచక్కగా వివరించారని వివ రించారని వారికి మా కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ అధికారిగా డా.వైద్యనాథ్

**ఝరాసంగం సెప్టెంబర్:26 (వుదయం ప్రతినిధి)**



జహీరాబాద్ డివిజన్ అధికారిగా నెల రోజుల క్రితం విధులు నిర్వహించిన బి క్షపతి బదిలీపై వెళ్లగా,వారి స్థానం లో ,సదాశివాపేట విత్తన క్షేత్రం సహాయక సంచాలకులు,గా విధులు పని చేసిన, డాక్టర్. డి.వైద్య నాథ్, సార్,గారు, ఈ రోజు జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ అధికారిగా,పదవి భాద్యతలు స్వీకరించ డం జరిగింది. జహీరాబాద్ మండలాల వ్యవసాయ అధికారులు,విస్తరణ అధి కారులు సన్మానించిఆహ్వానించారు.తా ను మాట్లాడుతూ జహీరాబాద్ డివిజన్ పరిధిలో వైవిద్య భరితమైన పంటలు సాగు చేస్తారని, ఇక్కడ రైతులు ఉత్సాహ వంతులని ఇక్కడ విధులు నిర్వర్తించడం సవాలుతోకూడుకున్నపని అయినప్పటి కీ, నేను నా వంతుగా రైతులకు సేవచే యుటకు ముందు ఉంటానని తెలపడం జరిగింది.

# నిజాంపేటలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేటమండల కేంద్రంలో శనివారం గ్రామ రజక కులస్తులు, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగు స్వామి ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగు స్వామి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికా రికంగా నిర్వహించడం హర్షణీయమ న్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వాన్ని కోరామని, ప్రస్తుత ప్రభుత్వాన్నికూడా అదే విధంగా కోరుతున్నామని తెలిపారు.

అలాగే అక్టోబర్ 5న మెదక్‌లో నిర్వహిం చనున్న భారీ బహిరంగ సభకు జిల్లా రజక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు బూరుగుపల్లి రాజు, మామిడాల లింగం, బాలయ్య, రాజయ్య, దుబ్బ రాజయ్య, బూరుగుపల్లి శివకుమార్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపిన ఎంపీ డాక్టర్. మల్లు రవి

**అచ్చంపేట, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**

కేరళ రాష్ట్రంలో ఎనిమిది సార్లు ఎమ్మె ల్యేగా, మంత్రిగా సేవలందించి ప్రజల గౌరవాన్ని పొందిన శ్రీ ఆర్యదాన్ మహ మ్మద్ పేరుతో అందజేసే ప్రతిష్టాత్మక పురస్కారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసేవకు లభించడం ప్రత్యేక గౌరవమని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, మహిళా సాధికారత, రైతుల సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా సాగుతు న్న ప్రజా పాలనకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్ర మశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



# తెలుగు టెలివిషన్ 24 క్రాఫ్ట్స్ తో ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ చర్చలు

**(వుదయం, హైదరాబాద్)**

ఆంధ్రప్రదేశ్ సినీ, టీవీ, నాటక రంగాల నంది అవార్డులకు సంబంధించి ఇటీవల ఏపీ ఎఫ్డిసి నుండి ప్రకటన వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. దీనికి సంబంధించి ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ గారు, ఎఫ్డిసి సభ్యులు బుర్ర సాయి మాధవ్ గారు, మీర్ గారు, టివి & ఓటీటీ సౌత్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు గారు, టీవీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నాని గారు, తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్ గారు, టీవీ రంగానికి చెందిన 24 క్రాఫ్ట్స్ వ్యక్తులతో చర్చలు జరపడం జరిగింది. ఈ చర్చలలో భరత్ భూషణ్ గారు గత కొన్ని సంవత్సరాలు గా నిలిచిపోయిన నంది అవార్డులను త్వరలోనే అందజేస్తామని తెలిపారు. 2017 నుండి 2024 వరకు ఉన్న అవార్డులను ఏ విధంగా ఇస్తారనే విష యాన్ని త్వరలో ప్రకటిస్తామని, 2025 సంవత్సరం నుండి నంది అవార్డులు ప్రతి సంవత్సరం ఇస్తామని ప్రకటిం చారు. అలాగే ఈ అవార్డుల ఫంక్షన్ తిరుపతిలో ఒక్క రోజులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సమక్షం లో నవంబర్ చివరిలో లేదా డిసెంబర్ మొదటి వారంలో అవార్డుల ఫంక్షన్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు భరత్ భూషణ్ తెలిపారు. అలాగే టీవీ రంగానికి సంబంధించిన పలు ప్రోగ్రా ములు లేదా షూటింగులు ఆంధ్రప్రదేశ్ లో జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. కేవలం కొంతవరకు మాత్రమే ఆంధ్రప్రదేశ్లో షూటింగ్ చేయడం కాకుండా వీలైనంత వరకు అధికంగా అక్కడ షూటింగ్ జరిగే విధంగా చూడాలని ఆయన టీవీ రంగం వారిని కోరారు.

ఈ సందర్భంగా టీవీ రంగం నుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మా ట్లాడుతూ టీవీ రంగానికి సంబంధించిన షూటింగులు ఆంధ్రప్రదేశ్లో తప్పకుండా చేస్తామని కానీ వారికి అక్కడ ప్రభుత్వం పూర్తి సహకారం అందేలా చూడాలని వారు ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ గారికి విన్నవించుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్లో తమకంటూ స్టూడియోస్



కోసం స్థలాన్ని, అలాగే జిల్లా లో స్థలాల ను కేటాయించాలని కోరారు. షూటింగ్ లో పర భాష వ్యక్తులను కూడా మితం చేస్తే ఇక్కడ ఆర్టిస్టులకు ఎటువంటి ఇబ్బంది కలగదని అదేవిధంగా టీవీ తో పాటు టీవీ మీడియా రంగంలో వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఆర్టిస్టుల ఆరోగ్యం కోసం ఇన్సూరెన్స్ లు, వీలైతే పెన్షన్లు కోరారు. షూటింగ్ జరుగు సమయంలో సబ్సిడీలు ఇచ్చేలా చూడాలని, ని ర్మాతలకు భారం లేకుండా తక్కువ ఖర్చులో షూటింగు పూర్తి చేసేందుకు సహాయంగా నిలవాలని కోరుకున్నారు. వారి కోరికలకు సానుకూలంగా ఏపీ ఎఫ్డిసి చైర్మన్ గారు స్పందిస్తూ దీనికి సంబంధించిన చర్చలు అన్నీ త్వరలో జరిపి తగిన నిర్ణయాలు తీసుకుంటామ ని, చిత్ర పరిశ్రమకు, టీవీ వారికి, నాటక రంగం వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని అన్నారు. ఇవి వెంటనే నిర్ణయం తీసుకునే అంశాలు కాదని, త్వరలోనే వీటికి సంబంధించి కమిటీలు వేసి ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్ల డిస్తామని తెలిపారు.

# సీతారామస్వామి దేవాలయంలో మహిళలకు చీరల పంపిణీ

**మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమం**

**నాగర్ కర్నూల్ రూరల్, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పుర స్కరించుకుని నిర్వహిస్తున్న నెలరోజుల సేవా కార్యక్రమాల్లో భాగంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని సీతారామస్వామి దేవాలయంలో శనివారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.వికసిత్ భారత్ సేవా సంకల్పం అభియాన్ నాగర్ కర్నూల్ టౌన్ కోకన్వీనర్, బీజేపీ టౌన్ ప్రధాన కార్యదర్శి వారధి శ్రీను పటేల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు.ఆలయాన్ని ప్రతిరోజూ పరిశు భ్రంగా ఉంచేందుకు సేవలందిస్తున్న మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని, దేశానికి మరింత సేవ లందించాలని ఆకాంక్షించారు. దేశాభి వృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రధాని మోదీ చేస్తున్న కృషిని నాయకులు కొని యాడారు.కార్యక్రమంలో మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లెకేడి లక్ష్మణ్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా నాయకురాలు చంద్రకళ, ప్రగతి గౌడ్, సరిత, టౌన్ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్, టౌన్ ప్రధాన కార్యదర్శి జగదీ శ్వర్ రెడ్డి, మాజీ టౌన్ ప్రధాన కార్యదర్శి కొండమూలి సైదులు, మాజీ టౌన్ ఉపా ధ్యక్షుడు పులమోని పర్వతాలు, చరణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవలను గ్రామీణ స్థాయికి చేర్చడమే లక్ష్యం

**-జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ఎస్. ప్రేమలత**

**కోయిలకొండ:**



న్యాయ సేవలను గ్రామీణ ప్రాంతాల ప్ర జలకు అందించడమే లక్ష్యమని జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ఎస్.ప్రేమలత అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు ఈరోజు తేదీ 26.09.2026 జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోయిలకొండ మండలం అయ్యవారి పల్లి గ్రామంలో ప్రజలకు న్యాయ అవ గాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ సర్వోన్నత న్యాయ స్థానం సూచనల మేరకు అయ్యవారిప ల్లి గ్రామాన్ని మెగా డ్రైవ్ కింద ఎంపిక చేసి న్యాయ సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నా రు. పేదలకు అందాల్సిన పథకాలు చట్ట పరంగా అందించేందుకు నెలరోజుల పాటు ఇంటింటి సర్వేలు నిర్వహించి నివేదికలు తయారు చేసి ఆయా ప్రభుత్వ శాఖలకు ప్రతిపాదనలు పంపించి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు కృషి చేయడం జరు గుతుందన్నారు. పేదరిక నిర్మూలనకు గ్రామంలో చేపట్టాల్సిన చర్యలను చట్ట పరంగా చేపట్టేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న సా మరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. విజయవంతమైన వైద్య శిబిరంజిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కోయిలకొండ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఎం ఎన్ జె ఆస్పత్రి డాక్టర్ల ద్వారా గ్రామస్తులు ఉచిత క్యాన్సర్ పరీక్షలను చేయించుకు న్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రి డాక్టర్ల ద్వారా వివిధ రకాల వైద్య చికిత్సలు, పరీక్షలు చేయించుకొని ఉచితంగా అందజేసిన మందులను తీసుకున్నారు. జిల్లా జడ్జి ఎన్.ప్రేమలత గారి చేతుల మీదుగా డాక్టర్స్ లకు అప్రిషియేషన్ సర్టిఫికెట్స్ అందజేసినారు మరియు యు డి ఐ డి కార్డ్స్, లేబర్ కార్డ్స్ అంద జేసినారు.ఈ కార్యక్రమంలో మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫ్యామిలీ కోర్టు ) జడ్జి ,శ్రీ పి.ఆంజనేయులు గారు, నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ మోహమ్మద్ ఆఫ్రోజ్ అక్తర్ గారు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ,మహబూ బ్ నగర్ జిల్లా కార్యదర్శి శ్రీమతి. డి .ఇందిరా గారు, ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రి డాక్టర్ కీర్తన, జిల్లా సంక్షేమ అధికారి జరిన బేగం, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, గ్రామ సర్పంచ్ వాగ్య రాము నాయక్, చైల్డ్ లైన్ ప్రతి నిధి చంద్రశేఖర్ మరియు పార లీగల్ వాలంటీర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తిరుగుబాటు జెండా ఎగరేసిన వీరనారి బిజినేపల్లిలో ఐలమ్మ జయంతి

**బిజినేపల్లి, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను బిజినేప ల్లి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వివిధ సంఘాల నాయకులు, రజక సంఘం సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నా రు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ.. దొరల నిరంకుశ పాలనను ధిక్కరించి, వెట్టిచాకిరీ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియా డారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చెరగని అధ్యాయమని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఐలమ్మ త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అణ గారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని గుర్తుచేశారు.

## మహిళా సర్పంచ్ అవమానంపై ఆర్ఎస్పీ ఆగ్రహం

**అచ్చంపేట, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**

వంగూరు మండలంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం పర్యటించారు. జాజాల గ్రామ సర్పంచ్ జిలకర కాశమ్మ ను మండల సర్వసభ్య సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వం శీకృష్ణ అవమానించిన ఘటన నేపథ్యం లో ఆమెను పరామర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఒక దళిత మహిళా సర్పంచ్ పట్ల ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు దారుణమని, ప్ర జాస్వామ్యంలో ఎన్నుకోబడిన ప్రతినిధు లను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండిపడ్డారు. సర్పంచ్ కాశ మ్మకు అండగా ఉంటామని, ఆమెకు జరిగిన అవమానాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

**దుందుభిలో ఇసుక అక్రమ తవ్వకాలు:** అనంతరం వంగూరు మండలం పోతిరెడ్డిపల్లి వద్ద దుందుభి నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకా



లను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రీచ్ లను ఏర్పాటు చేసి యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నా రని, దీనివల్ల పర్యావరణానికి, భూగర్భ జలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారు లు తక్షణమే స్పందించి అక్రమ ఇసుక దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిలకర కాశమ్మ, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నా కుటుంబమే కాదు సంగారెడ్డి ప్రజలందరూ నా ఖాందానే

**జగ్గారెడ్డి కుటుంబం అంటే జగ్గారెడ్డి భార్య, కూతురు, కొడుకే కాదు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే**

**సంగారెడ్డిలోని గణపతి నిమజ్జన వేడుకల్లో జగ్గారెడ్డి వ్యాఖ్యలు**

**సంగారెడ్డి ప్రజల పక్షాన రూ 21 లక్షలకు చైతన్య యువజన సంఘం లడ్డూ ను వేలం లో దక్కించుకున్న జగ్గారెడ్డి**

**సంగారెడ్డి వుదయం**

జగ్గారెడ్డి కుటుంబం అంటే జగ్గారెడ్డి భార్య , జగ్గారెడ్డి కొడుకు, జగ్గారెడ్డి కూతురు, జగ్గారెడ్డి కుటుంబ సభ్యులే కాదు.. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజ లందరూ జగ్గారెడ్డి ఖాందానే" అంటూ శుక్రవారం జరిగిన గణపతి నిమర్జనం వేడుకల్లో జగ్గారెడ్డి ఈ వ్యాఖ్యలు ప్రస్తా వించారు. సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన చైతన్య యువజన సంఘం వినాయక లడ్డూ వేలంలో ఆయన పాల్గొన్నారు. వేలం పాట లో రూ. 21 లక్షలకు లడ్డు ప్రసాదం దక్కిం చుకున్నారు. సంగారెడ్డి ప్రజలందరి తరపున ఈ వేలంపాట పాడానని పే ర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా తన ఆధ్వర్యంలో పండుగలు జరు గుతాయని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ప్రజలంతా ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడం తనకు మరింత ఆనందా న్నిచ్చిందని వెల్లడించారు. దాని వేలం పాటలు పొందిన లడ్డును అక్కడిక క్కడే అందరికీ తన కుటుంబ సభ్యుల ద్వారా పంచిపెట్టారు. కథ శుక్రవారం



సాయంత్రం నాలుగు గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు సంగారెడ్డి లో జరిగిన నిమజ్జన వేడుక లను పూర్తిస్థాయిలో పర్యవేక్షించారు. కింది బజార్ చెరువు వద్ద ఏర్పాటు చేసిన భారీ క్రేన్ల ద్వారా విగ్రహాలను నిమజ్జనం చేస్తుంటే అక్కడి పరిస్థితిని సమీక్షించారు. విగ్రహాల ఊరేగింపులో ప్రజలకు ఇబ్బంది కలగకుండా జగ్గా రెడ్డి స్వయంగా ఆటోలో, కాలినడకన తిరుగుతూ తననైన శైలిలో ట్రాఫిక్ ను నియంత్రించారు.



# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు సెప్టెంబర్ 26 వుదయం ప్రతినిధి :-**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి శనివారం ఆమె విగ్రహానికి పూ లమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడు తూ... తెలంగాణ భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు చిరస్మరణీయమని కొనియాడారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, వీరోచితంగా పోరాడి హక్కులను సాధించుకున్న ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.నాడు ఆమె చేసిన సేవలను, త్యాగాలను స్మ రించుకుంటూ, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్మన్ నీరజ భాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ పిఎసి ఎస్సి చైర్మన్ జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు పలువురు ప్రజాప్రతినిధు లు, స్థానిక నాయకులు, బిఆర్ఎస్/ కాంగ్రెస్ (స్థానిక పార్టీ) కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

# చెంచుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ఎస్టి కమిషన్ కు వినతి



**అచ్చంపేట, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**

మన్ననూరు ఐటీడీఏలో చెంచు సమస్య లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మన్ననూరు ఐటీడీఏలో శనివారం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఆధ్వర్యంలో సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా చెంచు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమ స్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధానంగా ఐటీడీఏలో రెగ్యుల ర్ సిబ్బంది నియామకం, ఉపాధి హామీ పనులు, సీఓఈ పీవీటీజీ కళాశాల సమస్య, చెంచు విద్యార్థుల విద్యా సమ స్యలు, వైద్య సదుపాయాలు, పోడు భూముల సమస్యలు, చెంచు ప్రజలకు ఉపాధి అవకాశాలు, తాగునీరు, రహ దారులు, ఇతర మౌలిక సదుపాయా లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు.చెంచు ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖలతో సమ న్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కమిషన్ ను కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆదివాసీ చెంచు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నిమ్మల శ్రీనివాసులు, కాట్రాజు మల్లయ్య, మాసయ్య, పవన్ కుమార్ తదితర చెంచు నాయకులు పాల్గొన్నారు.

# గణనాథుని లడ్డూ కైవసం

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేట మండల కేంద్రంలో పెద్ద పైడి రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి 11 రోజులపాటు ధూపదీప నైవేద్యాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం శనివారం గణనాథుని నిమజ్జన శోభా యాత్రను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో పెద్ద పైడి బాలమణి రా మకృష్ణారెడ్డి తమ్ముడు జూకంటి బాగా రెడ్డి రూ.26,900కు లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం నిర్వాహకు లు బాగారెడ్డిని శాలువాతో సన్మానించి లడ్డూను అందజేశారు. కార్యక్రమంలో భక్తులు, పరివార్ సభ్యులు, యువత పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**

నాగర్ కర్నూల్ మునిసిపాలిటీ పరిధి లోని నాగనూల్ లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి పూ లమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన ధైర్యసాహసాలను, ఆమె పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్య క్రమంలో వెంకట్ రాములు, సుదర్శన్ రావు, జాజాల రాములు, చాకలి సుంద రయ్య, మంతటి శ్రీను, సాకలి మహేష్, సాకలి శ్రీను, రజక సహకార సంఘం సభ్యులు, గ్రామస్థులు, యువకులు పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు.

# అథ్లెటిక్స్ సాంకేతిక అధికారిగా ఎడ్మ శ్రీను యాదవ్ ఎన్నిక

**అచ్చంపేట, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి అండర్14, 16, 18, 20, మెన్, ఉమెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలానికి చెందిన సీనియర్ క్రీడా కారుడు ఎడ్మ శ్రీను యాదవ్ సాంకేతిక అధికారిగా ఎన్నికయ్యారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సాంకేతిక అధికారిగా ఎంపిక చేసిన రాష్ట్ర టెక్నికల్ కమిటీకి, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సాంకేతిక అధికారిగా నియామకం పట్ల సీనియర్ క్రీడాకారులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# గోమాత మహత్యం ఆధ్యాత్మిక ప్రవచనం



* అక్టోబర్ 1న సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు కార్యక్రమం - అధ్యక్షులు బొమ్మిడి అశోక్ వెల్లడి

సూర్యాపేట సెప్టెంబర్ 26 వుదయం ప్రతినిధి

సూర్యాపేట సేవ మరియు ఆధ్యాత్మిక మిత్ర మండలి ఆధ్వర్యంలో అక్టోబర్ 1వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు సూర్యాపేట రవి మహల్ నందు ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గోమాత మహత్యంపై ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతుందని సూర్యాపేట సేవ మరియు ఆధ్యాత్మిక మిత్రమండలి అధ్యక్షులు బొమ్మిడి అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమం ఖచ్చితంగా సమయానికి ప్రారంభమవుతుందని, కాబట్టి పట్టణ ప్రజలు ముందుగానే సభా వేదికకు చేరుకోవాలని కోరారు. పైన హాలు నిండిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించబడదని, హాలు నిండిన తర్వాత కింద డైనింగ్ హాలు మరియు బయట ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా కార్యక్రమాన్ని వీక్షించవచ్చని చెప్పారు.చాగంటి కోటేశ్వరరావు ప్రసంగాలను ప్రత్యక్షంగా వీక్షించాలంటే ముందుగానే రావాలని, తర్వాత వచ్చి నిర్వాహకులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు.అత్యద్భుతమైనటువంటి ఆధ్యాత్మిక ప్రసంగము, గోమాత మీద మనం కనివిని ఎరుగని రీతిలో ఈ ప్రసంగం ఉండబోతుందని, కాబట్టి సూర్యాపేటలోని ఆధ్యాత్మికవేత్తలు, ప్రముఖులు ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.తాము అడగగానే రవి మహల్ ను ఉచితంగా అందిస్తున్న కర్నాటి రవికి మరియు ఏ3 యాడ్ ఏజెన్సీ ప్రసన్నకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట సేవ మరియు ఆధ్యాత్మిక మిత్రమండలి కార్యదర్శి వీరవల్లి విజయశంకర్, కోశాధికారి నూకల శైలేందర్, సభ్యులు కర్నాటి రవి, వాస చంద్రశేఖర్, గుండా సృజన్, బొమ్మిడి సంతోష్, ఇమ్మడి సందీప్, బేతు కిషోర్, కడుదుల రోహిత్, తూముల ప్రవీణ్, బొద్దు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిడిపిఓ సత్యవతి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం

సత్తుపల్లి సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)

వేంసూర్ గ్రామపంచాయతీలో వేంసూర్ 5 అంగన్వాడి కేంద్రాల్లో సత్తుపల్లి సిడిపిఓ బి సత్యవతి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లింగపాలెం గ్రామ సర్పంచ్ ఫక్రుద్దీన్ , ఉప సర్పంచ్ ఏడుకొండలు హాజరై మంచి పోషక ఆహారం పెట్టడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సత్యవతి మాట్లాడుతూ మనిషి జీవించటానికి తీసుకోవలసిన



టువంటి ఆహారం పోషక విలువలు కోల్పోకుండా వండే విధానం గురించి మరియు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తీసుకోవలసిన ఆహారం గురించి వివరించినారు తదుపరి గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించి వారికి తగు జాగ్రత్తలు సూచించారు. అదేవిధంగా ఏడుగురు పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కమల, స్కూల్ టీచర్ ,,గ్రామ పెద్దలు , తల్లులు, మరియు అంగన్వాడీ టీచర్లు , పుష్ప, సద్గుణ , శాంత మణి, రాజ్యలక్ష్మి, లక్ష్మి , జయమ్మ,గ్రామ పెద్దలు తల్లులు పాల్గొన్నారు.

# నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సేవా పక్షవాడ కార్యక్రమం

చింతకాని. సెప్టెంబర్ 26. (వుదయం ప్రతినిధి):

మండల పరిధిలోనే నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, మై భారత్. ఖమ్మం ఆధ్వర్యంలో నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ రోజు సేవా పక్షవాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మై భారత్. ఖమ్మం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు , జిల్లా యువజన అధికారి శ్రీ రాంబాబు



హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నవీన్ బాబు , యన్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ మల్లయ్య అంబటి శాంతయ్య , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో పాటు చింతకాని బొనకల్ అతిథులు మాట్లాడుతూ స్వచ్ఛమైన భారత్, వికసిత్ భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత, సామాజిక బాధ్యత, దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు.విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు.మై భారత్. ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది.

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

- మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

కామారెడ్డి, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):-

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం నాడు నైజాం భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తన హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ, ధైర్యం నేటి తరానికి, ప్రత్యేకించి మహిళా లోకానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ,ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు,సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, కౌన్సిలర్స్ మహేష్, టిపిఓ వినీత్, మేనేజర్ భాగ్యలక్ష్మి, ఆర్ ఐ సాయిలు, టిబిఓఎస్ సాయికిరణ్, మల్లికార్జున్, గంగభూషన్, ప్రశాంత్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు ఎస్పీ నివాళులు




సూర్యాపేట, సెప్టెంబర్ 26: వుదయం ప్రతినిధి

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ, ఐపీఎస్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప పోరాట యోధురాలని అన్నారు. సామాజిక అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం, జీవితంలో ఎదురైన ఎన్నో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్న తీరు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ గారి పోరాట పటిమ, ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్ఐ జానయ్య, ఫింగర్‌ప్రింట్స్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, ఆర్ఎస్ఐ అన్వర్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం



సత్తుపల్లి సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)

వేంసూరు: సేవా సంకల్పంలో భాగంగా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలను గ్రామస్తుల సమక్షంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చిన్నారుల తల్లిదండ్రుల తర్వాత వారి సంరక్షణ, పోషణతో పాటు పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కార్యకర్తలు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని అన్నారు. గ్రామస్తులతో కలిసి అంగన్వాడీ సిబ్బందిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల వీరంరాజు, జిల్లా బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పర్సా రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి యామవరపు అప్పారావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కిన్నెర మహేష్, ధూపాటి లచ్చిరాజు, మాజీ వార్డు సభ్యులు పర్సా లక్ష్మి, దారా రత్తయ్య, పిల్లి వెంకటేశ్వరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శం

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె 131వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ధైర్యంగా పోరాడిన వీరవనితగా చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, నిబద్ధత, పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.సామాజిక అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం ప్రజాస్వామ్య విలువలను, సమానత్వ భావనను మరింత బలోపేతం చేసేలా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, హక్కులు, గౌరవం కల్పించడమే చాకలి ఐలమ్మ ఆశయాలకు నిజమైన





నివాళి అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ సేవలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడంతో పాటు, ఆమె ఆశయాల సాధన దిశగా సమాజం ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై.గిరి, తహసీల్దార్ హిమబిందు, బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉప్ప ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి స్వామి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నీల నాగరాజు, సాప శివరాములు, కొత్తపల్లి మల్లయ్య, మహేశ్, రాజయ్య, శ్రీకాంత్, గణేష్, విఠల్, వినోద్, నాగభూషణం, టీఎన్జీవోస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, నరేష్, పవన్, స్వామి, సునీత, విజయశాంతి, శాంతయ్య, కృష్ణ ప్రసాద్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో భాషా నైపుణ్యాల పెంపు



దండేపల్లి: సెప్టెంబర్ 26 (వుదయం విలేకరి)

గూడెం, కన్నేపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం సెప్టెంబర్ ECCE డే పిల్లలలో'భాషా నైపుణ్యం'పెంపొందేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు భాషాభివృద్ధికి సంభాషణలు మరియు కథల ప్రాముఖ్యత భాషా వికాసం,సృజనాత్మకత పెరగడానికి వినడం, మాట్లాడడం మరియు కథలు చెప్పడం ఎంతగానో దోహదపడతాయని అన్నారు ఇంట్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం వారు అనుసరించాల్సిన పద్ధతులు రోజువారీ జీవితంలో పిల్లలతో రోజు కనీసం 10 నిమిషాలు మాట్లాడటం, చిన్న చిన్న కథలు చెప్పడం, వారి భావాలను ఓపికగా వినడం మరియు వారిని అభినందించడం ద్వారా పిల్లల్లో ఆలోచనా శక్తి, మరియు సృజనాత్మకత మెరుగవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుంచు నాగేష్,ఉప సర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపిటిసి ముత్తె నారాయణ,వార్డు సభ్యులు మహేష్,ఆకుల తిరుపతి,పల్లె దవాఖానా డాక్టర్ శ్రీ వాణి,ఎఎన్ఎం విజయ లక్ష్మీ,అంగన్వాడీ టీచర్స్ స్వరూప,సంధ్య, ఆయా మల్లవ్వ,ఆశా రాధ, తల్లులు పిల్లలు,కిశోర బాలికలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిఎం కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




మంచిర్యాల/ మందమర్రి / సెప్టెంబర్ 26(వుదయం ప్రతినిధ

మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. అన్యాయానికి ఎదిరించి ఆమె చూపిన ధైర్యం, ఆత్మవిశ్వాసం నేటి యువత, మహిళలకు ఆదర్శమన్నారు.కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, సీఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ కె. రవి, ఏరియా ఇంజనీర్ (ఈఅండ్ఎం) బాలాజీ భగవతి, ఏజీఎం (ఎఫ్అండ్ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, డీజీఎం (సర్వే) భూక్య దేశాయ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పీవో ఎం. కార్తీక్, డీవైఎఫ్ఎం (ఎఫ్అండ్ఏ) ఏ. సరిత, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ గీతికతో పాటు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం...

జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజా గౌడ్

జగిత్యాల సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజాగౌడ్ అన్నారు శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి రాజాగౌడ్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి రాజాగౌడ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా భూమి



కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు సమాజహితం కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తి వారి త్యాగాలు గొప్పతనం ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ అధికారి జయరాజ్ కలెక్టరేట్ ఏవో కిషన్ రజక సంఘ నాయకులు జిల్లా అధికారులు కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

దండేపల్లి: సెప్టెంబర్ 26 (వుదయం విలేకరి)

మండల కేంద్రము లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు రజక సంఘం మండల అధ్యక్షుడు పుట్టపాక తిరుపతి,ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి గడ్డం శ్రీనివాస్, మాజీ వైస్ యంపిపి ఆకుల రాజేందర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి సత్యం రావు,మాజీ యంపిటిసిలు ముత్తె రాజన్న,నెల్కి సుభాష్,మాజీ సర్పంచ్ అంబటిపెల్లి రవీందర్, బొమ్మెన మల్లేష్,మాల మహానాడు అధ్యక్షులు మ్యాద దయాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు కొల్లూరి రవికుమార్,పిట్టల తిరుపతి రజక సంఘం పట్టణ అధ్యక్షుడు అల్వాల సత్తయ్య,కట్కూరి గౌరయ్య,పుట్టపాక శ్రీనివాస్,కొడపర్తి గంగాధర్, దొమ్మాటి వెంకటేష్,తాడూరి రమేష్,గుండారపు రఘు, పుట్టపాక మహేందర్, నగేష్,రాజు,తేజ, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి...

జగిత్యాల సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)

గోదావరి పుష్కరాల సందర్భంగా టైర్-2 అండ్ 3లో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులు అమలయ్యేలా అవసరమైన కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య జిల్లా కలెక్టర్లను ఆదేశించారు ప్రతిపాదనలు పరిపాలనా ప్రక్రియలకే పరిమితం కాకుండా వీలైనంత త్వరగా పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభించి పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు శనివారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య కమిషనర్ హనుమంతరావుతో కలిసి సంబంధిత జిల్లా కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల కోసం టైర్-1,2,3లో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు ఇందుకోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేసి పనులు క్షేత్ర స్థాయిలో వెంటనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు భూసేకరణ కు సంబంధించి



ఆమోదం పొందిన ప్రతిపాదనల ప్రకారం పనులు ప్రారంభించాలని ఈ అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా అవసరమైన కార్మికులు నిర్మాణ సామగ్రిని ముందుగానే సమీకరించాలని ఆదేశించారు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పనుల్లో ప్రతి చిన్న అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని నాణ్యతతో పాటు నిర్ణీత సమయంలోగా పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు టెండర్లకు కాంట్రాక్టర్లు స్పందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు ఇంజనీరింగ్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అవసరమైతే స్థానిక ఎమ్మెల్యే మంత్రులతో కూడా సమన్వయం చేసుకొని పనులకు సంబంధించిన ప్రక్రియలో ఎలాంటి కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ప్రతి అంశాన్ని ముందుగానే పరిష్కరించుకొని పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు అభివృద్ధి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలను ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ టైర్-1,2,3లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ధర్మపురిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా కోటిలింగాల లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చే తేదీ 24 9 26 న శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇట్టి పనులు పురోగతి లో ఉన్నాయని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పనులు వేగవంతంగా చేయుటకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు అవసరమైన పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి రాజా గౌడ్ ఆర్డిఓ మధుసూదన్ వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ మహిళా శక్తిప్రతీక

పెద్దపల్లి, సెప్టెంబర్ -26 (వుదయం ప్రతినిధి)

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ బి .శ్రీరాములు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,,, చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఆత్మగౌరవానికి ప్రతీక అయిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పేదలు, మహిళల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు.



ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులర్పించారుదాదాపు 80 ఏళ్ల క్రితమే తెలంగాణ గడ్డపై దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటానికి జంగ్ సైరన్ మోగించారు. అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి, హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శం" అని కలెక్టర్ పేర్కొన్నారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఏం. రవీందర్, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి

జయంతి వేడుకల్లో మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి..

ముత్తారం, సెప్టెంబర్ 26(వుదయం ప్రతినిధ ):

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముత్తారం మాజీ ఎంపీపీ,లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి శనివారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి, ప్రజల కోసం ఆమె చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దిలీప్,వార్డు సభ్యులు సింధూర,స్రవంతి,కోమలత, రాజబాబు,ప్రసాద్, పంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఓటరు నమోదులో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలి



* అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించాలి: రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి

కోదాడ సెప్టెంబర్ 26 (వుదయం)

ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన నిర్వహించిన యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ భవ్యతో కలిసి శివచరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ఓటరు నమోదు నుంచి పోలింగ్ వరకు ప్రతి దశలో క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని శివచరణ్ రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టి నియామకాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గం, మండలం స్థాయిలో కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించడంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు ముందుండాలని, ఎన్నికల వరకు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో లీగల్ సెల్ చైర్మన్ గూడూరు నిఖిల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వెలిమినేటి సురేష్, మాధవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, టీపీసీసీ సెక్రటరీ నవీన్ ఆచారి, శక్తి సూపర్ షీ కొత్త విద్యారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య రెడ్డి, కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గ అధ్యక్షులు జావేద్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.మెగా జాబ్‌మేళా విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ.. ఈ నెల 19న కోదాడలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాను విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జాబ్‌మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసేందుకు యువజన కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా కృషి చేస్తాయని అజీమ్ తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు గ్రామ, మండల స్థాయిలో విస్తృతంగా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

# టెట్-2 ఫలితాల్లో భరత్ బాబు ప్రతిభ

విధులు నిర్వహిస్తూనే ఘన విజయం

మునగాల, సెప్టెంబర్ 26 (వుదయం):-



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇన్‌సర్వీస్ టెట్ 2 మ్యాథ్స్ అండ్ సైన్స్ అర్హత పరీక్ష ఫలితాల్లో మునగాల మండలానికి చెందిన ఉపాధ్యాయుడు వక్కంతుల భరత్ బాబు ప్రతిభ చాటారు. మునగాల మండల పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న ఆయన 150 మార్కులకు గాను 101 మార్కులు సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నారు.ఉపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అర్హత సాధించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో ఇన్‌సర్వీస్ టెట్ 2 పరీక్షకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలో విధులు నిర్వహిస్తూనే పరీక్షకు సన్నద్ధమై భరత్ బాబు సాధించిన మార్కులు ఆయన కృషి, పట్టుదలకు నిదర్శనమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.వక్కంతుల భరత్ బాబు 2002 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుడిగా ఎంపికై విద్యాబోధనలో కొనసాగుతున్నారు.సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ, మరోవైపు అర్హత పరీక్షలో మంచి మార్కులు సాధించడం పట్ల తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనను పలువురు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బుల్లెట్ ట్రైన్ పోరాటానికి నాయి బ్రాహ్మణుల అండ - 44వ రోజు దీక్షలో సంఘీభావం




* జిల్లా అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన నాయి బ్రాహ్మణ సంఘం - పోరాట కమిటీకి పూర్తి మద్దతు ప్రకటన

సూర్యాపేట సెప్టెంబర్ 26 వుదయం ప్రతినిధి

సూర్యాపేట జిల్లా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమానికి పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం బాసటగా నిలిచింది. అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో 44 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలకు శనివారం నాయి బ్రాహ్మణ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున హాజరై తమ సంపూర్ణ మద్దతు ప్రకటించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ... జిల్లా అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని, బుల్లెట్ ట్రైన్ సాధన అనేది కేవలం ఒక వర్గం సమస్య కాదని, యావత్ జిల్లా ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. సామాజిక సేవలో, జిల్లా అభివృద్ధి ఉద్యమాల్లో నాయి బ్రాహ్మణ సంఘం పోషిస్తున్న పాత్రను అఖిలపక్ష పోరాట కమిటీ నాయకులు కొనియాడారు. ముఖ్యంగా చిన్న వ్యాపారులు, చేతివృత్తిదారులైన తమ వర్గానికి ఎంతో మేలు జరుగుతుందని వారు ఆకాంక్షించారు. తమ సంఘం తరపున పోరాటానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.నాయి బ్రాహ్మణ సంఘం నాయకుల రాకతో శనివారం దీక్షా శిబిరంలో నూతన ఉత్సాహం నెలకొంది. దీక్షలో కూర్చున్న వారికి పూలదండలు వేసి వారికి ధైర్యం చెప్పారు. అఖిలపక్ష పోరాట కమిటీ సభ్యులు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, సభ్యులు, అఖిలపక్ష పోరాట కమిటీ నాయకులు, ఉద్యమకారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లు మృతి బాధాకరం బొల్లం మల్లయ్య యాదవ్




కోదాడ సెప్టెంబర్ 26 (వుదయం)

పట్టణంలోని 26వ వార్డు బీఆర్ఎస్ నాయకుడు కుక్కడపు వెంకటేశ్వర్లు మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ కోదాడ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు నివాసం వద్ద నిర్వహించిన సంతాప సభకు ఆయన హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు కల్మషం లేని వ్యక్తి అని, ఎవరిపైనా ద్వేషం, అసూయ లేకుండా పార్టీ కోసం ఎల్లప్పుడూ పనిచేసేవారని గుర్తుచేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ తరఫున పోటీ చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఎన్నికల సమయంలో బెదిరింపులు ఎదురైనా భయపడకుండా ధైర్యంగా నిలిచారని కొనియాడారు.లైబ్రేరియన్‌గా, కేఆర్ఆర్ కళాశాల, పబ్లిక్ క్లబ్‌లో సేవలందించి ప్రతి చోటా స్నేహశీలి, వివాదరహితుడిగా మంచి పేరు సంపాదించారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వెంకటేశ్వర్లు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):



ఆదిలాబాద్ పట్టణంతో పాటు ఉట్నూర్, ఇచ్చోడ తదితర ప్రాంతాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. 12 రోజుల పాటు పోలీసు సిబ్బంది అహర్నిశలు విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేశారని పేర్కొన్నారు.
పోలీసు శాఖతో పాటు విద్యుత్, మున్సిపాలిటీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖలు అందించిన సహకారం అభినందనీయమన్నారు.సివిల్, రిజర్వ్, హోంగార్డ్, స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ, తెలంగాణ స్పెషల్ పోలీస్ సిబ్బంది 12 రోజుల పాటు నిరంతరం విధులు నిర్వర్తించారని తెలిపారు. 100 మంది ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సైతం పోలీసులకు సహకరించి తమ వంతు పాత్ర పోషించారని అభినందించారు.చివరి రోజు పెన్‌గంగా వద్ద నిమజ్జన ప్రక్రియను ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, అదనపు ఎస్పీలు పి.మౌనిక, బి.సురేందర్‌రావు, డీఎస్పీ ఎం.వెంకట నర్సయ్యలతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. నిమజ్జన ప్రక్రియను వేగవంతం చేస్తూ సిబ్బందికి సూచనలు అందించారని పేర్కొన్నారు.గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ఎస్పీ అఖిల్ మహాజన్ ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మునగాల, సెప్టెంబర్ 26 (వుదయం):-

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 131వ జయంతి వేడుకలను మునగాల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్ దయాల్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. భూస్వామ్య దోపిడీ, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి, పేదలు, రైతు, అణగారిన వర్గాల హక్కుల కోసం నిలబడిన ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



మునగాల, సెప్టెంబర్ 26 (వుదయం):-

మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీతో పాటు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆరే సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని నాయకులు పేర్కొన్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ సరుకులు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యలక సత్తిరెడ్డి, మునగాల మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యలక శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు యలక కవిత రెడ్డి, రేషన్ డీలర్ సంజీవ రెడ్డి, జిల్లా నాయకులు యలక నరేందర్ రెడ్డి, మాధవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి



భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె పోరాటం స్ఫూర్తిదాయకం: కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. 1940-44 మధ్యకాలంలో విస్నూర్ ప్రాంతంలో దేశ్‌ముఖ్‌లు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడారని తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి మహిళల్లో ధైర్యం, పోరాట స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు.
మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, వారి ఆశయాలకు అనుగుణంగా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ పోరాటాలు, ఆశయాలను గుర్తించి ఆశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కారులు, బీసీ సంఘాల నాయకులు నేరెళ్ల రమేష్, అజిత్ కుమార్, కే. వంశీ, పి. కొండల్, పి. శంకర్, ఎన్. మల్లయ్య, ఎన్. మోహన్ రావు, కొదుమూరి సత్యనారాయణ, జి. సత్యనారాయణ తదితరులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి మహిళలకు ఆదర్శం

మునగాల, సెప్టెంబర్ 26:



స్వాతంత్ర్య సమరయోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం మునగాల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సరిత ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమెకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సరిత మాట్లాడుతూ, మహిళగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాట జీవితం నేటి తరానికి, ముఖ్యంగా మహిళలకు ఆదర్శనీయమన్నారు. ఆమె ధైర్యం, సాహసం, తెగువను ప్రతి మహిళా స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.సమాజంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు జరిగినప్పుడు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఐలమ్మ పోరాట స్ఫూర్తి ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు




కోదాడ సెప్టెంబర్ 26 (వుదయం)

తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి టీపీసీసీ ప్రతినిధి లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని బాబు, పారసీతయ్య, పిల్లుట్ల శ్రీను తదితర ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నాటి హైదరాబాద్ సంస్థానంలో కొనసాగిన నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట పటిమ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె సాగించిన పోరాటం ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో సాగిన ప్రజా ఉద్యమంలో ఐలమ్మ కీలకంగా పాల్గొన్నారని తెలిపారు. పాలకుర్తిలో విస్నూర్ రామచంద్రారెడ్డి వర్గం నుంచి ఎదురైన దౌర్జన్యాలకు, అణచివేతకు ఆమె ఏమాత్రం భయపడకుండా ఎదురొడ్డి నిలిచారని గుర్తుచేశారు. తన ప్రాణాలను, ఆస్తులను సైతం లెక్కచేయకుండా ప్రజల హక్కుల కోసం పోరాడారని అన్నారు.ఐలమ్మ తన ఇంటినే సంఘం కార్యకలాపాలకు వేదికగా మార్చి ఉద్యమానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. నిజాం పాలకుల నుంచి నిర్బంధం, చిత్రహింసలు ఎదురైనా ఆమె తన పోరాట పంథాను వీడలేదని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన తెగువ, పట్టుదల, ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.అందుకే నేటి ప్రభుత్వం ఆమె పోరాటానికి గుర్తింపుగా మహిళా విశ్వవిద్యాలయానికి.. ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయం గా నామ కరణం చేసింది. ఆమే పోరాటానికి గుర్తింపుగా వరంగల్ ఎకరంలో ఐలమ్మ ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని, ఆమె చిత్రపటాన్ని అసెంబ్లీలో ఏర్పాట చేయాలని డిమండ్ చేస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సట్టు ఎల్లయ్య, పిల్లుట్ల కృష్ణయ్య, పొనుగోడు కోటయ్య,డి ఎన్ స్వామి, గండారవు వీరయ్య, ఉల్లెందుల లింగయ్య, సతీష్, రమణ, తంగేళ్ల సురేష్, సట్టు శ్రీను, భూమా శ్రీను, గోపాలకృష్ణ, శివ, ప్రసాద్, వీరయ్య, ఆత్మూరి భాస్కర్, పెద్దారపు నాగేశ్వరావు, మొదలగున్నవారు పాల్గన్నారు .

# వీరనారి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం



మునగాల, సెప్టెంబర్ 26 (వుదయం):-

వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను మునగాల రజక సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు తంగెళ్ల నాగేశ్వరరావు నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తంగెళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచారని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తంగెళ్ల నాగేశ్వరరావు, తంగెళ్ల పాపారావు, తంగెళ్ల శివ, తంగెళ్ల వెంకన్న, తంగెళ్ల గోవిందు, తంగెళ్ల సాంబ, గరపాకుల నాగరాజు, తంగెళ్ల సందీప్, బ్యాటరీ వెంకటేశ్వర్లు, సిద్ధుల శ్రీనివాస్, తంగెళ్ల శ్రీను, తంగెళ్ల వెంకన్న (ఆటో) తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల పనులు వేగవంతం చేయాలి



* భూసేకరణ, టెండర్లలో జాప్యం లేకుండా పనులు ప్రారంభించాలి అన్ని శాఖలు సమన్వయంతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి: దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజ రామయ్యర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)

గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని చేపట్టిన టైర్2, టైర్3 అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో సమావేశంలో ఐడీఓసీలోని జిల్లా కలెక్టర్ శిబిర కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు.భూసేకరణ, టెండర్ల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టి, పూర్తయిన పనులను వెంటనే క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని శైలజ రామయ్యర్ సూచించారు. పుష్కరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలంలో గోదావరి పుష్కరాల కోసం చేపట్టిన పుష్కర ఘాట్లు, ఆలయాల అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. రహదారుల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధితో పాటు పుష్కరాలకు వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చేపడుతున్న చర్యలను వివరించారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అవసరమైన భూమిని సంబంధిత శాఖలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ, అన్ని శాఖల సమన్వయంతో గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని ఆయన వివరించారు.

# ఇన్ సర్వీస్ టెట్ 2లో ప్రతిభ చాటిన ఉపాధ్యాయుడు

150 మార్కులకు 101 మార్కులు సాధించిన వక్కంతుల భరత్ బాబు

మునగాల, సెప్టెంబర్ 26 (వుదయం):-



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇన్ సర్వీస్ టెట్ 2 అర్హత పరీక్ష ఫలితాల్లో మునగాల మండలానికి చెందిన ఉపాధ్యాయుడు వక్కంతుల భరత్ బాబు ప్రతిభ చాటారు. మునగాల మండల పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న వక్కంతుల భరత్ బాబు మ్యాథ్స్ అండ్ సైన్స్ విభాగంలో 150 మార్కులకు గాను 101 మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించారు.భరత్ బాబు నాన్‌మ్యాథ్స్ అభ్యర్థి అయినప్పటికీ మ్యాథ్స్ అండ్ సైన్స్ విభాగంలో 101 మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే పరీక్షకు సన్నద్ధమై ఈ ఫలితాన్ని సాధించడం ఆయన పట్టుదల, కృషి, నిబద్ధతకు నిదర్శనమని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.వక్కంతుల భరత్ బాబు 2002 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుడిగా నియమితులై అప్పటి నుంచి విద్యార్థులకు బోధనా సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం పదోన్నతులకు టెట్ అర్హత సాధించాల్సిన నేపథ్యంలో ఇన్ సర్వీస్ టెట్ పరీక్షకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ క్రమంలో వయస్సు, ఉద్యోగ బాధ్యతలను అధిగమించి పరీక్షకు సన్నద్ధమై మంచి మార్కులు సాధించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. భరత్ బాబు సాధించిన విజయంతో జగన్నాధపురం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# జాతీయ స్థాయి మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో జయ విద్యార్థుల సత్తా




కోదాడ సెప్టెంబర్ 26(వుదయం)

జాతీయస్థాయిలో నిర్వహించిన ఏఎంటీఐ (Association for Mathematics Teachers of India-Chennai) గణిత ఒలింపియాడ్‌లో జయ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొత్తం 16 మంది విద్యార్థులు రెండో స్థాయి పరీక్షకు అర్హత సాధించారు. ప్రైమరీ లెవల్‌లో ముగ్గురు, సబ్‌జూనియర్ లెవల్‌లో ఆరుగురు, జూనియర్ లెవల్‌లో ఏడుగురు విద్యార్థులు అర్హత పొందారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. గణితంపై ఆసక్తి పెంచుకుని భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కొక్కిరేణిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ



**మునగాల, సెప్టెంబర్ 26:**

కొక్కిరేణి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోటు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొక్కిరేణి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన పోటు అశోక్ కుమార్ దంపతులను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిమ్స్ బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేతల భరోసా

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



రిమ్స్ అగ్ని ప్రమాద ఘటనలో నవజాత శిశువును కోల్పోయిన బజార్‌హత్నూర్ మండలం శ్యామ్‌రావుగూడకు చెందిన హెర్మా ఇశ్రు-నాగుబాయి దంపతుల కుటుంబాన్ని డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపూరావు శనివారం పరామర్శించారు. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌తో కలిసి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా శిశువు మృతిపై వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విషాద సమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రిమ్స్ అగ్ని ప్రమాదంలో చిన్నారిని కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, బజార్‌హత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విట్టల్, మాజీ గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు అంకత్ రవి, బోథ్ యూత్ కాంగ్రెస్ నాయకుడు పోత రెడ్డి, మాజీ నెడిక్యాప్ డైరెక్టర్ భూమన్న, డీసీసీ కార్యదర్శి మేకల గంగకిషన్, కాంగ్రెస్ నాయకులు జంగు బాపు, మాణిక్, సల్మాన్, చాట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటం.. తరతరాలకు స్ఫూర్తిదాయకం

**ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



అన్యాయాన్ని ఎదిరించి హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం, పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా రిమ్స్ ఎదుట ఉన్న ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్.ఎస్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన శ్రీకాంత్‌రెడ్డి.. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి సోనియా, రజక సంఘం నాయకులు దత్తు, అధ్యక్షుడు కార్తీక్, మహిళా అధ్యక్షురాలు రమక్క, వేముల నాగరాజ్, సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటి కోసం కోటి కష్టాలు...



***వాగును సైతం లెక్కచేయకుండా విధులకు హాజరవుతున్న ఉద్యోగులు.. పొట్టకూటి కోసం గ్రామస్తులు***

*** తమ బాధను ఎమ్మెల్యే అర్థం చేసుకోవాలంటే ఆవేదన**

**జన్నారం, సెప్టెంబర్ 26 (వుదయం విలేఖరి)**

ప్రజలు రాకపోకలు కొనసాగించేందుకు ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు చేసి రోడ్డు మార్గాలు నిర్మిస్తుంటే. సరైన రోడ్డు మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి జన్నారం మండలంలోని లోతెర్ర, లక్ష్మీపూర్ గ్రామస్తులది.ఆ ఊర్లకు రాకపోకలు కొనసాగించాలంటే సాహసం చేస్తూ వాగును దాటాల్సిందే.. ఎన్ని ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మారవంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా గ్రామస్తులు జన్నారం మండల కేంద్రానికి రాకపోకలు కొనసాగించాలంటే కడెం కెనాల్ దాటుతూ రాత్రి పగలు అనే తేడా లేకుండా రావాల్సిందే. శనివారం రోజున ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వర్తించేందుకు వెళ్లగా అందులో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆరు నెలల వయసు ఉన్న చిన్న పాపను ఎత్తుకొని ప్రమాదకరంగా వాగు దాటుతూ విధులకు హాజరయ్యారు.అలాగే పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు,ఇతర ఉద్యోగులు సైతం కావున దాటుతూ వెళ్తున్నారు. అలాగే ఆయా గ్రామాల గ్రామస్తులు వైద్యం కోసమైనా, నిత్యవసర సరుకుల కోసమైనా, ఏ ఇతర పనుల కోసమైనా వాగును దాటుకుంటూ వెళ్లాల్సిందే. వర్షాకాలంలో అయితే వారి బాధలు వర్ణనాతీతం.ముఖ్యంగా యువకులు వాగును సైతం లెక్కచేయకుండా పొట్టకూటి కోసం మండల కేంద్రానికి ఉపాధి నిమిత్తం వెళ్తున్నారు.ఇప్పటికైనా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గిరిజనుల బాధ అర్థం చేసుకొని కడెం కెనాల్ పైన బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలంటూ లోతెర్ర సర్పంచ్ బోడ శంకర్,ఉప సర్పంచ్ మండాడి నానేశ్వర్,గ్రామస్తులు కోరారు.

# రిమ్స్ బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలి



**– ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**

రిమ్స్‌ను మరింత పటిష్టం చేసి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది సమిష్టి భాగస్వామ్యంతో అంకితభావంతో పని చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. రిమ్స్‌లో చోటుచేసుకున్న పసికందుల మరణాల ఘటనను ఒక దుర్ఘటనగా పేర్కొంటూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.శనివారం రిమ్స్ ఆడిటోరియంలో డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌తో కలిసి ఎమ్మెల్యే వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని సమస్యలు, వైద్య సేవల నిర్వహణ, అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. అగ్ని ప్రమాద సమయంలో ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రాణనష్టం మరింత పెరగకుండా కృషి చేసిన పలువురు వైద్యులు, సిబ్బందిని సత్కరించి అభినందించారు.రిమ్స్‌కు వచ్చే వారిలో అధిక శాతం నిరుపేద రోగులేనని, వారికి మానవీయ దృక్పథంతో వైద్య సేవలు అందించాలని పాయల్ శంకర్ సూచించారు. గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల స్థాయిలో రిమ్స్‌లోనూ రోగుల తాకిడి ఉందని, అందుకు అనుగుణంగా పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించడంతో పాటు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం దాదాపు రూ.180 కోట్లతో అంచనాలు రూపొందించినట్లు తెలిపారు.అనంతరం రిమ్స్ ఆవరణలోని మెడికల్ షాపులను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. మందుల కొనుగోలుకు వచ్చిన రోగుల సహాయకులతో మాట్లాడి రిమ్స్‌లో మందులు అందుతున్నాయా, బయట మెడికల్ షాపుల్లో ఎందుకు కొనుగోలు చేయాల్సి వస్తోందన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రితో జరిగే సమీక్షలో రిమ్స్‌లోని సమస్యలు, కల్పించాల్సిన సౌకర్యాలను వివరించనున్నట్లు పాయల్ శంకర్ తెలిపారు. వైద్య కళాశాల, హాస్టల్, మెడికోల సమస్యలను సైతం సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. రిమ్స్‌ను పూర్తి స్థాయిలో గాడిన పెట్టేలా కృతనిశ్చయంతో ముందుకు సాగుతామని వెల్లడించారు.

# ఐలమ్మ పోరాటం సామాజిక చైతన్యానికి స్ఫూర్తి

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



నిజాం సర్కార్, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం సామాజిక చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఐలమ్మ చూపిన ధైర్యంతో ప్రతి ఒక్కరూ జీవితంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఆదిలాబాద్‌లో అధికారికంగా నిర్వహించారు. కలెక్టర్ రాజర్షిషాతో కలిసి ఎమ్మెల్యే పాయల్ శంకర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రజక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన మాట్లాడారు. సామాజికంగా వెనుకబడిన రజక వర్గానికి చెందిన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రజకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఐలమ్మ చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆమె పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

# ఐలమ్మ పోరాటం.. అణగారిన వర్గాలకు స్ఫూర్తి

**– కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం రజాకార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి కొనియాడారు. ఆమె జయంతిని పురస్కరించుకుని శనివారం రిమ్స్ సమీపంలోని ఐలమ్మ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చూపిన ధైర్యం, పట్టుదల నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్‌రావు, నాయకులు శాంతన్‌రావు, కొండా గంగాధర్, రఫీక్, విట్టల్‌రెడ్డి, షకీల్, సంటెన్న, ప్రభాకర్, సాహెబ్‌రావు, భోరజ్ మండల నాయకులు బత్తుల శ్రీనివాస్, దీపక్‌రావు, ప్రకాశ్, అశోక్, నారాయణ, రాజన్న, రజక సంఘం నాయకులు చిక్కాల దత్తు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా వెంటనే భోజనం సరఫరా చేయాలి

**జన్నారం, సెప్టెంబర్ 26 (వుదయం విలేఖరి)**



జన్నారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సెంట్రల్ కిచెన్ ద్వారా భోజనం సరఫరా చేయాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రాంప్రసాద్ డిమాండ్ చేశారు.శనివారం రోజున మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు వారు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా విద్యార్థుల పట్ల వివక్షకు తావులేకుండా భోజనాన్ని వెంటనే సరఫరా చేయాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విద్యార్థులకు టిఫిన్ మరియు మధ్యాహ్న భోజనం సరఫరా చేయడానికి ప్రారంభించిన సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా దాదాపు 50 వేల మంది విద్యార్థులకు భోజనం సరఫరా చేసే అవకాశం ఉన్నప్పటికీ, జన్నారం మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఇప్పటివరకు ఈ సదుపాయం ఎందుకు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. జిల్లాకు చెందిన ఇతర ప్రాంతాలతో పాటు పక్క జిల్లాలైన పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు ఈ కిచెన్ ద్వారానే ఉదయం సాయంత్రం ఆహారాన్ని సరఫరా చేస్తుందని, సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రారంభమై దాదాపు నెల రోజులు గడుస్తున్న ఇక్కడి విద్యార్థులపై ఎందుకు ఈ వివక్ష అని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న దండేపల్లి మండలం వరకు కూడా టిఫిన్స్ మరియు మధ్యాహ్నం భోజనాన్ని సరఫరా చేస్తూ పక్కనే ఉన్న జన్నారం మండలాన్ని మాత్రం విస్మరించడం సరైన పద్ధతి కాదని, వెంటనే ఆలస్యం లేకుండా మండలంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా రెండు పూటలా ఆహారాన్ని సరఫరా చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆకలితో చదువులు కొనసాగించొద్దని ఉద్దేశంతో ప్రభుత్వం రెండు పూటలా విద్యార్థుల కడుపు నింపడానికి ఈ పథకాన్ని అమలు చేస్తుందని కానీ దానికి భిన్నంగా జన్నారం మండలంలోని విద్యార్థుల పట్ల వివక్షకు తావు లేకుండా సమానమైన భోజనం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఈ విషయాన్ని అధికారులు విస్మరించి విద్యార్థులకు అన్యాయం చేస్తే వారి పక్షాన ఎన్ ఎస్ ఎఫ్ పోరాడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎఫ్ మండల నాయకులు కార్తీక్, మహేష్, సాయి కృష్ణ, అభి, విద్యార్థులు పాల్గొన్నారు

# అల్లం కుంటను పరిరక్షించాలని కోరుతూ వంటావార్పు



**జన్నారం, సెప్టెంబర్ 26 (వుదయం విలేఖరి)**

జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలో గల అల్లం కుంటను పరిరక్షించాలని కోరుతూ చేస్తున్న దీక్ష శనివారంకు ఆరవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా రేండ్లగూడ గ్రామ ప్రధాన రహదారిపై అల్లం కుంట పరిరక్షణ సమితి సభ్యులు రాస్తారోకో నిర్వహించి వంటావార్పు కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబ్జాకు గురైన చెరువును గ్రామస్తులకు వెంటనే అప్పగించాలని, తమ గ్రామంలోని అల్లం వారి చెరువు ఇంతకుముందు ఎలా ఉండెనో ఇప్పుడు కూడా అలాగే కావాలంటూ, చెరువును కబ్జా చేయడంతో నీటి వనరులు లేక వ్యవసాయం, ఇతర పనులకు ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అల్లం కుంట పరిరక్షణ సమితి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది.

**--రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలీ**

**జన్నారం, సెప్టెంబర్ 26 (వుదయం విలేఖరి)**



పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందాన్ని జన్నారం రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలీ అన్నారు. మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలను పరిశీలించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, వాతావరణం కాలుష్యం కాకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇళ్లలో మొక్కలు నాటుకొని అడవుల రక్షణ కోసం ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా సెన్సిటివ్ జోన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి శశేషారాం, బీట్ అధికారులు రాజేశ్వర్, రవి, పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇన్చార్జి తిరుపతి తదితరులు ఉన్నారు

# వినాయక శోభాయాత్ర ఘటనపై సమగ్ర విచారణ జరపాలి



**– ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):!**

వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు ఎదుర్కొన్న ఇబ్బందులపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. శోభాయాత్ర సందర్భంగా నిమజ్జనం త్వరగా పూర్తి చేయాలంటూ పోలీసులు ఒత్తిడి తీసుకొచ్చారని, కొన్ని బ్యాండ్లను ధ్వంసం చేసినట్లు నిర్వాహకులు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు.ఈ పరిణామాలపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు న్యాయం కోరుతూ అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్డుపై నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ అక్కడికి చేరుకుని కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి సమగ్రంగా విచారణ జరిపిస్తామని, వాస్తవాలు వెలుగులోకి వచ్చిన అనంతరం తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ.. ప్రజల విశ్వాసాలు, సంప్రదాయాలకు అనుగుణంగా హిందూ పండుగలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సహకరించాలని కోరారు. పండుగల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడటంతో పాటు భక్తుల మనోభావాలను గౌరవించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలు సజావుగా జరిగేలా అధికారులు నిర్వాహకులకు సహకరించాలని సూచించారు.

# కాంగ్రెస్ ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ కోఆర్డినేటర్‌గా డేరా కృష్ణారెడ్డి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల (ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్) కోఆర్డినేటర్‌గా ఇచ్చోడ మండలం బోరిగామకు చెందిన డేరా కృష్ణారెడ్డిని నియమించినట్లు డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ తెలిపారు. ఏఐసీసీ, టీపీసీసీ సూచనల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు.జిల్లాలోని కాంగ్రెస్ అనుబంధ విభాగాలను సమన్వయం చేస్తూ వాటి కార్యకలాపాలను మరింత చురుగ్గా నిర్వహించే బాధ్యతలను కృష్ణారెడ్డికి అప్పగించినట్లు నరేష్ జాదవ్ తెలిపారు. అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.పార్టీ విధానాలతో పాటు ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. కృష్ణారెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అనుబంధ విభాగాలను బలోపేతం చేస్తారని ఆకాంక్షించారు.కృష్ణారెడ్డి నియామకం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**



న్యూ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన బండి అశోక్, సరిత దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని సందర్శించి దంపతులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను సందర్శించిన భోపాల్ విద్యార్థులు



**జన్నారం, సెప్టెంబర్ 26 (వుదయం విలేఖరి)**

జన్నారం అటవీ డివిజన్ లోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్ మెంట్, భోపాల్, మధ్యప్రదేశ్ కు చెందిన విద్యార్థులు శుక్రవారం సందర్శించారు.వీరు పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, కేరళ, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందినవారు .ఈ సందర్భంగా విద్యార్థులు కవ్వాల్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియాలో అమలు చేస్తున్న అటవీ మరియు వన్యప్రాణుల నివాస ప్రాంతాలు ,నీటి కుంటల నిర్వహణ, అటవీ మరియు వన్యప్రాణుల సంరక్షణ, రక్షణ చర్యల గురించి అటవీ శాఖ అధికారుల అవగాహన కల్పించారు.అలాగే వివిధ మొక్కలు, జంతు జాతులు,అడవిలోని జీవ వైవిధ్యం గురించి మరియు అటవీ, వన్యప్రాణుల నిర్వహణ గురించి తెలుసుకున్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లోని బైసన్ కుంటఖుల కోసం చేపడుతున్న నీటి వనరుల నిర్వహణ చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అటవీ నిర్వహణ, వన్యప్రాణుల సంరక్షణ మరియు క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న రక్షణ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి అటవీ భూమి ఆక్రమణలు, అక్రమ కలప రవాణా, అటవీ జంతువుల వేట మరియు వివిధ రకాల అటవీ నేరాల గురించి సమస్యల అధిగమించుట కొరకు తీసుకొనే చర్యల గురించి ఎఫ్ డి ఓ రామ్మోహన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జన్నారం రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలి,డిప్యూటీ రేంజ్ అధికారి కుమ్మరి మమత, సెక్షన్ అధికారి ఎం.శంకర్, బీట్ అధికారులు రవి నాయక్,జె. సంతోష్, మహేష్ ఉన్నారు.

# హైమన్ డార్ఫ్ లైబ్రరీలో వసతులు కల్పించాలి



– బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**

ఉట్నూర్ పట్టణంలోని కొమరం భీమ్ ప్రాంగణంలో ఉన్న హైమన్ డార్ఫ్ లైబ్రరీలో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అవసరమైన కనీస వసతులు కల్పించాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ కోరారు. ఈ మేరకు బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ఐటీడీఏ పీఓ మంద మకరందను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రతిరోజు 100 మందికిపైగా విద్యార్థులు, నిరుద్యోగ యువత లైబ్రరీని వినియోగించుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం రోజువారీ న్యూస్ పేపర్లు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, ఫ్యాన్లు, సరిపడా కుర్చీలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. అలాగే మరుగుదొడ్లకు తలుపులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గతంలో లైబ్రరీలో మధ్యాహ్న భోజన సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం అది కూడా అందుబాటులో లేదని ధరణి రాజేష్ పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని లైబ్రరీలో మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరారు. దీనిపై పీఓ మంద మకరంద్ సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శనీయం..



ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్,
**నారాయణఖేడ్ సెప్టెంబర్ 26(వుదయం)**

నాటి భూస్వాములను ఎదిరించి ధిక్కార స్వరాన్ని.. నాటి పట్లాల పరిధిలో న్యాయ స్థానంలో పోరాడి గెలిచిన ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమని ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేశ్ షెట్కర్ అన్నారు. ఈసందర్భంగా ఖేడ్ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో పాల్గొని విగ్రహాని పువ్వుల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంయుక్తంగా మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం గడిల పాలనపై తిరుగుబాటు చేసి తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి చరిత్ర నా దీరవనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరిలో చైతన్యాన్ని నింపుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఐలమ్మ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా సాగుతున్న, అస్వస్థ పాలనా రాజకీయ పరిస్థితుల్లో ఆమె ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి, ప్రదర్శించిన రాజ్య తెగువ నేటి యువతకు అనుసరణీయమని పేర్కొన్నారు. శాంతియుత పంథాలో తాను ప్రారంభించిన మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఐలమ్మ అందించిన పోరాట ప్రేరణ ఇమిడి ఉందని తెలిపారు. చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చాటేలా.. బీఆర్ఎస్ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయాన్ని తీసుకువచ్చామని అన్నారు.

# రూ.2.58 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం...

**జహీరాబాద్ లో మౌలిక వసతులకు కొత్త ఊపు**



**జహీరాబాద్ సెప్టెంబర్ 26:(వుదయం )**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జహీరాబాద్ అభివృద్ధియే ధ్యేయంగా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ. 2.58 కోట్ల అంచనా వ్యాయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ టౌన్ *డెవలప్మెంట్ ఫండ్* ద్వారా వార్డులు 3, 6,12,15,16,17, 22, 27, 28, 33లో ఈ అభివృద్ధి పనులను చేపడుతున్నారు. *ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డా. ఏ. చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. సిద్ధం. ఉజ్వల్ రెడ్డి* కలిసి వివిధ పనులకు, పలు వార్డులో శంకుస్థాపన చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించడంతో స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలవకుండా సిసి డ్రైన్ల నిర్మాణం చేపట్టడం ద్వారా పారిశుద్ధ్య సమస్యలకు కొంత మేర పరిష్కారం లభించే అవకాశం ఉంది. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక వసతులు పట్టణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు సూచించారు.రూ. 2.58 కోట్లతో చేపడుతున్న ఈ పనులు పూర్తయితే ఆయా వార్డుల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడడంతో పాటు, మురుగునీటి పారుదల వ్యవస్థ బలోపేతం కానుంది. దీంతో స్థానిక నివాసితులకు రాకపోకలు, పారిశుద్ధ్యం పరంగా ప్రయోజనం కలగనుంది.

ఈ సందర్భంగా *మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ,* పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి ప్రభాకర్, సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు కండెం నరసింహులు, మున్సిపల్ డి ఈ మహేష్, ఏఈ వెంకటేష్, ఖాజా, కౌన్సిలర్లు జహంగీర్, రంగా అరుణ్ కుమార్, జానా భాయ్, శ్రీధర్ రెడ్డి, జమీలుద్దీన్, అక్రమ్, నిజాముద్దీన్, అతిక్ హక్కాని, జావీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలి.

ఎంపీ, ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 26 (వుదయం)**

మహిళల్లో స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు సంయుక్తంగా అన్నారు. నారాయణఖేడ్ పట్టణ పరిధిలోని బాలా సదానం వేదికగా మైనార్టీ మహిళలకు ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొని మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం సంయుక్తంగా మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వలాభంన కల్పించడం స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు అండగా నిల్వాలన్నారు. కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకొని మహిళలు ఇంటి వద్దనే ఉపాధి పొందుతూ తమ కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఆరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వినోద్ పాటిల్ ఆత్మ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# టెక్ మహీంద్రా కార్పొరేట్ పాలనపై విజిల్‌బ్లోయర్ల ప్రశ్న

విజిల్‌బ్లోయర్ ఫిర్యాదులపై స్వతంత్ర ఫోరెన్సిక్ ఆడిట్‌కు డిమాండ్

**ముషీరాబాద్, సెప్టెంబర్ 26(వుదయం)**

కార్పొరేట్ నైతికత, పారదర్శక పాలన, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించే టెక్ మహీంద్రా సంస్థలో క్షేత్రస్థాయిలో మాత్రం ఇందుకు విరుద్ధమైన పరిస్థితులు నెలకొన్నాయని AIITEU ప్రతినిధులు ఆరోపించారు. సంస్థలో ఉద్యోగుల ఫిర్యాదుల నిర్వహణ, విజిల్‌బ్లోయర్ రక్షణ, విదేశీ నియామకాలు, వీసా విధానాలు, ఉద్యోగులపై ఒత్తిళ్లకు సంబంధించి పలు తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు.సంస్థలో జరిగినట్లు చెబుతున్న వివిధ పరిణామాలపై అధికారికంగా ఫిర్యాదులు సమర్పించామని, SEBI, SFIO, MCA, ROC, ICSI వంటి సంబంధిత సంస్థల దృష్టికి అంశాలను తీసుకెళ్లామని AIITEU ప్రతినిధులు తెలిపారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.విజిల్‌బ్లోయర్ ఫిర్యాదుల గోప్యతపై ప్రశ్నలుకంపెనీ అంతర్గతంగా దాఖలైన విజిల్‌బ్లోయర్ ఫిర్యాదుల గోప్యత కాపాడబడలేదని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. కార్పొరేట్ అంబుడ్స్‌మన్ కార్యాలయానికి సమర్పించిన ఫిర్యాదు సంబంధిత HR విభాగానికి చేరడం, అనంతరం ఫిర్యాదుదారుడిపై ఒత్తిడి పెరిగిందని వారు పేర్కొన్నారు.విజిల్‌బ్లోయర్ వ్యవస్థ ఉద్దేశమే ఉద్యోగులు భయపడకుండా అక్రమాలు, అవకతవకలు, పాలనా లోపాలను నివేదించేలా రక్షణ కల్పించడమేనని, ఫిర్యాదు చేసిన వ్యక్తిపైనే ప్రతీకార చర్యలు జరిగితే వ్యవస్థపై ఉద్యోగుల్లో నమ్మకం ఎలా ఉంటుందని వారు ప్రశ్నించారు.ఉద్యోగులపై ఒత్తిళ్లు.. రాజీనామాల ఆరోపణలులేబర్ విభాగం ముందు వివాదం పెండింగ్‌లో ఉన్న సమయంలోనే ఉద్యోగిపై ఆర్థిక, ఉద్యోగపరమైన ఒత్తిడి తెచ్చి రాజీనామా చేయించారని ఒక కేసులో ఆరోపణలు ఉన్నాయని ప్రతినిధులు తెలిపారు. ఈ వ్యవహారంపై సంబంధిత కార్మిక చట్టాల ప్రకారం సమగ్ర విచారణ జరపాలని వారు కోరారు.అలాగే ఉద్యోగులు తమ ప్రాజెక్టుల్లో ఉన్న సమస్యలు, నిర్వహణలోని లోపాలను విజిల్‌బ్లోయర్ మార్గంలో యాజమాన్యానికి తెలియజేసిన తర్వాత వారిపై ప్రతికూల చర్యలు తీసుకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయని తెలిపారు.రోహన్ అబ్రహం మృతి ఘటనపై సమగ్ర విచారణకు డిమాండ్రోహన్ అబ్రహం అనే ఉద్యోగి సంస్థలో చేరిన కొద్దికాలానికే తన చుట్టూ జరుగుతున్న పరిణామాలపై యాజమాన్యానికి ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. అనంతరం ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని వారు ఆరోపించారు.ఈ ఘటనకు సంబంధించి ఎవరి పాత్ర ఏ మేరకు ఉందో నిర్ధారించేందుకు స్వతంత్ర దర్యాప్తు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగి మరణాన్ని సంస్థపై ఆరోపణలకు నేరుగా ఆధారంగా పరిగణించకుండా, అందుబాటులో ఉన్న ఈమెయిల్స్, కమ్యూనికేషన్ రికార్డులు, అంతర్గత ఫిర్యాదులు, ఉద్యోగ సంబంధిత పత్రాలను దర్యాప్తు సంస్థలు పరిశీలించాలని కోరారు.ాావన ఉద్యోగ వ్యవహారంపైనా వివరణ కోరాలిభావన అనే ఉద్యోగికి సంబంధించి ఒక దశలో టర్మినేషన్‌కు సంబంధించిన ఈమెయిల్ పంపినట్లు, అనంతరం ఆమె నిరసన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఉద్యోగంలో కొనసాగుతున్నట్లు సంస్థ వైపు నుంచి సమాచారం వచ్చినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. ఒకే ఉద్యోగి విషయంలో పరస్పర విరుద్ధమైన సమాచారంపై యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని వారు కోరారు.విదేశీ వీసా విధానాలపై తీవ్ర ఆరోపణలు2012 నుంచి 2024 వరకు వివిధ దశల్లో ఉద్యోగులను యూరప్‌లో పూర్తి స్థాయి ప్రాజెక్టు పనులకు Schengen TypeC బిజినెస్ వీసాలపై పంపినట్లు ఆరోపణలు ఉన్నాయని AIITEU ప్రతినిధులు తెలిపారు. బిజినెస్ వీసా పరిధి, వాస్తవంగా నిర్వహించిన పనుల స్వభావం, సంబంధిత దేశాల ఇమ్మిగ్రేషన్ నిబంధనలకు అనుగుణత వంటి అంశాలపై స్వతంత్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు.ఈ ఆరోపణలు నిజమా కాదా అన్నది సంబంధిత దేశాల ఇమ్మిగ్రేషన్ అధికారులు, కంపెనీ రికార్డులు, వీసా దరఖాస్తులు, ప్రయాణ వివరాలు, ప్రాజెక్టు కేటాయింపులు, కమ్యూనికేషన్ లాగ్‌ల ఆధారంగా తేల్చాలని కోరారు. పీవీ హరీష్ వ్యవహారంపైనా ఆరోపణలుపీవీ హరీష్ పలు సందర్భాల్లో ప్రాజెక్టుల్లో ఎదురైన సమస్యలు, లోపాలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, అనంతరం తనను లక్ష్యంగా చేసుకున్నారని ప్రతినిధులు ఆరోపించారు. మేనేజర్లు తమ అధికారాన్ని ఉపయోగించి ఉద్యోగులను టర్మినేట్ చేయగలమంటూ బెదిరింపులకు పాల్పడ్డారని, హరీష్‌కు కొత్త ప్రాజెక్టులు రాకుండా చేసి చివరకు రాజీనామా చేసే పరిస్థితి కల్పించారని వారు పేర్కొన్నారు.ఈ ఆరోపణలపై అంతర్గత కమ్యూనికేషన్, ప్రాజెక్ట్ కేటాయింపు రికార్డులు, పనితీరు అంచనాలు, విజిల్‌బ్లోయర్ ఫిర్యాదులను పరిశీలించాలని డిమాండ్ చేశారు.బోర్డు వెంటనే స్వతంత్ర ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలిసంస్థ బోర్డు తన సొంత సర్వర్లు, ఈమెయిల్ కమ్యూనికేషన్లు, HR రికార్డులు, వీసా సెల్ డేటా, ప్రాజెక్ట్ కేటాయింపులు, ఉద్యోగుల ఫిర్యాదులు, అంబుడ్స్‌మన్ రికార్డులపై స్వతంత్ర ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని AIITEU డిమాండ్ చేసింది.ఆడిట్‌ను సంస్థ అం



తర్గత వ్యవస్థకు మాత్రమే పరిమితం చేయకుండా, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణలో నిర్వహించి, వాస్తవాలను వాటాదారులకు మరియు సంబంధిత నియంత్రణ సంస్థలకు వెల్లడించాలని కోరింది.AI పేరుతో ఉద్యోగాల కోతపై ప్రభుత్వ జోక్యానికి డిమాండ్ఇదే సమయంలో ఐటీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగాలపై దాని ప్రభావాన్ని ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించాలని AIITEU కోరింది. SEZలు, వివిధ ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, మౌలిక సదుపాయాల ద్వారా ఐటీ రంగానికి ప్రభుత్వం కల్పించిన ప్రయోజనాల ప్రధాన ఉద్దేశాల్లో ఉద్యోగ కల్పన కూడా ఒకటని, AI ఆధారిత ఆటోమేషన్ పేరుతో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను తగ్గిస్తే దాని సామాజిక, ఆర్థిక ప్రభావాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.AI ద్వారా ఉత్పాదకత, లాభాలు పెరిగే సమయంలో ఉద్యోగాలపై పడే ప్రభావం, పన్నుల ఆదాయం, నైపుణ్యాల మార్పు, రీస్కిల్లింగ్ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని కోరారు.AIITEU ప్రధాన డిమాండ్లుఐటీ రంగంలోని కార్మిక ఫిర్యాదుల పరిష్కారానికి స్వతంత్ర చట్టబద్ధ పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.టెక్ మహీంద్రా విదేశీ నియామకాలు, వీసా ప్రక్రియలు, విజిల్‌బ్లోయర్ ఫిర్యాదుల నిర్వహణపై స్వతంత్ర ఫోరెన్ నిర్వహించాలి.కంపెనీపై ఉ త్రణ, ఆర్థిక మరియు చ బాధ్యతలకు సంబంధించి రాన్ని నిబంధనల ప్రకారం రులకు వెల్లడించాలి.విజిల్ చట్టబద్ధమైన రక్షణ కల్పించ చేసినందుకు ప్రతీకార చర్ కుండా పర్యవేక్షణ వ్యవస్థ చేయాలి.ఆరోపణలు నిజమ ప్తులో తేలితే బాధ్యులైన అధి చట్టపరమైన, క్రమశిక్షణా తీసుకోవాలి.AI ఆధారిత ఆ వల్ల ఉద్యోగాలపై ప్రభావ యనం చేసేందుకు ప్రభుత్వ దర్యాప్తు/పర్యవేక్షణ వ్యవస్థ చేయాలి.ఉద్యోగుల రీస్కిలిం య్‌మెంట్‌కు కంపెనీలు విధానాలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి."
గవర్నెన్స్ అనేది ప్రకటనల్లో ఉద్యోగుల పట్ల సంస్థ వ్య తీరులో కనిపించాలి. విజి ఫిర్యాదులు, వీసా విధానా గులపై చర్యలు వంటి అం క్షపాత విచారణ జరిగితేనే వెలుగులోకి వస్తాయి" అని ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ లపై టెక్ మహీంద్రా యా స్పందన, సంబంధిత ని సంస్థల విచారణ ఫలితాలు తర్వాతే ఆరోపణల వాస్తవిక నిర్ధారణకు రావాల్సి ఉంటు

# కాలనీల సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం



**ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**వాణి నగర్ కాలనీలో రూ.48 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**
**అమీన్పూర్ సెప్టెంబర్ 26, వుదయం**

అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ కాలనీలో రూ.48 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి, కాలనీల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వాణి నగర్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నామని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అమీన్పూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీకి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి దశలవారీగా నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.అనంతరం వెదిరి కాలనీ, ఓడిఎఫ్ కాలనీలలోని వినాయక మండపాలను దర్శించుకుని.. అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, డిఈ వెంకటరమణ, సీనియర్ నాయకులు ఉపేందర్, మల్లేష్, రాములు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**గజ్వేల్, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**

గజ్వేల్ స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రాచార్యురాలు ఆచార్య అనిత అబ్రహం మాట్లాడుతూ, ఒక సాధారణ మహిళగా జన్మించి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి గొప్ప స్ఫూర్తినిచ్చిందని, విద్యార్థినులు ఆమెను ఆదర్శంగా తీసుకుని మన తెలంగాణ వారసత్వాన్ని పునికి పుచ్చుకోవాలని సూచించారు. చరిత్ర అధ్యాపకులు డాక్టర్ పి. జయరాజు మాట్లాడుతూ, నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సామాన్య ప్రజలు పోరాడడానికి ఐలమ్మ పోరాటం ఊపిరిపోసిందని పేర్కొన్నారు. ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కస్తూరిబాయ్ మాట్లాడుతూ, నిమ్న వర్గానికి చెందిన నిస్సహాయ మహిళ ఆత్మగౌరవం కోసం పోరాటం జరపడం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు తమ సొంత కాళ్లపై తాము నిలబడాలని కోరారు. అనంతరం పాలనా శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బి. మురళీధర్ మాట్లాడుతూ, నేటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆనాటి రైతాంగ సాయుధ పోరాటమే స్ఫూర్తిగా నిలిచిందని, ఆ పోరాటానికి చాకలి ఐలమ్మ వేగుచుక్కగా మారి భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం గ్రామీణ ప్రజలను ఉద్యమ బాట పట్టించిందని తెలిపారు. ఈ వేడుకల్లో కళాశాల ఉప ప్రాచార్యురాళ్లు శ్రీమతి కమల క్రిస్టియానా, డాక్టర్ జె. ఉమారాణి, అంతర్గత నాణ్యత హామీ విభాగ సమన్వయకర్త శ్రీమతి ఎం.ఎం. లక్ష్మి, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలను వేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి...............**
**పెద్ద శంకరంపేట సెప్టెంబర్ 26 (వూదయం )**



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట లో చాకలి అయిలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు . పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని తిరుమలాపూర్ చెరువు కట్ట వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పూ3లమాలలు వేశారు. భూమికోసం. భుక్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా గౌడ్ మురళి పంతులు. సుభాష్ గౌడ్ దాచ సంగమేశ్వర్. సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెరుమాండ్లు గౌడ్. ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు వెంకట్రావు. గాజు కుమార్ ప్రశాంత్ రెడ్డి.మండల రజక సంఘం అధ్యక్షుడు చాకలి ప్రభు. బాధ్యులు వెంకటేశం. కిష్టయ్య. లక్ష్మణ్ . సాయి. నరేష్ సాయిలు. తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్య తరగతి కుటుంబా అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 26 వుదయం)**

పేద మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ శివారు కన్వెక్షన్ హాల్లో నియోజకవర్గంలోని నారాయణఖేడ్ సిర్గాపూర్ కాంగట్టి నిజాంపేట్ కల్హేర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 120 చెక్కులు, సీఎంఆర్ఎఫ్ 144 చెక్కులను సంబంధించిన లబ్ధిదారులకు
ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్మన్నారు. ప్రజా సంక్షేమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధా నియోజకవర్గంలోని అన్ని వ అభివృద్ధితోపాటు అరులైన టుంబానికి ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనం అందించేంద వంతు కృషి చేస్తానన్నారు. వివాహ సమయంలో కు ఆర్థిక భారం తగ్గేందుకు కల షాదీ ముబారక్ పథకాల ద్వా త్వ అండగా నిలుస్తుందని అనారోగ్యం వైద్య చికిత్స వం సర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బంది ర్కొంటున్న కుటుంబాలకు ముఖ్య త్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక అందించడం జరుగుతుంద కార్యక్రమంలో పలు మండలా ధించిన లబ్ధిదారు, ప్రజా ప్ర ,అధికారులు, అనాధికారుల లు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుక



**ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ మండల నాయకులు**
**పెద్ద శంకరంపేట సెప్టెంబర్:26**

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకులు మురళి పంతులు దాడంపల్లి నారా గౌడ్.రంగరి సంతు. సుభాష్ గౌడ్,దాచే సంగమేశ్వర్, ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మురళి పంతులు మాట్లాడుతూ... "తెలంగాణ మట్టి ఆత్మగౌరవ పోరాటానికి, దొరల అరాచకాలపై ఎలుగెత్తిన ధైర్యానికి చాకలి ఐలమ్మ నిలువెత్తు నిదర్శనం. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె చేసిన నేటి తరానికి ఎంతో స్ఫూర్తి నైజాం నవాబులు, జమీంద వేతకు ఎదురొడ్డి తన హక్కు వీరోచితంగా పోరాడిన ధీరన అణగారిన వర్గాల, మహిళ సాధనకు ఐలమ్మ చూపిన మనమందరం పయనించాల పిలుపునిచ్చారు. సమాజంలో డిన వర్గాల అభ్యున్నతికి, బ హక్కుల పరిరక్షణకు కాం ఎల్లప్పుడూ ముందుంటుంద దర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో చాకలి ఐలమ్మ చేసిన తా సేవలను స్మరించుకున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ వేగవంతం



**ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు**

**వేములవాడ, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**

పట్టణంలో రెండో విడత మంజూరైన 532 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధికారులను ఆదేశించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ లోకేష్‌తో కలిసి వార్డు అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. వారికి ప్రొసీడింగ్ పత్రాలు అందించడంతో పాటు కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు త్వరగా మార్కింగ్ చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

**ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు వాడాలి**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని వార్డు అధికారులను ఆదేశించారు. వ్యాపారులు, హోటళ్ల నిర్వాహకులు, కూరగాయల విక్రేతలు, ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగించకుండా క్లాత్ బ్యాగులు, ఇతర పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు.ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ రాజమోహన్, ఇందిరమ్మ ఇళ్ల గెజిటెడ్ అధికారులు సురేష్, సదానందం, మేనేజర్ సంపత్‌రెడ్డి, మున్సిపల్ వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాల అమలు

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు విచ్చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి
- పబ్లిక్ మీటింగ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రులు

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -26**

అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రగుడు బై పాస్ రోడ్ సమీపంలో నిర్వహించనున్న పబ్లిక్ మీటింగ్ స్థలాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మీటింగ్ స్థలాన్ని పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ మీటింగ్, వాహనాల పార్కింగ్, ఇతర ఏర్పాట్లపై ఆరా తీశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. 33 నెలల ప్రజా ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. రైతులు, నేతన్నలు, అన్ని వర్గాల ప్రజలు లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పాలన అందిస్తుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాల శంకుస్థాపన ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను ప్రజలు తరలివచ్చి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి గారు ఈ నెల 30వ తేదీన కరీంనగర్ జిల్లాలో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్‌ను ప్రారంభించడంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారని పేర్కొన్నారు.

**సిరిసిల్ల నేత కార్మికుల సమస్యలపై**

అనంతరం సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, భారీ బహిరంగ సభలో పాల్గొంటారని, ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా 33 నెలల ప్రజాపాలనలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తారని తెలిపారు. అదే సమయంలో సామాజిక న్యాయం, ప్రజాస్వామిక ఆకాంక్షలు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా మాట్లాడనున్నారన్నారు. 33 నెలల ప్రజా ప్రభుత్వం సంక్షేమ రంగంలోనే కాకుండా వ్యవసాయం, సాంకేతిక రంగం, మౌలిక వసతులు, సాగునీరు, విద్య, ఉపాధి తదితర అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, సమీకృత అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా సిరిసిల్ల నేత కార్మికుల సమస్యలపై సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వివరించారు. ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో కూడా నేతన్నలకు అన్ని విధాలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. చలో సిరిసిల్ల ద్వారా ప్రజా పాలన విజయాన్ని చాటుదామని పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- రెండో విడతలో జగిత్యాల నియోజకవర్గానికి 2 వేల ఇండ్ల మంజూరు
- ఎమ్మెల్యే యం సంజయ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో జగిత్యాల నియోజకవర్గానికి 2 వేల ఇండ్లు మంజూరైన నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎంపీడీఓ లతో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రెండో విడతలో మంజూరైన ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు కేటాయించిన కోటా ప్రకారం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు అలాగే మొదటి విడతలో జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని సమీక్షించారు నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేలా మున్సిపల్ కమిషనర్ ఎంపీడీఓ లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు హౌసింగ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్ ఎంపిడిఓ లు రమాదేవి చిరంజీవి వాసవి భీమేష్ నీరజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీసెంట్ హై స్కూల్, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో యాక్ట్, సోషల్ మీడియాపై అవగాహన సదస్సు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



రామగుండం సి. పి గారి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, పెద్దపెల్లి లోని క్రీసెంట్ హై స్కూల్, విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ ఇంచార్జి SI లావణ్య గారు మాట్లాడుతూ, గుడ్ టచ్ బాడ్ టచ్, గురించి విద్యార్థులు తెలియని వారి పట్ల ఎలా ఉండాలి, pocso యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామవాలి గురించి తెలిపారు. మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు , అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని, అలాగే అన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ, మహిళలకు ప్రయాణ సమయం లొ ట్రావెలింగ్ సేఫ్టీ అప్ T- Safe App వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లొ హెడ్ మాస్టర్ విజయ్ గారు , ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు, మౌనిక, స్నేహలత పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని, తిలక్ నగర్, రజక సంఘం ఆధ్వర్యంలో, తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి, ఘనంగా పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన నాయకులు, చాకలి ఐలమ్మ, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం, తెలంగాణ సాయుధ పోరాటంలో,నిజాం రజాకార్లతో, పోరాడిన గొప్ప వీరవనిత, ఆమె స్ఫూర్తి, మహిళలో, నూతన చైతన్యం వచ్చినది. గౌరవ శ్రీ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరుచున్నాము. కార్యక్రమంలో, రజక సంఘం అధ్యక్షులు. బొడ్డుపల్లి రామ్మూర్తి, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, దొడ్డుపల్లి జగదీష్, తిర్రి శ్రీలత రాజేందర్, మంథిని నర్సింగ్, చాకలి ఐలమ్మ సేవా సంస్థ నాయకులు, బొడ్డుపల్లి కృష్ణ, బొడ్డుపల్లి అశోక్, గుడికందుల మల్లయ్య, పవనూరి లక్ష్మయ్య, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాజేశం, ముత్తునూరి మల్లికార్జున్, బొడ్డుపల్లి లక్ష్మణ్, నక్క సంతోష్, మధునయ్య, రాజయ్య, రాచమల్ల అంజయ్య, బొడ్డుపల్లి మోహన్, బొడ్డుపల్లి సంపత్, ముత్తారం సర్పంచ్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**జగిత్యాల సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్య సాహసాలతో పోరాడి ప్రజల హక్కులు సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి అదనపు ఎస్పీ చేతన్ నితిన్ పోలీస్ అధికారులు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అదనపు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులు సామాజిక న్యాయం పేదల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు ఆమె ధైర్యసాహసాలు పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు తెలంగాణ ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆమె ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం న్యాయం ఆత్మగౌరవం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్ ఆర్ఐ వేణు తో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత కుటుంబ సభ్యులను పరామర్శించిన గాజంగి నందయ్య

**కోరుట్ల సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత తండ్రి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మామ కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో శనివారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మాదాపూర్ లో వారి స్వగృహానికి వెళ్లి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ పరామర్శలో కోరుట్ల పట్టణ 21వ వార్డు కౌన్సిలర్ శాహానాజ్ సుల్తానా రిజ్వాన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**మెట్ పల్లి సెప్టెంబర్ 26 (వుదయం విలేకరి)**



మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు సామాజిక ఆర్థిక వివక్షను ఎదుర్కొంటూ తన హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు భూస్వామ్య దోపిడీ అన్యాయాలకు వ్యతిరేకంగా ఆమె చూపిన ధైర్యం తెగువ నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు చాకలి ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి కోసం జరిగిన పోరాటం కాదని అణగారిన వర్గాల ఆత్మగౌరవం హక్కుల కోసం సాగిన పోరాటమని ఎమ్మెల్యే తెలిపారు సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఆమె పోరాట స్ఫూర్తిని యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు వెల్లుల్ల గ్రామంలో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిరుపతి ప్రజాప్రతినిధులు నాయకులు రజక సంఘం ప్రతినిధులు గ్రామస్తులు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ మట్టి ఆత్మగౌరవానికి, వీరత్వానికి నిలువెత్తు రూపం వీరనారి చాకలి ఐలమ్మ అని BRS పార్టీ నాయకురాలు దాసరి ఉష పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నేడు దాసరి ఉష గారు ఆమె విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి ఉష గారు మాట్లాడుతూ... "దొరల అరాచకాలు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ. తన భూమి, తన హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం తరతరాలకుస్ఫూర్తిదాయకం. మహిళల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన బాటలోనే మనం పయనించాలి" అని పిలుపునిచ్చారు. కేసీఆర్ గారి నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలను స్మరించుకుంటూ ఆమె జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించి గౌరవించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం, బహుజనుల, మహిళల సాధికారత కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేశ నిమజ్జన వేడుకలు ఘనంగా ముగింపు



**జైన దేవుని మల్లక్కపల్లె, గ్రామా లో భక్తిశ్రద్ధలతో వినాయక చవి తి శోభాయాత్ర**

**ధర్మపురి సెప్టెంబర్26(వు దయం ప్రతినిధి):**

గణనాధుని ఆశీస్సులతో మండలం లోని జైన గ్రామంలో దేవుని మల్ల కపల్లె లో వినాయక నిమజ్జన వేడు కలు అత్యంత వైభవంగా,సంప్ర దాయబద్ధంగా ముగిశాయి. ఉప సర్పంచ్ మొ గిలి సాయి కుమార్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ వేడుకలకు గ్రామంలోని ప్రజలం దరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి భక్తిభావాన్ని చాటుకున్నారు.సన్నాయిల వాయిద్యా లు,తంబెట బాజా భజంత్రీల హోరు నడుమ సాగిన గణే ష్ శోభా యాత్ర గ్రామ వీధుల్లో కోలాహలంగా సాగింది. భక్తులు దారి పొడవునా మంగళ హార తులు పడుతూ స్వామివారిని గోదావరి తీరం వరకు భక్తిశ్రద్ధల తో ఘనంగా తరలించారు.ఓపిక కోల్పోకుండా,చివరి వరకు గోదావరి తీరం వరకు వచ్చి మం గళ హారతులతో గణనాధుడికి కన్నీటి వీడ్కోలు పలికిన గ్రామ మహిళలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భక్తిశ్రద్ధలు,సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ గ్రామ యువకులు, పెద్దలు,మహిళల సమన్వ యంతో ఈ నిమజ్జన కార్యక్రమం విజయవం తంగా ముగిసింది.

## భూ రీ-సర్వే ప్రారంభం

**స్థానిక సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి**

**కోరుట్ల సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో భూ రీ-సర్వే కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అనంతరం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ రి సర్వే కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భూముల హద్దులు వివరాలను పరిశీలించి రికార్డులను సక్రమంగా నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో అయిలాపూరు సర్పచ్ రామకృష్ణ ఆర్ఐ రాజేందర్ సర్వేయర్లు సంబంధిత అధికారులు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత తండ్రి మృతి

**మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జువ్వాడి బ్రదర్స్**

**కోరుట్ల సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత తండ్రి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మామ కోరుట్ల మండలం మాదాపూర్ లో శనివారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మెన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అతని సోదరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు పాల్గొని మృతదేహనికి పూలమాల వేసి నివాళులర్పించిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ పరామర్శలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల మున్సిపల్ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి నాయకులు కర్ణాకర్ ఆడెపు మధు వివిధ గ్రామాల సర్పంచ్ లు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధూకర్

**ముత్తారం,సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**

ముత్తారం మండలం సీతంపల్లె గ్రామానికి చెందిన జక్కుల రాయమల్లు ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ధైర్యంగా ఉండాలని సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,రాయమల్లు మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు,గ్రామస్తులు కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి,మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య,మాజీ కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూరాకుల ఓదెలు,పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల పనులను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి
- భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అవసరమైన భూమిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి
- గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**

గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ బి శ్రీరాములు తో కలిసి శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత శాఖల అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధి పనులు, భూసేకరణ, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పార్కింగ్, తదితర అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల కోసం ప్రధానంగా రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, దేవాదాయ ఆలయాల అభివృద్ధి పనులతో పాటు భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పుష్కరాల కోసం ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రోడ్ల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని పనులను సూచించారు. మంథని ఆలయాల సమూహ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గౌతమేశ్వర, సురబాండేశ్వర, ఓంకారేశ్వర, త్రిబంధేశ్వర, మహాలక్ష్మి అభివృద్ధి పనులు కాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు కోసం ప్రభుత్వం 10 కోట్లు మంజూరు చేసిందని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. అభివృద్ధి పనులు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చేపట్టాలని, రహదారులు, తాగునీటి పైప్‌లైన్లు, డ్రైనేజీలు దెబ్బతిన్నట్లయితే వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. అవసరమైన విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తలనీలాలు సమర్పించే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అన్నదాన మండపాల ఏర్పాట్లను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్ల అభివృద్ధి, ఆలయాల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం తదితర పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పార్కింగ్ కోసం అవసరమైన భూమిని రైతుల నుంచి తాత్కాలికంగా లీజుకు తీసుకోవాలని, సంబంధిత రైతులకు ఒక సీజన్ కౌలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఘాట్ల నిర్మాణానికి అవసరమైన భూమిని వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో మంథని, లో ఘాట్ల నిర్మాణానికి అవసరమైన భూమి ఇప్పటికే ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయినందున స్థానిక రైతులతో చర్చించి భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూమికి సంబంధించిన చెల్లింపులు కూడా త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య కారణంగా పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో మంథని ఆర్డీఓ సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఇరిగేషన్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు,హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు శ్రీపాద ఈశ్వర్ , ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువులు గొర్రెలు మేకలకు బీమా కల్పించడం హర్షణీయం

**సంక్షేమ సంఘం అధ్యక్షుడు జంగ మహేందర్ యాదవ్**

**పెద్దపల్లి, (ధర్మారం) సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



పాడి పశువులు గొర్రెలు మేకలకు బీమా కల్పించడం హర్షణీయమని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జంగ మహేందర్ యాదవ్ పేర్కొన్నారు. పెంపకందారులను ప్రోత్సహించేందుకు తొలిసారిగా పశు సంపద బీమా సౌకర్యం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించడం హర్షణీయమని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా ద్వారా బీమా పథకాన్ని అమలు చేయడం వల్ల గొర్రెలు మేకలు పాడిపశుల పెంపకం దారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. మొత్తం బీమా ప్రీమియం లో 85% సమస్త భరించగా, 15% లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందని, గొర్రెలు మేకలు విషపూరితమైన ఆహారం తిని మ ర ణించ డ ం వివిధ రోగాల బారిన పడి మృతి చెందడం వల్ల అనేక కారణాలతో పెంపకం దారులు తీవ్ర నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వాల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన తగిన పరిష్కారం లభించలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొర్రెలు మేకలు పాడి పశువుల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి బీమా సౌకర్యాన్ని కల్పించిన పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. బీమా సౌకర్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, గొర్రెల మేకల అభివృద్ధి సమైక్య ఎండి సుబ్బారాయుడు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

**జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌పై రైతులకు శిక్షణ**

**ముత్తారం, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి):**

ముత్తారం మండలంలోని మచ్చిపేట గ్రామంలో శనివారం జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) ఆధ్వర్యంలో రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జే.అనూష పాల్గొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులు,పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు.జనుము, జీలుగు, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట ఎరువుల పంటల సాగు,పశువుల పేడ,వర్మీకంపోస్ట్ వినియోగం,అంతర పంటల సాగు ద్వారా నేల సారం పెరుగుతుందని తెలిపారు. రైతులు పంటలతో పాటు పశుపోషణను అనుసంధానం చేసుకుని సమగ్ర వ్యవసాయ విధానాన్ని చేపట్టాలని సూచించారు.గిర్, సహివాల్,ఒంగోలు వంటి దేశవాళీ ఆవుల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ,ఆవు పేడ,ఆవు మూత్రంతో తయారయ్యే జీవామృతం,బీజామృతం వంటి ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్ల వినియోగంపై అవగాహన కల్పించారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్,వార్డు సభ్యుడు సాగర్,ఏఈఓ బి.శశిధర్,కృషి సఖీలు,విత్తన ధ్రువీకరణ సంస్థ ప్రతినిధులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్‌ను 30లోగా పూర్తి చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా , 26.09.2026**

డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్‌ను ఈ నెల 30లోగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే (DCS), క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్‌పై సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్ ప్రక్రియపై మండలాల వారీగా సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో సాగులో ఉన్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా పంటల సాగు విస్తీర్ణం, పంటల సరళి, సాగు చేయని భూములు, పంటలు లేని భూములకు సంబంధించిన వివరాలను కచ్చితంగా గుర్తించేందుకు వీలవుతుందని అధికారులు తెలిపారు. డిజిటల్ క్రాప్ సర్వేలో సర్వేయర్ నమోదు చేసిన పంట వివరాలు సంబంధిత రైతుల మొబైల్ ఫోన్‌లకు ప్రభుత్వ ఆధ్వర్యంలో SMS ద్వారా పంపబడతాయని అధికారులు తెలిపారు. రైతులు తమకు అందిన పంట నమోదు వివరాలను పరిశీలించి, ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే తక్కువగా నమోదైన నారాయణపురం, యాదగిరి గుట్ట మండలాల్లో సర్వే ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంటల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఖచ్చితమైన, పారదర్శకమైన పంట నమోదు చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా సేకరించిన నాణ్యమైన సమాచారం ఆధారంగా రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలు, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణ రెడ్డి, డీడీఏ దేవసింగ్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు (MAOs), వ్యవసాయ విస్తరణ అధికారులు (AEOs) పాల్గొన్నారు.



# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్**

**ఖమ్మం వుదయం బ్యూరో**



ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ గారి 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత చాకలి ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ... నిజాం రాచరిక పాలన, గడీల పాలన, దొరల అరాచకత్వం కొనసాగుతున్న రోజుల్లో బలహీన వర్గాల కుటుంబంలో జన్మించినప్పటికీ వెనుకడుగు వేయకుండా విసునూరు దేశ్‌ముఖ్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. దొరల ముందు సామాన్యులు తలెత్తి మాట్లాడలేని పరిస్థితుల్లో సింహంలా గర్జించి, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, దొరల దోపిడీ పాలనకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో స్ఫూర్తిదాయక ఘట్టమని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితోనే దొడ్డి కొమురయ్య ఆత్మార్పణతో తెలంగాణ సాయుధ పోరాటం మరింత ఉవ్వెత్తున ఎగిసిందని పేర్కొన్నారు. సమైక్య పాలనలో చరిత్రలో మరుగునపడిన తెలంగాణ వీరుల త్యాగాలకు ప్రత్యేక గుర్తింపు, గౌరవం కల్పించిన ఘనత తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కేసీఆర్ ప్రభుత్వానిదేనని తాతా మధుసూదన్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించేలా గుర్తింపు కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారిదేనని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కనగాల వెంకటరావు, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ కాలేజీలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 26 ,(వుదయం ప్రతినిధి)**

అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో శనివారం రోజు చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) 131 వ జయంతి నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. జే. హేమంత్ కుమార్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు .మరియు తెలంగాణ సాయుధ పోరాట వనిత ఐలమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, బోధన, బోధనేతర మరియు ఇతర సిబ్బంది పాల్గొని, వీరవనిత ఐలమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.





# అశ్వారావుపేట మున్సిపాలిటీలోని కౌన్సిల్ సాధారణ సమావేశం

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 26, (వుదయం ప్రతినిధి)**

అశ్వారావుపేట మున్సిపాలిటీలో శనివారం సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు ఆమోదించడం జరిగింది. పరిధిలో వీధి కుక్కల నివారణ మరియు చికిత్స కేంద్రం (ABC) ఏర్పాటుకు, త్రాగునీటికి సరఫరాకు సంబంధించి 7 మోటార్లు కొనుగోలు, మట్టి వినాయక విగ్రహాలకు పైకం చెల్లింపు, మెజర్మెంట్ బుక్స్ కొనుగోలు, వీధి జంతువులు మరియు కోతుల నియంత్రణ, JCB ద్వారా పారిశుద్ధ్య పనులు నిర్వహించడం, బ్లీచింగ్ మరియు సున్నం కొనుగోలు, ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ, e-procurement టెండర్ ప్రకటన బిల్లులు ప్రమాణ సంస్థలకు చెల్లింపు, మున్సిపల్ కార్యాలయపు ఇంటర్నెట్ చార్జీలు చెల్లింపు, అశ్వారావుపేట, పేరాయిగూడెం మరియు గుర్రాల చెరువు గ్రామ పంచాయతీల వారు Proforma-8 ద్వారా చెల్లించిన వలసిన బిల్లులు మరియు ఇతర అంశములను ఆమోదించడం జరిగింది. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధ్య సేవలు, పర్యావరణ పరిరక్షణ, పట్టణ సుందరీకరణ లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా కౌన్సిల్ నిర్ణయించింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ తుడి దిలీప్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ వేముల సురేష్, టౌన్ ప్లానింగ్ అధికారి ఎ.వంశీ కృష్ణ వివిధ వార్డు కౌన్సిలర్లు, మరియు కో-ఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**టీఎన్జీవోస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి**

**నల్గొండ, 26/09/2026 వుదయం ప్రతినిధి**

నల్గొండ పట్టణ కేంద్రంలో సాగర్ రోడ్డు వైపు ఉన్న వీరనారి సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగిళ్ల మురళి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయురాలని అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం దొరల పాలనకు, నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళలు ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ముందుకు సాగాలని సూచించారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన మార్గాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా



కార్యదర్శి శేఖర్ రెడ్డి, సైదులు నాయక్, రాణాదేవి, భాస్కర్, శ్రీను, ఆంజనేయులు, షఫీ, రమ్యసుధా, సునీత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# కొండముచ్చు దాడిలో ఎలక్ట్రిషన్‌కు గాయం

- **నివారణ చర్యలకు ఇంకా ఎన్నాళ్లు?**
- **వరుస ఘటనలపై కల్లూరు ప్రజల్లో ఆందోళన**

**కల్లూరు,సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



పట్టణంలో కొండముచ్చుల సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. తాజాగా కల్లూరు మెయిన్‌రోడ్డులో విద్యుత్ పనులు చేస్తున్న ఓ ఎలక్ట్రిషన్‌పై కొండముచ్చు అకస్మాత్తుగా దాడి చేయడంతో అతడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఊహించని విధంగా జరిగిన ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొండముచ్చులు సంచరిస్తున్నప్పటికీ వాటి నియంత్రణకు సంబంధిత అధికారులు,మున్సిపల్ పాలకవర్గం తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లోనే కొండముచ్చులు సంచరిస్తుండటంతో ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఇప్పటికే పలువురు కొండముచ్చుల దాడులకు గురవుతున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇంకెందరు గాయపడాలి? ఏదైనా ప్రాణనష్టం జరిగే వరకు అధికారులు స్పందించరా? అంటూ కల్లూరు పట్టణ ప్రజలు, మేధావులు, విద్యార్థులు చర్చించుకుంటున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు, అటవీశాఖ అధికారులు సమన్వయంతో కొండముచ్చుల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# పామాయిల్ రైతుల కడుపు కొట్టొద్దు



**తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పామాయిల్ రైతులడిమాండ్**

**దమ్మపేట -3, సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి )**

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పామాయిల్ రైతుల పాలిట శాపంగా మారిందని ,రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.20 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్న రైతుల ఆశలపై కేంద్రం నీళ్లు చల్లిందని రైతు సంఘాల నాయకులు మండిపడ్డారు. పామాయిల్ రైతులు విదేశాల నుంచి వచ్చే పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ కర్మాగారంలో శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రం తీరును తీవ్రంగా ఎండగట్టారు.

చాలా కాలంగా గిట్టుబాటు ధర లేక నష్టాల్లో ఉన్న రైతులు ప్రస్తుతం మార్కెట్‌లో పామాయిల్ గెలలకు కాస్త ఆశాజనకమైన ధర దక్కుతుండటంతో ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్నారని ,ఈ తరుణంలో విదేశీ దిగుమతులను అడ్డుకుని, దేశీయ రైతులకు మేలు జరిగేలా ప్రస్తుతం ఉన్న 16.5 శాతం దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని రైతులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నప్పటికీ రైతుల డిమాండ్‌ను పక్కనపెట్టిన కేంద్ర ప్రభుత్వం ఉన్న 16.5 శాతం సుంకాన్ని మరో 5.5 శాతం తగ్గించి 11 శాతానికి పడగొట్టి పిడుగు లాంటి వార్త చెప్పిందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పంట పండించిన తమకు లాభాలు దక్కకుండా కేంద్రం అడ్డుకుంటోందని విమర్శించారు.

కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, ఇది కేవలం దేశంలోని కార్పొరేట్ బడాబాబుల రిఫైనరీలకు లాభాలు చేకూర్చడానికేనని రైతులు ఆరోపించారు. విదేశాల నుంచి వచ్చే ముడి పామాయిల్ పై దిగుమతి సుంకం తగ్గిస్తే ఆ నూనె అత్యంత చౌకగా మన దేశంలోకి వస్తుందన్నారు. దీంతో దేశీయ కార్పొరేట్ కంపెనీలు ఆ చౌక నూనెను కొని, శుద్ధి చేసి కోట్లు గడిస్తాయని మండిపడ్డారు. బయట నుంచి చౌకగా నూనె వస్తుండటంతో, ఇక స్థానికంగా రైతులు పండించిన గెలలను ఆయా కంపెనీలు కొనుగోలు చేయవని,ఒకవేళ కొన్నా అతి తక్కువ రేటు నిర్ణయిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్రం తక్షణమే దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునరాలోచించాలని, రైతుల డిమాండ్ మేరకు సుంకాన్ని 44 శాతానికి పెంచి దేశీయ రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్, కొయ్యల అచ్యుతరావు, అంకత ఉమా మహేశ్వరరావు కే.వి. సత్యనారాయణ, పొనగంటి వెంకయ్య ,మన్నెం అప్పారావు ,రూప్ సింగ్, ఎర్రగొర్ల రాధాకృష్ణ, కాసాని నాగ ప్రసాద్, ఎర్రా వసంతరావు ,దొడ్డా లక్ష్మీనారాయణ , మోరంపూడి శ్రీనివాసరావు , పిట్టల అర్జున్ , మురహరి రఘు ,దొడ్డా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కారాయిగూడెంలో ఘనంగా గణనాథుని శోభాయాత్ర

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్**

**పెనుబల్లి/కల్లూరు సెప్టెంబర్ 26 (వుదయం ప్రతినిధి)**



పెనుబల్లి మండలం కొత్త కారాయిగూడెం గ్రామంలో శ్రీ గణేశుడి శోభాయాత్ర, అన్నదాన కార్యక్రమాలను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలతో కలిసి శోభాయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, స్థానిక మరియు మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విశేష సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం: ఎంపిడిఓ యాదగిరి

**చండూరు, సెప్టెంబర్ 26(వుదయం):**

మండల పరిషత్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యాదగిరి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. భూమి, హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా, 26 సెప్టెంబర్ 2026**

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం. డి. అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ గౌరవనీయులైన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలతో అలంకరించి ,ఆమెను ఉద్దేశించి పాఠకులతో మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి. చల్లగురుగుల క్రిష్ణవేణి గారు పాల్గొన్నారు. ఆమెను ఉద్దేశించి పాఠకులతో మాట్లాడుతూ ఆమెలోని వీరత్వాన్ని అన్యాయాన్ని ప్రతిఘటించే తత్వాన్ని అలవరుచుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రంథ పాలకుడు , గ్రంథాలయ సిబ్బంది & పాఠకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నర్సింగ్ మార్కుల సర్టిఫికెట్లు పోగొట్టుకున్న విద్యార్థిని

**అనంతగిరి సెప్టెంబర్ 26 వుదయం**

మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామానికి చెందిన చుండూరు శైలజ హైదరాబాద్ నుంచి కోదాడకు బస్సులో ప్రయాణిస్తున్న క్రమంలో తన కు సంబంధించిన నర్సింగ్ మెమో,మార్కుల సర్టిఫికెట్ మార్గమధ్యలో పోయిందని .హైదరాబాద్ నుంచి కోదాడకు వస్తున్న సమయంలో ప్రయాణంలో సర్టిఫికెట్ ఎక్కడ జారిపోయిందో తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. సర్టిఫికెట్ ఎవరికైనా లభించినట్లయితే దయచేసి సంబంధిత వ్యక్తులకు సమాచారం అందించి ఈ ఫోన్ 9666891116 ఫోన్ చేసి సర్టిఫికెట్ ను అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.

# చర్ల సీహెచ్‌సీలో 24 గంటల్లో 8 ప్రసవాలు..!

**4 సాధారణ ప్రసవాలు.. 4 సిజేరియన్లు**

**చర్ల, సెప్టెంబర్ 26: (వుదయం ప్రతినిధి)**



మారుమూల ప్రాంతమైన చర్లలో ప్రభుత్వ వైద్య సేవలు ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్ తెలిపారు. చర్ల సీహెచ్‌సీలో కేవలం 24 గంటల వ్యవధిలో 8 ప్రసవాలు నిర్వహించగా, అందులో 4 సాధారణ ప్రసవాలు, 4 సిజేరియన్ ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా వైద్య బృందం విధులు నిర్వహించిందన్నారు. గతంలో చర్ల ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బంది కొరత ప్రధాన సమస్యగా ఉండేదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నియామకాలతో ఇటీవల అవసరమైన మేరకు నర్సింగ్ సిబ్బంది అందుబాటులోకి వచ్చారని తెలిపారు. రెగ్యులర్ నియామకాల్లో వైద్యుల పోస్టులు భర్తీ చేసినప్పటికీ చర్ల వంటి మారుమూల ప్రాంతం కావడంతో పలువురు వైద్యులు విధుల్లో చేరలేదన్నారు. ప్రస్తుతం ఒక పీడియాట్రీషియన్ విధుల్లో చేరి సేవలందిస్తున్నారని తెలిపారు. జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో ఆసుపత్రిలో వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని డాక్టర్ సాయి వర్ధన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ అందిస్తున్న సహకారం, అవసరమైన మందులు, వైద్య సామగ్రి, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా తీసుకుంటున్న చర్యలు 24 గంటల వైద్య సేవల కొనసాగింపునకు దోహదపడుతున్నాయన్నారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవిబాబు నిరంతర పర్యవేక్షణతో పాటు సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతంలో ప్రసూతి సేవలు అందించేందుకు వైద్యులు ప్రతిరోజూ సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణిస్తూ, రహదారి ఇబ్బందులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం అధిగమిస్తూ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రసూతి సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా కొనసాగించామని పేర్కొన్నారు.

చర్ల నుంచి భద్రాచలం ఏరియా ఆసుపత్రి సుమారు 56 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. అత్యవసర సందర్భాల్లో స్థానికంగానే వైద్య సేవలు అందించేందుకు చర్ల వైద్య బృందం చేస్తున్న కృషితో ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతోందన్నారు. ప్రస్తుతం చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్యం అందుతుండటంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం చర్ల వైద్య బృందాన్ని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ కార్యదర్శి ప్రత్యేకంగా సచివాలయానికి పిలిపించి మారుమూల ప్రాంతంలో అందిస్తున్న సేవలను గుర్తించి అభినందించినట్లు డాక్టర్ సాయి వర్ధన్ తెలిపారు. ఆ ప్రశంసల స్ఫూర్తితో వైద్య బృందం మరింత అంకితభావంతో పనిచేస్తోందన్నారు. తాజా విజయానికి గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రావణి, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, ఓటీ బృందం సభ్యురాలు స్నేహ, నర్సింగ్ ఆఫీసర్ అబ్రార్, లేబర్ రూమ్ నర్సులు, ఇతర సిబ్బంది సమన్వయంతో చేసిన కృషి ప్రధాన కారణమని తెలిపారు. సౌకర్యాలు పరిమితమైనా.. మారుమూల ప్రాంతమైనా.. భారీ వర్షాలు కురుస్తున్నా.. ప్రజలకు 24 గంటల వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో చర్ల ప్రభుత్వ ఆసుపత్రి బృందం ముందుకు సాగుతోందని సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్ తెలిపారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా 26.09.2026**



వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం జిల్లా బి. అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వారి చిత్రపటానికి జిల్లా ఇంచార్జి కలెక్టర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, భూమి, భుక్తి కోసం చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు. వారి పోరాటాలు, ఆశయాలు అందరికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల ప్రతినిధులు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు, పోరాటం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, అడ్మినిస్ట్రేషన్ అధికారి అంజిరెడ్డి,జిల్లా బి. సి అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నూతన మండల కమిటీ ఎన్నిక**

**చండూర్, సెప్టెంబరు 26( వుదయం):**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు అందేలా ఐక్యంగా పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (TUWJ-IJU) నల్గొండ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. చండూర్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా కర్నాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు శంకర్, కోశాధికారిగా నారాబత్తుల రవీంద్రచారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డితో పాటు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దోటి శ్రీనివాస్, ఇతర నాయకులు నూతన కమిటీని అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ల స్థలాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తామని నూతన కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాటల వెంకన్న, సహాయ కార్యదర్శులు కేసాని శ్రీధర్‌రెడ్డి, మొగుదాల వెంకటేశంగౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, ఎజాస్, నటవ కృష్ణారావు, నాయకులు నల్ల స్వామి, ఎరుకల వంశీకృష్ణ, మాదగోని శ్రీనివాస్, బొల్లం పరమేష్, గంట శ్రీను, గంట విజయ్, సంగెపు మల్లేష్, జయకృష్ణ, ఆవుల శేఖర్, సంగెపు మల్లిఖార్జున్, దోటి లింగస్వామి,అబ్బనబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యత కుటుంబాన్ని ఆదుకుంటాం

**తహసిల్దార్ కమలాకర్**

**అనంతగిరి సెప్టెంబర్ 26 వుదయం**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో సంపంగుల నరసింహారావు, జ్యోతి దంపతుల పూరి గుడిసె కూలిపోయింది. దీంతో వారు నిరాశ్రయులయ్యారు.విషయం తెలుసుకున్న అనంతగిరి మండల తహసీల్దార్ కమలాకర్, స్థానిక సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు శుక్రవారం కూలిన ఇంటిని సందర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అర్హత ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ప్రయత్నాలు చేస్తామని, నష్టపరిహారం అందించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

**యాదాద్రి భువనగిరి జిల్లా, 26 సెప్టెంబర్ 2026**

గూడూరు జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ మరియు పాలకవర్గం.ఈ రోజు గూడూరు గ్రామంలో ని ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో పాటు భోజనాన్ని స్వీకరించి మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతను పరిశీలించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్... ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ పాలకవర్గ సభ్యులు భాషబోయిన బాల ప్రసాద్, అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు. తదితరులు పాల్గొన్నారు.



వుదయం



# బాబా దర్శనం.. భక్తి, ముక్తి దాయకం

**ప్రముఖ సంఘ సేవకులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.....**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 26....**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధి లోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రంలో కొలువుదీరిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కి శిరిడి సాయిబాబా కు నేడు భద్రపరమాంసం పౌర్ణమి పుర స్కరించుకొని దేవతామూర్తులకు శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ ట్రస్ట్ సభ్యుల సమక్షంలో దేవతామూర్తుల కు అభిషేకం అర్చన సాయిబాబాకు మధ్యాహ్న హారతి తో పాటు అశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు శివకుమార్ గౌడ్ బాబా గురించి ఇలా వివరిస్తూ శ్రీ సాయిని దర్శించినంతనే ఎందరో శుభాలు పొందేవారు. రోగుల ఆరోగ్యాలు కుదుట పడేవి. బాబా చేతి స్పర్శతో వ్యాధులు పటాపంచలయ్యేవి. ఆ కంటి చూపు సోకితే చాలు వైక ల్యాలు ఎగిరి పోయేవి. బాబా వాక్కులు విన్నంతనే దుర్గుణాలు మనసును విడిచిపెట్టి పారిపోయేవి. భక్తితో కోరినంతనే కోరికలు నెరవేరేవి. బాబా హస్తవాసితో అంధులకు చూపు, కుంటి వాళ్లకు నడక వచ్చేవి. బాబా కీర్తి నలుదిశలా వ్యాపించింది. షిరిడీ పవిత్ర పుణ్యక్షేత్రమైంది.

**ఆ మహిమలను వర్ణించతరం కాదు. బాబా మంచి వైద్యునిగా కూడా పేరొందారు. బాబా ఇచ్చే ఔషధాలు అమృతతుల్యం.**

బాబా 'దేవుడే సర్వాధికారి' అని నిత్యం స్మరిస్తూ ఎక్కువ సమయం ధుని వద్ద కూర్చుంటూ ఆత్మానుసంధానంలో మునిగి ఉండేవారు. ఒక్కోసారి స్నానానికి కూడా లేచేవారు కాదు. తనకు దక్షిణ రూపంలో వచ్చిన మొత్తాన్ని తిరిగి భక్తులకే పంచిపెట్టేవారు. భక్తులు తమ అదృష్టాన్ని బట్టి యాభై, ఇరవై, పదిహేను రూపాయల చొప్పున బాబా నుంచి కానుకగా పొందేవారు. షిరిడీలోని సమస్త దేవాలయాలు బాబా కృషితో ప్రాచుర్యంలోకి వచ్చాయి. గ్రామంలోని శని, గణపతి, పార్వతి, శంకర, గ్రామ దేవత, మారుతీ, ఖండోబా ఆలయాలకు బాబా స్వయంగా మరమ్మతులు చేయించారు.

శ్రీ సాయి గొప్పతనాన్ని, విశిష్టతను వర్ణించ సాధ్యం కాదు. ఎవరు మన స్ఫూర్తిగా బాబా పాదాలపై పడి భక్తితో కొలుస్తారో వారు ధన్యులవుతారు అని వివరించారు. భక్తులు చక్కగా విని బాబా గురించి చెప్పినంత సేపు ఆ శిరిడీ సాయిబాబా అనే మన కన్నుల ముందు తిరిగినట్లుచక్కగా వివరించారని వివరించారని వారికి మా కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ అధికారిగా డా.వైద్యనాథ్

**ఝరాసంగం సెప్టెంబర్:26 (వుదయం ప్రతినిధి)**



జహీరాబాద్ డివిజన్ అధికారిగా నెల రోజుల క్రితం విధులు నిర్వహించిన బిక్షపతి బదిలీపై వెళ్లగా,వారి స్థానం లో ,సదాశివపేట విత్తన క్షేత్రం సహాయక సంచాలకులు,గా విధులు పని చేసిన, డాక్టర్. డి.వైద్య నాథ్, సార్,గారు, ఈ రోజు జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ అధికారిగా,పదవి భాద్యతలు స్వీకరించడం జరిగింది. జహీరాబాద్ మండలాల వ్యవసాయ అధికారులు,విస్తరణ అధికారులు సన్మానించిఆహ్వానించారు.తాను మాట్లాడుతూ జహీరాబాద్ డివిజన్ పరిధిలో వైవిధ్య భరితమైన పంటలు సాగు చేస్తారని, ఇక్కడ రైతులు ఉత్సాహవంతులని ఇక్కడ విధులు నిర్వర్తించడం సవాలుతోకూడుకున్నపని అయినప్పటికీ, నేను నా వంతుగా రైతులకు సేవచేయుటకు ముందు ఉంటానని తెలపడం జరిగింది.

# నిజాంపేటలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేటమండల కేంద్రంలో శనివారం గ్రామ రజక కులస్తులు, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగు స్వామి ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగు స్వామి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వాన్ని కోరామని, ప్రస్తుత ప్రభుత్వాన్ని కూడా అదే విధంగా కోరుతున్నామని తెలిపారు.

అలాగే అక్టోబర్ 5న మెదక్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు జిల్లా రజక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు బూరుగుపల్లి రాజు, మామిడాల లింగం, బాలయ్య, రాజయ్య, దుబ్బ రాజయ్య, బూరుగుపల్లి శివకుమార్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపిన ఎంపీ డాక్టర్. మల్లు రవి

**అచ్చంపేట, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**

కేరళ రాష్ట్రంలో ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించి ప్రజల గౌరవాన్ని పొందిన శ్రీ ఆర్యదాన్ మహమ్మద్ పేరుతో అందజేసే ప్రతిష్ఠాత్మక పురస్కారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసేవకు లభించడం ప్రత్యేక గౌరవమని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, మహిళా సాధికారత, రైతుల సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా సాగుతున్న ప్రజా పాలనకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం మనందరికీ గర్వకారణమని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



# తెలుగు టెలివిషన్ 24 క్రాఫ్ట్స్ తో ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ చర్చలు

**(వుదయం, హైదరాబాద్)**



ఆంధ్రప్రదేశ్ సినీ, టీవీ, నాటక రంగాల నంది అవార్డులకు సంబంధించి ఇటీవల ఏపీ ఎఫ్డిసి నుండి ప్రకటన వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. దీనికి సంబంధించి ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ గారు, ఎఫ్డిసి సభ్యులు బుర్ర సాయి మాధవ్ గారు, మీర్ గారు, టివి & ఓటీటీ సౌత్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు గారు, టీవీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నాని గారు, తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్ గారు, టీవీ రంగానికి చెందిన 24 క్రాఫ్ట్స్ వ్యక్తులతో చర్చలు జరపడం జరిగింది. ఈ చర్చలలో భరత్ భూషణ్ గారు గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయిన నంది అవార్డులను త్వరలోనే అందజేస్తామని తెలిపారు. 2017 నుండి 2024 వరకు ఉన్న అవార్డులను ఏ విధంగా ఇస్తారనే విషయాన్ని త్వరలో ప్రకటిస్తామని, 2025 సంవత్సరం నుండి నంది అవార్డులు ప్రతి సంవత్సరం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఈ అవార్డుల ఫంక్షన్ తిరుపతిలో ఒక్క రోజులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో నవంబర్ చివరిలో లేదా డిసెంబర్ మొదటి వారంలో అవార్డుల ఫంక్షన్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు భరత్ భూషణ్ తెలిపారు. అలాగే టీవీ రంగానికి సంబంధించిన పలు ప్రోగ్రాములు లేదా షూటింగులు ఆంధ్రప్రదేశ్ లో జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. కేవలం కొంతవరకు మాత్రమే ఆంధ్రప్రదేశ్లో షూటింగ్ చేయడం కాకుండా వీలైనంత వరకు అధికంగా అక్కడ షూటింగ్ జరిగే విధంగా చూడాలని ఆయన టీవీ రంగం వారిని కోరారు.

ఈ సందర్భంగా టీవీ రంగం నుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ టీవీ రంగానికి సంబంధించిన షూటింగులు ఆంధ్రప్రదేశ్లో తప్పకుండా చేస్తామని కానీ వారికి అక్కడ ప్రభుత్వం పూర్తి సహకారం అందేలా చూడాలని వారు ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ గారికి విన్నవించుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్లో తమకంటూ స్టూడియోస్ కోసం స్థలాన్ని, అలాగే జిల్లా లో స్థలాలను కేటాయించాలని కోరారు. షూటింగ్ లో పర భాష వ్యక్తులను కూడా మితం చేస్తే ఇక్కడ ఆర్టిస్టులకు ఎటువంటి ఇబ్బంది కలగదని అదేవిధంగా టీవీ తో పాటు టీవీ మీడియా రంగంలో వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఆర్టిస్టుల ఆరోగ్యం కోసం ఇన్సూరెన్స్ లు, వీలైతే పెన్షన్లు కోరారు. షూటింగ్ జరుగు సమయంలో సబ్సిడీలు ఇచ్చేలా చూడాలని, నిర్మాతలకు భారం లేకుండా తక్కువ ఖర్చులో షూటింగు పూర్తి చేసేందుకు సహాయంగా నిలవాలని కోరుకున్నారు. వారి కోరికలకు సానుకూలంగా ఏపీ ఎఫ్డిసి చైర్మన్ గారు స్పందిస్తూ దీనికి సంబంధించిన చర్చలు అన్నీ త్వరలో జరిపి తగిన నిర్ణయాలు తీసుకుంటామని, చిత్ర పరిశ్రమకు, టీవీ వారికి, నాటక రంగం వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని అన్నారు. ఇవి వెంటనే నిర్ణయం తీసుకునే అంశాలు కాదని, త్వరలోనే వీటికి సంబంధించి కమిటీలు వేసి ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడిస్తామని తెలిపారు.

# సీతారామస్వామి దేవాలయంలో మహిళలకు చీరల పంపిణీ

**మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమం**

**నాగర్ కర్నూల్ రూరల్, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న నెలరోజుల సేవా కార్యక్రమాల్లో భాగంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని సీతారామస్వామి దేవాలయంలో శనివారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.వికసిత్ భారత్ సేవా సంకల్పం అభియాన్ నాగర్ కర్నూల్ టౌన్ కోకన్వీనర్, బీజేపీ టౌన్ ప్రధాన కార్యదర్శి వారధి శ్రీను పటేల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఆలయాన్ని ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచేందుకు సేవలందిస్తున్న మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. దేశాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రధాని మోదీ చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు.కార్యక్రమంలో మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లెకేడి లక్ష్మణ్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా నాయకురాలు చంద్రకళ, ప్రగతి గౌడ్, సరిత, టౌన్ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్, టౌన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, మాజీ టౌన్ ప్రధాన కార్యదర్శి కొండమూలి సైదులు, మాజీ టౌన్ ఉపాధ్యక్షుడు పులమోని పర్వతాలు, చరణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవలను గ్రామీణ స్థాయికి చేర్చడమే లక్ష్యం

**-జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ఎస్. ప్రేమలత**

**కోయిలకొండ:**



న్యాయ సేవలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందించడమే లక్ష్యమని జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ఎస్.ప్రేమలత అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు ఈరోజు తేదీ 26.09.2026 జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోయిలకొండ మండలం అయ్యవారి పల్లి గ్రామంలో ప్రజలకు న్యాయ అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ సర్వోన్నత న్యాయ స్థానం సూచనల మేరకు అయ్యవారిపల్లి గ్రామాన్ని మెగా డ్రైవ్ కింద ఎంపిక చేసి న్యాయ సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పేదలకు అందాల్సిన పథకాలు చట్టపరంగా అందించేందుకు నెలరోజుల పాటు ఇంటింటి సర్వేలు నిర్వహించి నివేదికలు తయారు చేసి ఆయా ప్రభుత్వ శాఖలకు ప్రతిపాదనలు పంపించి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. పేదరిక నిర్మూలనకు గ్రామంలో చేపట్టాల్సిన చర్యలను చట్టపరంగా చేపట్టేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. విజయవంతమైన వైద్య శిబిరంజిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కోయిలకొండ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఎం ఎన్ జె ఆస్పత్రి డాక్టర్ల ద్వారా గ్రామస్తులు ఉచిత క్యాన్సర్ పరీక్షలను చేయించుకున్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రి డాక్టర్ల ద్వారా వివిధ రకాల వైద్య చికిత్సలు, పరీక్షలు చేయించుకొని ఉచితంగా అందజేసిన మందులను తీసుకున్నారు. జిల్లా జడ్జి ఎస్.ప్రేమలత గారి చేతుల మీదుగా డాక్టర్స్ లకు అప్రిషియేషన్ సర్టిఫికెట్స్ అందజేసినారు మరియు యు డి ఐ డి కార్డ్స్, లేబర్ కార్డ్స్ అందజేసినారు.ఈ కార్యక్రమంలో మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫ్యామిలీ కోర్టు ) జడ్జి ,శ్రీ పి.ఆంజనేయులు గారు, నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ మొహమ్మద్ అఫ్రోజ్ అక్తర్ గారు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ,మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి శ్రీమతి. డి .ఇందిరా గారు, ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆస్పత్రి డాక్టర్ కీర్తన, జిల్లా సంక్షేమ అధికారి జరిన బేగం, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, గ్రామ సర్పంచ్ వాగ్య రాము నాయక్, చైల్డ్ లైన్ ప్రతినిధి చంద్రశేఖర్ మరియు పార లీగల్ వాలంటీర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తిరుగుబాటు జెండా ఎగరేసిన వీరనారి బిజినేపల్లిలో ఐలమ్మ జయంతి

**బిజినేపల్లి, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను బిజినేపల్లి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వివిధ సంఘాల నాయకులు, రజక సంఘం సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దొరల నిరంకుశ పాలనను ధిక్కరించి, వెట్టిచాకిరీ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చెరగని అధ్యాయమని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఐలమ్మ త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అణగారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని గుర్తుచేశారు.

## మహిళా సర్పంచ్ అవమానంపై ఆర్ఎస్పీ ఆగ్రహం

**అచ్చంపేట, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**



వంగూరు మండలంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం పర్యటించారు.

జాజాల గ్రామ సర్పంచ్ జిలకర కాశమ్మను మండల సర్వసభ్య సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అవమానించిన ఘటన నేపథ్యంలో ఆమెను పరామర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఒక దళిత మహిళా సర్పంచ్ పట్ల ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు దారుణమని, ప్రజాస్వామ్యంలో ఎన్నుకోబడిన ప్రతినిధులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండిపడ్డారు. సర్పంచ్ కాశమ్మకు అండగా ఉంటామని, ఆమెకు జరిగిన అవమానాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

**దుందుభిలో ఇసుక అక్రమ తవ్వకాలు:**

అనంతరం వంగూరు మండలం పోతిరెడ్డిపల్లి వద్ద దుందుభి నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రీచ్ లను ఏర్పాటు చేసి యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారని, దీనివల్ల పర్యావరణానికి, భూగర్భ జలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ ఇసుక దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిలకర కాశమ్మ, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నా కుటుంబమే కాదు సంగారెడ్డి ప్రజలందరూ నా ఖాందానే

**జగ్గారెడ్డి కుటుంబం అంటే జగ్గారెడ్డి భార్య, కూతురు, కొడుకే కాదు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే**

**సంగారెడ్డిలోని గణపతి నిమజ్జన వేడుకల్లో జగ్గారెడ్డి వ్యాఖ్యలు**

**సంగారెడ్డి ప్రజల పక్షాన రూ 21 లక్షలకు చైతన్య యువజన సంఘం లడ్డూ ను వేలం లో దక్కించుకున్న జగ్గారెడ్డి**

**సంగారెడ్డి వుదయం**



జగ్గారెడ్డి కుటుంబం అంటే జగ్గారెడ్డి భార్య , జగ్గారెడ్డి కొడుకు, జగ్గారెడ్డి కూతురు, జగ్గారెడ్డి కుటుంబ సభ్యులే కాదు.. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ జగ్గారెడ్డి ఖాందానే" అంటూ శుక్రవారం జరిగిన గణపతి నిమర్జనం వేడుకల్లో జగ్గారెడ్డి ఈ వ్యాఖ్యలు ప్రస్తావించారు. సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన చైతన్య యువజన సంఘం వినాయక లడ్డూ వేలంలో ఆయన పాల్గొన్నారు. వేలం పాట లో రూ. 21 లక్షలకు లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు. సంగారెడ్డి ప్రజలందరి తరపున ఈ వేలంపాట పాడానని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా తన ఆధ్వర్యంలో పండుగలు జరుగుతాయని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ప్రజలంతా ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడం తనకు మరింత ఆనందాన్నిచ్చిందని వెల్లడించారు. దాని వేలం పాటలు పొందిన లడ్డును అక్కడికక్కడే అందరికీ తన కుటుంబ సభ్యుల ద్వారా పంచిపెట్టారు. కథ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు సంగారెడ్డి లో జరిగిన నిమజ్జన వేడుకలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించారు. కింది బజార్ చెరువు వద్ద ఏర్పాటు చేసిన భారీ క్రేన్ల ద్వారా విగ్రహాలను నిమజ్జనం చేస్తుంటే అక్కడి పరిస్థితిని సమీక్షించారు. విగ్రహాల ఊరేగింపులో ప్రజలకు ఇబ్బంది కలగకుండా జగ్గారెడ్డి స్వయంగా ఆటోలో, కాలినడకన తిరుగుతూ తనదైన శైలిలో ట్రాఫిక్ ను నియంత్రించారు.



# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు సెప్టెంబర్ 26 వుదయం ప్రతినిధి :-**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి శనివారం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు చిరస్మరణీయమని కొనియాడారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, వీరోచితంగా పోరాడి హక్కులను సాధించుకున్న ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.నాడు ఆమె చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్మన్ నీరజ భాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ పిఏసిఎస్సి చైర్మన్ జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, బిఆర్ఎస్/కాంగ్రెస్ (స్థానిక పార్టీ) కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

# చెంచుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కమిషన్ కు వినతి



**అచ్చంపేట, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**

మన్ననూరు ఐటీడీఏలో చెంచు సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మన్ననూరు ఐటీడీఏలో శనివారం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధానంగా ఐటీడీఏలో రెగ్యులర్ సిబ్బంది నియామకం, ఉపాధి హామీ పనులు, సీఓఈ పీవీటీజీ కళాశాల సమస్య, చెంచు విద్యార్థుల విద్యా సమస్యలు, వైద్య సదుపాయాలు, పోడు భూముల సమస్యలు, చెంచు ప్రజలకు ఉపాధి అవకాశాలు, తాగునీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు.చెంచు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కమిషన్ ను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆదివాసీ చెంచు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నిమ్మల శ్రీనివాసులు, కాట్రాజు మల్లయ్య, మాసయ్య, పవన్ కుమార్ తదితర చెంచు నాయకులు పాల్గొన్నారు.

# గణనాథుని లడ్డూ కైవసం

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేట మండల కేంద్రంలో పెద్ద పైడి రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి 11 రోజులపాటు ధూపదీప నైవేద్యాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం శనివారం గణనాథుని నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో పెద్ద పైడి బాలమణి రామకృష్ణారెడ్డి తమ్ముడు జూకంటి బాగారెడ్డి రూ.26,900కు లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం నిర్వాహకులు బాగారెడ్డిని శాలువాతో సన్మానించి లడ్డూను అందజేశారు. కార్యక్రమంలో భక్తులు, పరివార్ సభ్యులు, యువత పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**

నాగర్ కర్నూల్ మునిసిపాలిటీ పరిధిలోని నాగనూల్ లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన ధైర్యసాహసాలను, ఆమె పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వెంకట్ రాములు, సుదర్శన్ రావు, జాజాల రాములు, చాకలి సుందరయ్య, మంతటి శ్రీను, సాకలి మహేష్, సాకలి శ్రీను, రజక సహకార సంఘం సభ్యులు, గ్రామస్థులు, యువకులు పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు.

# అథ్లెటిక్స్ సాంకేతిక అధికారిగా ఎడ్మ శ్రీను యాదవ్ ఎన్నిక

**అచ్చంపేట, సెప్టెంబరు 26 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి అండర్14, 16, 18, 20, మెన్, ఉమెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు ఎడ్మ శ్రీను యాదవ్ సాంకేతిక అధికారిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సాంకేతిక అధికారిగా ఎంపిక చేసిన రాష్ట్ర టెక్నికల్ కమిటీకి, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సాంకేతిక అధికారిగా నియామకం పట్ల సీనియర్ క్రీడాకారులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.